యి నిండిన బలంబును జేవయును బూలవాసనయును బిందంబునుమొగిలునే నుంగు వీని నిస్స్వానంబుఁ బోల్సకిలింతయుఁ బెక్కు తెగగల్గు మేలు వన్నెలును నడకలజవంబును సునేత్రంబులుం గలయవి వరహయంబు లివియునుం గాక॥ (గీ) వన్నె నెలుఁగున మొగుళుల, వరగతులును । గలభకంఠీరవములమై, వలపుచేత । నాజ్యమును బోలి స్నిగ్ధప, నాదులందు । నిచ్చ గల హయవరముతోఁ, దెక్కుఁజనును॥ ౧౧౩ ॥ (గీ)పాదవునూఱంగుళ న్ముఖలుం, డెడు తురంగ । ముత్తమంబందులోఁ బద, ఱూన మేని । మధ్యమము మధ్యమము కంటె, మఱి యెనిమిది । తక్కువేని కనిష్ఠంబు, నిక్కముగను॥ ౧౧౪ ॥ (వ) ఏతద్విధరూపలక్షణసంయుత ఘోటకంబుల నెకి మీఁడును వివిధగంధమాల్యంబులచే విధ్యుక్తంబుగ నర్చించి సులక్షణంబులును సురూపంబులుఁ గఠినఖురసంయుతంబులు సత్వసమేతంబులు సద్వర్ణంబులుసదావర్తంబులు జవాధికంబులు సద్దేశ్యంబులు దుర్లక్షణవర్జితంబులును మహాభారసహిష్ణువులు మహోత్సుత్తృట్సహంబులు నగు నేతత్తురంగంబుల నెల్లఁ బరీక్షించి గ్రహింపు మని వచించి చేఁ జాఁచియున్నయానరపతికిఁ గ్రమంబుగ వంచకకృతఘోటకంబుల శివుం డొసంగ॥ (క) కరమునఁ దాఁకిన మాత్రన।నరపాలుఁడు దాగ్రహించి,నవ్యహయములం।గరమామోదించుచుఁ దన।తురంగపోషకులఁబిల్చి,తోడ్తోనని యెఁ॥ ౧౧౫॥ (క) నాలాయంబుల సీతుర । గాలిం గట్టించి యుంచుఁ, డనుడుఁ దదాజ్ఞా । పాలకులయి వారలు వడి। నోలిం గట్టించి రప్పు, డోమునులారా॥ ౧౧౬ ॥ (సీ) ఆమ్నాయమయుసిద్ధై, క్షాశ్వంబు వెలిగాఁగ గోమాయుమయసర్వ, ఘోటకముల । నరపాలుని కొసంగి, తురగసాదులలోన గరుడునివడువునఁ,దిరుగుచున్న । యాదేవపుంగవు,నశ్వంబుతోఁ గని హర్షవిస్మయసంయు, తాఁత్ము డగుచు । నరి

మర్దనుఁడు ధవళాంబరంబులు రత్నఖచితభూషలును ము, క్కంటి
కొసఁగ॥ (గీ) హయము డిగ్గి వానిఁ, గయికొని శంభుండు । దన
దుఘకస్తుఁ బ్రోచు, తలఁపుమదిని । నెలవుకొనఁగ నపుడు, తలమీఁదఁ దా
లిచి । మినుకు దెసలనెఱయ, మెఱయు చుండె॥ ౧౧౭ ॥ (వ) ఆ
ముక్తభూషణుండుఁ గరవాలకలితుండు నధిష్ఠితవాహవర్యుండు నగు
నీశ్వరుం డిట్లు వాహనంబు డిగ్గి రెండవమిన్నువాఁకం బోలెఁ జేలం
బుఁ భూషణంబులుం దాలిచి దిగంబరత్వంబును ధృతకపాలత్వంబు
ను హసించు వాని కైవడి వెలుఁగుచున్నవాఁడనియఖిల గణంబులును
హర్షాశ్రుపులకితాన్వితులై యొండొరులు వలుకఁ దమకు నరి
మర్దనుం డొసంగిన యంశుకంబుల మస్తకంబులం జుట్టి వేదహయా
రూఢిని సాదివర్యుండైన సుందరేశ్వరునిం బురస్కరించుకొని మేతల్లీ
లకు నగుచు నరిమర్దన పాండ్యనరపాలుని భాగ్యం బెవ్వనికిని దొరక
దని వచించుచు రయంబున సుందరేశ్వరుని సన్నిధిం జేరి రంత॥ (ఉ)
వాతపురేశు నాసచివ, వర్యుని భూపతి సాంత్వవాక్యసం । ప్రీతునొ
నర్చి కాంతులను, బెద్దయుఁ జెల్వగు వల్వయు న్మణి । ప్రోతసమస్త
భూషలును, బొంగుచు నిచ్చి యమాత్య సూచక । వాజితముఁ గాంచి
యిట్లనియె, వానిని గూరిచి యోలగంబునన్ ॥ ౧౧౮ ॥ (తరల) స
చివులార వినుండు రెండవ, శంభు కైవడిఁ బ్రౌఢిమం । బ్రచురుఁడై వి
లసిల్లు వాఁడు స, భాస్థలంబున వీనిచే । రుచిరవాజులు తేఁబడె న్గ
న, రూఢి గాను మదీయుఁడీ । సచివుఁ డెల్లవిధంబులం గన, సత్కృ
తం బె యొనర్చెఁ గా॥ ౧౧౯ ॥ (సీ) సంతసమున ధరా, కాంతుఁ
డిబ్భంగిని బలుమాఱు పల్కుచు, భద్రపీఠి । పయిఁ దడవుండె ప్ర, భా
కరుం డంబరమధ్యగుం డగుడుఁ బో, మ్మట నతండు । సచివు లాదిగఁ
గల, సర్వజనంబులఁ దమ యిండ్లకనిపి వా, తపుర వాఘు । సంతోష

సన్మాన,సహితముగా నంపి యావలఁ బురిఁగాహ,ళాదిరవము॥ (గీ)
నిండఁ జేయుచు నాత్మీయ నిలయ మప్పుడు । సొచ్చె నంతటఁ గన్గొ
న,వచ్చిన జను । లెల్లఁ దమతమ గేహముల,కేగిరి హాయి । విక్రియం
బద్ది తద్దయ్యు,వింత యనుచు॥ ౧౨౦ ॥ (గీ) శంకరుండును గణనా
థ,సంయుతుఁ డయి । నగుచు సంవత్ఱమందును,నష్టపడని । తనని
కార్యమ్ముఁ జేరి యుత,తహితాత్ముఁ । డయ్యె లింగము నందుఁ
గ,డాళితోడ॥ ౧౨౧ ॥ (క) తన భక్తు కొఱకుఁ జేసిన । ఘన
లీలను శివుఁడు తెలుప,గౌరియుఁ దాని । న్విని విస్మితురాలయ్యెను।
మనసిజమాయావిదూర,మానసులారా॥ ౧౨౨ ॥ (చ) అఱువదికొ
క్కఁ డూన మగు, హైమవతీశుని లీలయిద్ది యూ । పఱును సమస్త
దుఃఖములఁ, బాఱును లేమిడి తోడుతోన చే । కుఱు సిరులుం దదీ
యకథ,గూరిమి తోడనవిన్న వారికి । న్మఱువక సన్నుతించు జన, మా
న్యులకుం బరమేశు సత్కృపన్॥౧౨౩॥

—(*)అఱువదియవలీల.(*)—

(సీ) ఏలీలచే సుంద,రేశుండు నిన్నగ రావించె నద్భుత రస
ము దోఁప । దాని నెఱింగింతుఁ,దత్తురంగము లెల్ల,శంభు లీలను ని
శా,సమయమందుఁ। దొలి రూపములు దాల్చి,యలరుచోం డొకొకఁ
డి త్రెఱఁగున జింతించె,వఱడు లవుడు । మనము గుఱ్ఱములమై, యుని
కి మున్నట్టిరి దైవవశమున ని, త్తఱిని నైజ॥ (గీ) తనువులనుబంధమో
క్షంబు,నెనసె నింక।సురుకుటయు మన కందఱ,కుచితకార్య । మిట్టికా
ఱియఁ బడమెట్లు,నిప్పటికిని । గట్టు పుండుల బాధలు,మట్టు మిగుల ॥
౧౨౪॥ (గీ) ఇచట నుండెదు వానికి,నింపులైన । భక్ష్యములు లేవు
ఘోటక,పాలురు తృణ । చణకముద్గకుళుత్థము,ల్నాలి నట్లు।పెట్టుదు
రు మన కవి దినఁ,బ్రీతి గాదు॥ ౧౨౫ ॥ (సీ) కావున నురుకుట ,

కార్యం బని తలంచి జంబుకంబులు బాణ,జవముతోడ । నలుగడలం
బాఱి,నగరి వాకిళు లెల్ల వెస జూసి యుంటచే, వీధులందు । నిం
డ్ల ముంగిళులందు,నెల్లకోవెల లందు సురువరణంబుల, నుపవనముల।
నెల్లెడం దిరుగుచు,నెల్ల ఫేరవు లుండివేకువ జామున,వీటిబయ్యలి॥ (గీ)
వాకిళులు దీయజంబుక,వ్రజము లడవిం । బఱచెం గొందఱం దద్ద్వా
ర,పాలకులను । బొదివె నొక్కెడ నవి గర్వం,బొడిమిచెడి । వా
రు తెలిచిరి నిశనక,వాటములను॥ ౧౭౬ ॥ (క) ఇనుం డుదయింపం
గ నరిమ । దనను సన్నిధి కరిగి భీతిం, దత్సాహిణులె । ల్ల నమ
స్కరించి యొలిన్నివిపించిరి నాంటి రాత్రి,వృత్తాంతంబుల్॥ ౧౭౭ ॥
(క) ఓహాంస్యకులాధీశ్వర । ఘూపా హితవైరినికర , ఘూమా
టోపా । మాపలుకు వినుండు చూడుండు।తోంపించెడు నద్భుతంబు,
తోడ్తో మీకుల్॥౧౭౮ ॥ (వ) నూత్నఘోటకంబుల న్నియు నిశీథిని
లో ఫేరురూపంబులయి స్వకీయధ్వానంబుభీషణంబుగం జేయుచుమం
దురాంతికంబునం దత్స్వనంబు విని మేమిది యేమని దిగ్గున లేచి చనిక
నుంగొన ఫేరవగణంబె దృష్టం బయ్యెం గాని తురంగమనికరం బదృ
ష్టం బయ్యె నస్మద్దర్శనంబున నయ్యవిజడిసివడిమెయి నెగసినెగసియ
తికోపంబున మమ్ముం గఱచెం గొన్ని యున్నతసాలంబు దాటి పా
ఱెం గొన్ని వాతాయనంబుల నుండియుం గొన్ని జలధారాయనంబు
ల నుండియుం గొన్ని నానావిధరంధ్రంబుల నుండియు ఘూరిమాయు
వులు పాఱిపోయెం గొన్ని పోం జాలమిం బ్రోలనె సంచరించెం గొ
న్ని పెద్ద వఱళు లురువణించి యస్మత్ప్రహృతంబు లయ్యునమషం
బునం బురాతనహయంబుల సర్వావయవంబుల సందష్టమ్ములం జేసి
మమ్ము నొంచె దానం గొన్ని ఘోటకంబులు భిన్నముష్కంబులు నప
గతచేతనంబులు నయ్యెం గొన్ని గూటంబు లుత్పాటించి లాయంబుల

బయలికిం బఱచె వీటం గలయంబరుగిమడుమగుడమగుడనెల్ల కడలనా
చుఱచుఁ బ్రోలి నాలుగు వాకిళులు వివృతంబులగుడు వడిమెయి నడ
విం బడ నవి యెల్లను నఱికె నియ్యాది లాయంబున జనించిన యుదం
తం బస్రి హయపోషకులు విన్నవింప మఱి కొందఱు ఫేరవపీడితాంతః
పురవృత్తాంతంబు విన్నవింపఁ బాండ్యభూవిభుండాకర్ణించి మహా
తఱకాలంబు శోకసాగరమగ్నుండై విచేష్టుండై కొంతవడికిఁ దెలివొం
ది యుత్తఱి నరుదెంచి దగ్గఱ నున్న యమాత్యుల నెల్లం గనుంగొని
మందురోదంతంబు శ్రుతం బయ్యెనా యనుడుస్వామీ మాగీములందు
ను నడురేయిఁ గడుఁ బీడ వాటిల్లె నిపు డదియు నస్మచ్ఛ్రుతం బయ్యె
నని వచించి యధోముఖులయి రాజశోకంబు నాలోకించి వారును వి
స్మితులును దుఃఖితులునై యుండి రంతలో వాతపురేశ్వరుండు గృత
కృత్యుండ నైతి నని యెంచుచు సుందరేశ్వరునిం దలంచుచు భూపా
లుని సమీపంబున కేతెంచుడు నాతనిం బ్రతీక్షించి యతికుపిత చిత్తుం
డై నృపతి యిట్లనియె॥ (ఉ) వాతపురీశ నీవు ఘన,వాజులఁ దెచ్చితి
తొల్లి యున్న లయా । వీథులు పాఱి పోయెఁ గడు, వీటి జనంబులు
పీడితాత్ములై । రీతఱి మాయవిద్య ఘటియిం,చితి వొప్పునె నామనం
బులో । నాతఁడు సోమసుందరప,దాబ్జయుగంబు దలంచుచిట్లనుఁ॥
౧౭౯॥ (వ) పాండ్యాధీశ్వరా నాహయానయనంబునం దెద్దేనియు
నూనంబు గలదే వచింపు మయ్యావి యివ్వేడ బాధితంబు లయ్యె నిం
ద్రజాలమహాజాలవిద్యల వలపించితి నని పలికెదరు స్వామిద్రోహంబు
సేయువాఁడం గానుమీరు నమాత్యులు నశ్వాధ్యక్షులుం బౌరులుందు
రంగంబులం గనుంగొని సంతసించితి రిది యునుం గాక హయమ్ములి
మ్ము ధనమ్ము వలదని ఖలీనమ్ము ముట్టితివి తదశ్వాధ్యక్షమీనాక్షీ వల్ల
భునిచే నీవుం బలె నేను న్మోహితుండ నైతి హయంబుల నీరు విలిచి

న వాఁడు శంకరుండె కాని యేఁగాను శంభుభక్తియుతుండ వౌటనే తాదృశలీల నీకుం గానంబడె నని ధీరుండై వాతపురీశుఁడు వాక్రుచ్చడు నీశమాయా మోహితుండగు నరిమర్దన పాండ్యుండు గ్రమ్మఱ నిట్లనియె॥ (సీ) ఆహయంబులు వఱ, ల్లై లాయమందు మున్నున్నహయంబుల, నున్నతగిరి । సంకాశముల నౌర్వ, సన్నిభముల నెల్లఁ గఱచె నవియుఁ దమ, కాలి త్రాళ్లు । త్రెంచి తోత్రోడఁ ద, ద్వంచకములతోడ నడవి కుఱికె నని, నడవి మఱియుఁ । గనలి నిప్పు కలుక, న్గవల రాలఁగఁ దన భటులతో నిట్లని, పలికె నతఁడు॥ (గీ) తురగములను జేరఁ, దోల్లి యిచ్చిన ధన । మెల్లఁ గొనుఁడు వీసఁ, బెల్లగాను । మోఁది వేగ ననుడు, మొనసి వారలు దయ । లేని మానసములఁ, బూని యంత॥ ౧౩౦ ॥ (చ) మను వలెఁ గట్టి వేసికడు, మోఁదుచు వాతపురేశు నొంప న । ప్పెను వెత కోర్వ నోపకస్వ, భృత్యవిపద్ధను సుందరేశు నె । మ్మనమున భక్తి మీఱఁగ న, మస్తవిధంబుల నవ్యవాక్కుల । న్వినుతి యొనర్చి యాపిదప, వేఁడెను సాంపగు నార్య నొక్కటన్॥ ౧౩౧ ॥ (క) హయములు గోమాయువులే । యయి చనెఁ గ్రయ మిమ్ము నాకు, నని నరపతి కా । ఱియఁ జెట్టెడు నను నీశ్వర । రయమునఁ గాపాడు నాకు, రక్షిత వీవే ॥ ౧౩౨ ॥ (గీ) అనినఁ బావనములఁ బర, మాద్భుతములు । నైన వాతపురీశు వా, క్యముల కలరి । భవుఁడు నిజపదభక్తవి,పత్తి దీఱ। మహిమఁ జూప నుపాయంబు, మహిఁ దలంచె॥ ౧౩౩ ॥ (గీ) వేగవతిఁ జీరి నీరిష్ట, వేగ వచ్చి । విపులకూలంకషోదనం, బృతఁగఁ జేసి । మధురకుభయంబు నొదవింపు, మా యఁటంచు । హరుఁడు సెల వీయ వేగ నా, యాపగయును॥ ౧౩౪ (మ) ఉరువీచీనివహంబు తోల సితమ , ల్లోస్వేద్ధూతఫేనాళితో । ధరణీజంబులఁ గూల్చి వేగ

యుతవా, తవ్యాప్తితో ఘోరమా । సురగవ్రాతముతోడ నానిమిష
మం, దుజ్జృంభితాంభోభయం । కరమై క్రాలుచుఁ దత్పురిన్నెఱసి
భీఁ, గల్పించెఁ బౌరాళికిన్ ॥ ౧౩౫ ॥ (క) వీడక యమాత్యు నెంత
యుఁ । బీడించెదు రాజభటులు, బిత్తరము మదిం । గూడఁగ వా
నిని వీడ్కొని । తోడుత నేగిరి సతీసు, తులఁ బ్రోచుటకున్ ॥ ౧౩౬ ॥
(వ) ఇట్లు మధురాపురీనివసజ్జనంబుల కెల్లఁ బెల్లుగ జలభయంబొద
విన యప్పుడ తన్ను విడిచి కింకరులు తమయింటుల కరుగుటం జేసిదరం
బు తొలంగి క్రమ్మఱ వాతపురేశుఁడు సుందరేశ్వరుని సర్వాలంకార
సంయుక్తుని సాంబుని ననేకశ్రీవాచకస్తోత్రంబులచే నగ్గించి మానసం
బున ధ్యానించి హర్షంబుతోడం గారాగారనిర్గతుండై సోమేసుం
దరు మందిరంబుం జొచ్చి హేమాబ్జిని నవగాహనం బొనర్చి చేలంబు
ను రుద్రాక్షలును విభూతియుం దాలిచి నిత్యకృత్యంబులు దీర్చి సర్వసి
ద్ధిప్రదుండగు తీరస్థవిఘ్ననాయకునికి షడాననునికి నతుండై వినుతించి
శ్రీమీనాక్షి నీక్షించి ప్రణతుండై నను రక్షింపు మని వేఁడుచుఁ బ్రదక్షి
ణత్రయం బొనర్చి వృషభాగ్రమందు సాంజలియై త్రివారంబులు న
మస్కరించి ద్వారపాలురకును నందికేశ్వరునికిని నటేశ్వరునికిం బ్రణ
మిల్లి యాలయంబుఁ జొచ్చి యమలద్వాదశాంతస్థలంబునఁ జంద్ర శే
ఖరపూర్వకంబుగ నటేశ్వరునికి మ్రొక్కి తన్నాటనంబుం గనుంగొని ధ
న్యుండనైతినని యిష్టంబు విన్నవించి యట మహామంటపముం జేరి యం
తర్గృహంబుఁ జొచ్చి యతండందును గణపతికుమార ద్వారపాలకుల
కుం బ్రణమిల్లి యమలంబగు సుందరేశ్వరాదిలింగంబును సందర్శించి
భక్తిమెయి నానందసాగరమగ్నుండు సానందజలలోచనుండుఁ బులకాం
చితసర్వాంగుండునై యుమాసహితుని భక్తేష్టదాయకుని లింగము
ఖ్యంబునం గాంచి ధ్యానించి సన్నిధానంబున నుండె ॥ (చ) సదను

లమానసాబ్జముని, సత్తములార మదుక్తమైన యి । య్యాది కలుషం
బు లూడ్చు మధు, రాలయసుందరనాథదేవు న । ర్వాదియవ పుణ్య
లీల విను, వాసికిహంబునఁ గల్గు నెల్ల సం । పదలను గూర్చు నంత
మున,భగర్ణసరూపత నిచ్చు రూఢిగన్॥ ౧౩౭ ॥

—(*) అఱువదియొకండవలీల. (*)—

ఏలీలచే సుంద, రేశుండు భక్త్యంబు కలయి మట్టి మోసెన,
కక్కథ వినుండు । వచియించెదను వేగ, వతిజలముల బాధ భీతిమై
జను లాకక్క, పెట్ట నార్వ । నంతఃపురస్థితుం, డగు పాండ్యభూప
తి పౌరుల కెద్ది యో, భయము పొడమె । హాహారవము విన,నయ్యె
డు నని లేచి గ్రక్కున బైటికిఁ, గదలి వచ్చె॥ (గీ) వేగవతి వారివా
రంబు, వృద్ధి నొంది । వీట నెలయుట గనుఁగొని, వేగ నేటి । గ
ట్టు నెట్టనఁ బొడవుగాఁ, గట్టఁ జేయు । నని చెఁ దాఁ బ్రగ్గడల వారు,
నరిగి నదికి॥ ౧౩౮ ॥ (వ) క్రొచ్చువాండ్రును భృతకులు నత్తఱిం
బోలిల దొరఁకొనమియును నదీతీరం బున్నతం బౌటయు నెఱింగి వా
రు తగిన వెర వరసి కొంతవడికి నిశ్చయించుకొని పౌరులగు సమస్త
గృహస్థులు తత్కార్యంబు సేయుఁ బొంటె విభాగించి ధనికుఁడు మువ్వ
ర మృ ద్భారకులను దరిద్రుఁ డొక్కని విడుచు నది యని సంకేతంబొ
నర్చి తీరబంధనాథణం బట్టుల నాజ్ఞాపించిన వారైరి॥ (క) అరిగిని
గరిచ్చుల మృ । ద్భారకులకు ధనము లిచ్చి, పర్వతము వలె । న్వా
రలచేఁ జేయించిరి । పౌరులు తమ తమకుఁ గల్గు,భాగంబు నొగిన్॥
౧౩౯ ॥ (గీ) నగరి కాగ్నేయకోణము, నన్వసించి । పిష్టవిక్రయ
మొనరించు, పేదరాలు । ముప్పదపుగుల దవ్వున, నొప్పు దనదు ।
పాలి దరిఁ గట్టఁ దనకును, బలిమి లేమి॥ ౧౪౦ ॥ (క)తత్తరముననొ
క యొడ్డెకుఁ । బత్తననుఁ దిరుగుచుండె, బ్రాహ్మణి యొందు। న్య

త్తు నను నోడ్డై యొక్కఁడు । నత్తఱిఁ గనుపడక యుండె, నాము
దుసలికిన్॥ ౧౪౧ ॥ (వ) పుత్త్రాదిరహితయై యామె యప్పసదనం
బున నివసించుచుఁ బ్రత్యహంబు సుషఃకాలంబున లేచి శుచిస్నాతయై
బూది స్లలందికొని రుద్రాక్షంబులం దాల్చి నియమంబున మీనాక్షీవల్ల
భుని సేవించుచుండు నింతియ గాక॥ (సీ) అనుదినం బరిగి మీ,నాక్షికి
సుందరనాథునికిఁ బ్రదక్షి,ణంబు తిరిగి । పిండివంటల నామె, పెక్కు
లఁ దానమ్మి తనపొట్టనిండించు, కొనుచుఁ బ్రథమ । లాభపిష్టముమొ
ద,లను వండి విప్రుల కిడు శివప్రీత్యర్థ, మింపుగాను । బిమ్మట నిజ
జీవ, నమ్మున కొక్కఁడు పయికంబుఁ బడసియుఁ, బ్రత్యహంబు ॥
(గీ) దేహ మస్థిర మవు నన్య, దివసమునకుఁ । దాఁప రాదను నియమం
బు, దలఁచి మదిని । దనకుఁ గాఁగ శేషించిన, దాని నెల్ల । న
వనిసురులకు నిచ్చు న, మాదరమున ॥ ౧౪౨ ॥ (వ) ఇట్టి జరఠ
యుందు నొడ్డెం గానక మనోగతంబున రాజభటులే తెంచినీపాలిమా
నిసి నొక్కనిఁ బనుపు మని యిక్కట్టు వఱచుచు ధనంబు పాఁతి పెట్టి
యున్న దనుచు మచ్చరంబున నిల్లు గ్రొచ్చుచున్న వారని వగచి వారి
తోడ సైఁబురుషునొక్కరుని విడిచెదననుం గారించి గృహమోటనం
బు సేయకుండుఁ డని సాంత్వనంబు లాడి దేవాలయంబునకుం జని స
కలార్తినివారకుండగు మీనాక్షీనాయకుని కెలఁగి ధ్యానించి కావుకా
వుమని వేఁడికొని సుపక్వపిష్టకంబుల భక్తిమెయి నర్పించి॥ (శా) దేవా
కపటకుఁ బంపు మంచు నను నెం, తే నోరిచుచున్నార లి । చ్చో
పీటం దిరుగంగ నొక్కఁడును నా, చూడ్కిం బడం డయ్యె నం ।
బా విప్రాంగన వేఁడి కేల్మోగిచి శ్రీ,హాలాస్యసంవాసికిన్ । దా వోథం
గని తోడి తేరఁ జనియెం, దద్వీథులం గ్రమ్మఱన్॥ ౧౪౩॥ (వ) ఇట్టినియ
మస్థమన్వితయగు నాపాఱుత పయిఁ గూరిమి గలవాఁడై సర్వాంత

ర్యామియగు సోమ సుందరేశ్వరుండు లేనగవున సొగసగుమొగం
బును సౌందర్యసాగరంబునం బొడమినచిందంబు చందంబునున్న కం
ధరంబును నరరంబు పరుసఁ దనంబు మెఱుఁగులుగుచు నురంబును మే
లగు కేలు దమ్మియు జెఱుముల కట్టున ముఱువగు పిఱుందులు నేనం
టుల మగంటిమి నడఁచుతొడలును దాఁబేలు వోలు మీఁగాళులు
ను బదాతేఁడుల పరువంబును గల మెయిం బొల్చి బ్రహ్మ కపా
లంబు పీఠకంబుగఁ బరశువు ఖనిత్రంబుగ నొనర్చిన శిరంబునం దుంచు
కొని కపటకాకారుండగు మనుజు ననువున మూలలింగసముద్భవుండై
యెనుబదేండ్లముదుసలియగు పిష్టాంబ కడకుం జని లోకనాథుం డా
ముదుసలి నాలోకించి యిటు నటు సంచరించుచు గపటకుం గోరు
వారెవరేని గలరే యని యడుగుడుఁ గల దని వార్ధుడ్చి క్రమ్మఱని
ట్లనియె॥ (చ) కనికర ముంచుమీ వరయఁ, గా శివుఁ డంపిన వాఁడ
నయ్యా నా। తనరెడు తీరభాగమును, దార్ఢ్యముగాఁ గడు నున్నతం
బుగా । నొనరుపు మయ్య యీపనికి, నోపుదు వే ననమర్థరాల
నా । విని నగు చాతఁ డేకొలఁది, నేతన మిత్తువు నాకు నావు
డున్॥ ౧౮౪ ॥ (సీ) ఆముదుసలి ప్రియం, బార నిట్లనియెను ధన
ము నాచే లేదు, తథ్య మిద్ది । ముక్కంటి పండులుఁ, జక్కెరయు
ను బెసలును గూర్చి యేలాదు, లును గలిపియుఁ । బరిమళితంబు
గఁ, బాకంబు సేసిన వేఁడిభక్ష్యంబులు, విక్రయింప । నున్నవి య
వి నీకు, నొసఁగెదఁ గొని వాని మెసవి వేగంబున, వృత్తు మోయు॥
(గీ) మన నటులె యున్నవైతని, కుసికి నామె । పిండివంటల నిచ్చె
న, తండు వానిఁ । గైకొని ముదంబుతోడను, గచ్ఛమందు । నుం
చుకొని యేటిదరి కరు, దెంచి శివుఁడు॥ ౧౮౫ ॥ (గీ) మన్న మో
యు జనుల, మఱియుఁ గూలము ద్రెంచి । పాఱు నదిని బిట్ట, బాడ

బిసిని । గాంచి నగుచు నంత, సించుచు డగ్గఱి । నిట్టు లిరుగుచుం
డెఁ, గట్టునందు॥ ౧౪౬ (క) ఒక్కఁడు మధురపదార్థము । మొ
క్కం జన దనెడు నీతి, మేలు దెలుపును । మ్మక్కంటి యుంచు కిం
చుక । యక్కఁడి భృతకులకుఁ బెట్టె, వాభక్ష్యములన్॥ ౧౪౭ ॥
(మ) అవి భక్షించి యనంతరం బనఁడుపి, ష్టాంబాసమీపస్థుఁడై ।
భవదీయాంశము సర్వభాగ మిపుడే, బ్రఖ్యాతిగాఁ గట్టెన్ । భ
వుఁ డద్దానికి సాటి సత్యముగ నం, బాద త్తెపిష్టస్యయం । బవ్రట
స్వచ్ఛితి నిమ్ము కోరిక మఱి నా, కబ్బ్యాసిప్రైఁ బుట్టెరాన్॥ ౧౪౮ ॥
(ఉ) క్రమ్మఱ నామె పెక్కులగు, కమ్మని భక్ష్యములీ గ్రహించి తా।
నిమ్ముగఁ దించునేటి దరి, కీశుఁడు మెల్లన నేగి పిష్టపా । కమ్ములె
డింభకాళి కిడి, గట్టున నిర్భయుతం జరించె భ । క్త్యమ్ములఁ బ్రీతి
చేఁ దన కో, సంగిన పాలుతఁ గూర్చి పాడుచున్॥ ౧౪౯ ॥ (సీ)గ
ణుకుఁ డొక్కండు భూ, కాంతు నాజ్ఞప్తిచే గణియింప రా శివ,క
షకుండు । మలినకచ్ఛాబద్ధ, మంజులకటియును ధూళిధూసరిత
గా, క్రుండు నగుచుఁ । దలను దట్టియు ఖని, త్రము మూఁపునం
దాల్చి బిఱబిఱ నేతెంచి, పిండివంట । లమ్ము బ్రాహ్మణి పంప, న
రుగుదెంచిన యట్టి వైతనికుఁడఁ బని, వాంద్రలోన॥ (గీ) లెక్క పె
ట్టుము నన్ను, గ్రక్కున నని । మిగిడి మగిడి వచించుడు, మన్నా
కింత । యేని మోయఁగ లేదు పీఁ, డిపుడంచు । నన్యభృతకులు
పలుకఁగా, నపుడు శివుఁడు॥ ౧౫౦ ॥ (గీ) ఎల్లరను బ్రోచు పొం
చెనీ, యేటి యొడ్డు । నేన బంధించితిని మధు, రేశుఁ డెల్ల । వా
రిఁ గనుచుండెదు నసత్య, వాదులైన । వీరి నుడుగుల నమ్మకు, వేగి
రపడి ॥ ౧౫౧ ॥ (క.) అనవుడుఁ బ్రగల్భవచనము । విని సుం
దర రూపు భృతకు, వీక్షించి యతం । డెనసిన యబ్బురమున

డాఁ । జనెఁ బేరులెక్కించి యొండు, స్థలమునకు వడిఁ ॥ ౧౫౨ ॥
(వ) గణకుం డొండు కడకుం జన్న పిదప భృత కాకారుండ
గు నీశ్వరుండు క్రమ్మఱఁ దట్టణ్ణుఁ జుట్టయు గద్దలియును బ్రక్క
నిడుకొని బుడుతలతోడ వినోదంబు లాడుచుం బాడుచు వేగవతీతట
మం దొక్కెడం బరుండి యుండ వైతనికులలో ముఖ్యం డొక్క
రుండరుదెంచి వినోదపరుండై పరుండి యున్న వీఁ డెవ్వం డని దం
డనున్న వాండ్ర నడుగుడుఁ బిష్టాంబాభృతకుం డన విని యతఁ
డు వానిం బ్రబోధించి తద్దయుం దర్జించి యాకారంబుచేఁ బూ
జ్యుండగు రాజేంద్రుండుగఁ దోఁచుచున్నాఁడ విద్యాది పూజ్యత కా
దు కర్షకత్వంబు మనంబునం దిడుకొను మేత వాపగాకూలమంది త్త
ఱి మృత్తికకొంచ మేనినీచేని త్రిప్తంబు గామిఁ ద్వ్యదంశతటంబు ద్రెం
చిన జలప్రవాహంబ వాక్రుచ్చెడు మంత్రి చెంతకుం జనుదెమ్ము భవ
ద్దుర్మఱదంబు గాన్పింతు బహుభక్ష్యంబుల భక్షించి శయనించినాఁడ
వని యిట్లు పలుకుచున్న వీనితో హరుండు కలహించుచుండ సమా
త్యుండు గ్రక్కున నేతెంచి చెలునగ వానససీమం దోఁపఁగ వానిం
గనుంగొని నీవెవ్వఁడ వని యడుగ నొడ్డియ యిట్లనియె ॥ (సీ)
మధురాపురీమధ్య, మమునవసించెడు వాఁడ నెల్లను మోయు, వాఁడ
మఱియుఁ । దలిదండ్రులును బాంధ, వులునాకెటను లేరు ధీమంత
యుత్తర, దేశమందుఁ । జెలి యొక్కఁడు ధనంబు, గలవాఁడు గ
లఁడు సజ్జనరక్షకుండ ర, క్షరహితుఁడ । బరదేశి నాతోడఁ, బని
యేమి నీకిప్పు డొడయని కేభయం, పడుట యరిది ॥ (గీ) పిండివం
ట లమ్ము, పేదపాఱుత పయి । నున్న కనికరమున, మన్న మోయ।
వచ్చితి నన మంత్రి , వర్యుఁ డమర్షణంబు । పూని యిట్టులనియె ,
వానితోడ॥ ౧౫౩ ॥ (సీ) సిగ్గెఱుఁగుం డయ్యును , నీవు గుణివి గాఁ
గఁ దోఁచుచున్నావు మ, త్తుఁడవు నిగులఁ । బాండ్యేశునికి భయం ,

పడ నని పలికెదు తగ దది యిప్పాట, దండనమున । కహబళాండ వ
య్యునే, నట్లు సేయనిఁ కేని మన్నెసి పూడ్చుని, మ్నమగు తీర ।
మట్లొనరింపవే, నధిపతి నిమ్నగాతటము గన్గొన వచ్చుఁ, ద్వరితముగ
ను॥ (గీ) దత్ప్రహారంబు నీకగుఁ, బథ్యముగను । గోపనుఁడు నరి
మర్దనా, ఖ్యుంపు పసుమ । తీశ్వరుం డని యిటు వచి, యించి మం
త్రి । యనిపె నాభృతకాకారు, నభవునవుషు॥ ౧౫౪ (క) చను
దెంచి మగుడ నొడ్డెయు । మను పోలెఁ దదీయతీర, మనఁ జేరి ప
రుం । డెను భక్ష్యపదార్థములం । దినుచుం బాడుచును మఱియుఁ,
దిరమగు మదితోఁ॥ ౧౫౫ ॥ (ఉత్సాహ) పుడమి తేఁ యాన సే
యఁ, బ్రోడలైన వడుగు లం । వ్యోడకుఁ గొంద తేగుదెంచి, యేటి
గట్టు గాంచుచుం । గడు గభీరమైన తలను, గాంచి చెంతవాంద్ర
లో । పడిన యీప్రదేశ మెవని, భాగమంచునడుగుడుఁ॥ ౧౫౬ ॥
(ఉ) చెంగటనున్నయొడ్డెలు రే, చించెదు పిష్టము లమ్ము వృద్ధని ।
పాంగన యంశమిద్ది యన, నావటు లానుడి నాలకించి వే । డ్కం
గను మూసి నట్టిఁ డను, కైతవకషణుడు లేవ నీడ్చి యి । బ్భంగినివా
సితో ననిరి, భర్త్సనసేసి ప్రకోపయుక్తులై॥ ౧౫౭ ॥ (సీ) ఓరో
రి భృతక నీ, తీరభాగము నిమ్నతరముగా నున్నది, దాని బూడ్వ ।
నించు కేనియు మృత్తు, నించక పిష్టాంబయొసఁడిన భక్ష్యము, లైసవి తీ
వు । దుర్మతి నృపతి నీ, దుశ్చేష్ట యెఱిఁగిన నందఱ కంటె నీ, కధి
కమైన । శిక్ష సేయును గాన, శీఘ్రమే నీపాలుగా నున్నయీయేటి,
గట్టు గట్టు॥ (గీ) గట్టు మనుచువడుగు, లట్టె యదల్చుచు । నుండ
నాయమేశ్వ, రుండు వాంద్ర । నెల్ల ధిక్కరించి, యెంతయు వా
ఱ్రిచ్చె । నచటి వార లెల్ల, నచ్చెరువడ ॥ ౧౫౮ ॥ (ఉ) ఊర
కపొండు మీరు భయ, యుక్తుఁడఁ గాను వశుండ నయ్యు నీ । ధా

మణి నెల్ల రాజులకుఁ, దథ్యము రాజును నేన పాండ్యధా । త్రీరమ
ణారి మర్దనుఁడు, భృత్యుఁడు నాకు నరేంద్రు డగ్గఱం । జేరి వచిం
పుఁ డిట్లతఁడు , చెచ్చెర నామహిమం బెఱింగెడీ॥ ౧౫౯ ॥ (వ)
నావుడు వాని నుడులెల్ల నాలించి యావటువు లందఱు నప్రతిఘాతితు
లై భూపాలు పాలికరిగి తత్కృతచేష్ట లెల్ల విన్నవించుడునాడయం
డు కడుం బొడమిన యమర్షంబున నజ్ఞాతకృత్యాకృత్యుండై పరమే
శ్వరాజ్ఞాపరవశత్వంబున నాస్థానమంటపంబు నుండి నిజభటులతోడఁ
దోడ్తో వెడలి హేమవేత్రంబు హస్తంబునం బూని తన్నదీతటంబున
కేతెంచి మాయాభృతకాకారుని సుందరేశ్వరునిని వారివేగాతిఘాతి
తనిమ్నతరంగిణీతీరంబుం గాంచి తద్దయుం గోపారుణితేక్షణుండై వా
ని మోఁదం దొడంగుడు నాడయనిం బొడగని యెల్ల కర్షకులుంగూ
డి యోరీ క్రన్నన మన్నె త్తి మాయుము నరేశ్వరుం డరుదెంచువాఁడ
ని యొక్క మొగి వక్కాణించుచుండ వారి భీతవాక్యం బాలించి నిర్భ
యుండైయతండు మృద్భారంబు శిరంబునం దాల్చి గుద్దలి మూఁపునం
గుదురుకొల్పికొని మెల్ల మెల్లనం జని తటంబున వైచె నపుడు నృపుం
డంతర్గతంబున॥ (ఉ) గట్టును గట్టు నిచ్చ మదిఁ, గల్గుట వీనికిలేదు
గావున । న్గొట్టుట యవార్ణమం చెఱిఁగి,గొబ్బున నాతని వెన్నుదా
సిచేఁ । బట్టిన హైఁడి చెత్తమునఁ, బాండ్యమహీపరిపాలకుండు తా।
నెట్టన వీఁపుపై నడిచె , నెక్కొను కోపరసాబ్ధిమగ్నుఁడై॥ ౧౬౦ ॥
(క) స్వామీ నను నొంచెద వీ । వేమీ యిదె పోదు ననుచు,నిట్లు ఫ
లుకు చా । సోముండు నిఖిలభృతక । స్తోమంబునఁ గవ్వాఱంగఁ,
జోద్యము గాఁగన్॥ ౧౬౧ ॥ (గీ) తీరబంధాధికృతు లరు , దెంచి
గుడిసె । నున్నపి ష్టాంబ సీడిచి , యురువడిగను । బీడ వఱుపంగఁ
బూనినీ, భృతకుఁ డెచట । దాఁగి యున్నాఁడు చూపుఁడుం , దఱను

వాని॥ ౧౬౨ ॥ (సీ) అనుడు వల్లె యని, యాత్మలో శంకరుం డ
లఁచి యోహాలాస్య,నాథనీవు ।. సర్వసాక్షివి రస, స్వాదుఃపిష్టములకు
నిమ్నగాతటము బం, ధించు కొఱకు । భృతకు నొక్కరుని న, ర్పిం
చితి వాఁడును దాని జేయం డయ్యెఁ, దథ్యముగను । రక్షకరహిత
ను, రక్షక కరుణింపు మోర్వఁ జాలను బాధ, నుడువు మయ్య॥ (గీ)
యనెడు నద్దీనవాక్యంబు, నాలకించి । సదయుఁడై వృషభము నెక్కి,
సతిని గూడి । వచ్చిగణనాయకులతోడ, నచ్చెరువుగ । నామెఁ గై
లాసమున కంపె, నధికమహిమ॥ ౧౬౩ ॥ (గీ) ముదిమి విడనాడి
యువతియై, మఱియు దివ్య । రూపమున వ్యోమయానస్థ, యై పద
పడి । నరిగెఁ గైలాసమునకుఁబి,ట్టాంబ యట్లు । వాద్యములతో స
ఖీజన, వ్రజముతోడ॥ ౧౬౪ ॥ (క) జను లెల్ల నపుడు దానిం। గని
విస్మయ మంది పాండ్య, ఘనుఁడగు నరిమ । ర్దనుతోడను వినిపించి
రి। మునుకొని పిట్టాంబ వార్త, మునివరులారా॥ ౧౬౫ ॥ (ఉ) ఎ
ప్పుడు కర్షకాకృతి వ, హించిన యీశ్వరు రాజు మోఁదెనో। య
ప్పుడె వేత్రఘాతము స, మస్తచరాచరరూపలోకముం । దొప్పెను వె
న్క భాగముల, నొక్కట నిబ్బడి నొప్పి పుట్టనా । చొప్పున నెల్ల
లింగములఁ, జోద్యముగా నది చూడఁగాఁ బడెన్॥ ౧౬౬ ॥ (వ)
తత్సమయంబునఁ బిట్టాంబాంశం బెల్లం బెల్లుగం బూరితం బయ్యె నిం
ద్రాదికఁ గలవి యాతాడనంపు బాధం బొరసె నచ్చోట నున్న జనం
బు లెల్ల వేత్రతాడనవేదనం బడసి దిగ్గున వెన్నుం దడవి తాడనంబు
బు నెఱింగిరి పెక్కు నుడు లేల యేలిన వాని మేన సరియితముం బొ
డమె నిట్లు రాజాద్యఖిలజనంబులు సంతాడితులై తద్దయు భయవిస్మ
యంబులు మనంబులఁ గదుర నొక్కడం గూడి తత్కారణంబుమగుడ
మిగుడఁ జింతించియు నెఱుంగం జాలకున్న తఱి నుప్పరవీధినుండి నుం

దరేశ్వరవచనం బిట్లని వినంబడె॥ (సీ) ఓపాండ్యరాజ నీ,వురుధర్మ గతి సముపార్జించిన ధనము, నంత నీదు । బండరువున నుండి, పడసి వాతపురేశ్వ రాభిధానుండు ధ,నూర్జితరతిని । నాదు భక్తులకును, నాకును బెట్టెను బుణ్య మనంతంబు , పొడమె మఱియు । నీకోశమున వేగ, నిండుత ధనములు వాని కష్టముఁ బాపఁ, బూని యేను। (గీ) నదిని బ్రవహింపఁ జేసి యు , నంతరంబు । గట్టితిని బ్రాఁజదువులని , గదితమైన । యాయువును నెల్ల సిరులు న, నంతఘోట । కంబులును గల్గు నీకు మ,త్కరుణవలన॥ ౧౬౭ ॥ (క) శ్రీమద్వాత పురీశుని । నామది కిష్టునిఁగ నెఱిఁగి, నరనాథ యథా । కామంబుగఁ జరియింపను । బాములకు స్వేచ్ఛఁ దోలఁచి, పనుపుము తోడ్తోన్॥ ౧౬౮ ॥ (ఉత్సాహ) ఏనుభక్తకోటి కిష్ట , మెపుడుఁ జేయుచుందునో । మానవేంద్ర భృత్యు మమ్మి, మనెడు నామె దుఃఖము । ల్పోవ నంగ నీవు మేలుఁ , బొంద నొడ్డెనై తలం । పూని మన్నుఁ బోసి నాఁడఁ , బోసఁగి పిండి వంటకై ॥ ౧౬౯ ॥ (క) నరుచాపాహతి పూర్వము । కర మిష్టంబైన యట్లు,కఠినంబగు నీ । కర వేత్రప్రహరణమును । నధిమదర్జన నాకు నిష్ట, మయ్యె నిజముగన్॥ ౧౭౦॥(క) ఇట్టులు గగనతలంబునఁ । బుట్టిన నుడు లాలకించి, పురజను లెల్లన్। దొట్టిన భయవిస్మయముల।నట్టె విలోకించి రప్పు,డధిపతి ముఖమున్॥ ౧౭౧ ॥ (వ) ఏతద్వచనంబు భక్తప్రియుండగు శ్రీహాలాస్యప్రభునిదయ యని పాండ్యేశ్వరుండు వాక్రుచ్చుచుం బులకలు మెయి నిండ నంకురింప నచ్చెరువాటుం జెంది తద్దయు భీతుండై తన్నపరాధిఁగా వగచి యొడలు వడంకం దోడ్తోఁ దన ప్రగ్గడలంగూడి వాతపురీశ్వరుదరిం జేరి సాష్టాంగం బెఱఁగె నంత సర్వజనంబులు నట్ల మ్రొక్కిరి తత్సమయంబున నరిమర్దనుండు దోయిలి ఘటియించి వాతపురేశునింగాం

చి యరయుమి నాచేసిన యనంతాపరాధంబులఁ గృపాళుండవై క్ష
మింపం దగు శివభక్తుండ వగుట నీవు శివు నట్టి వాఁడవు మదం
తికంబునం దొంటి యట్లెల్ల చెయ్వుల న్నిర్వహించి నన్ను మనుపు
ము నాకు నీకంటె నన్యుండు పూజ్యుం డెవ్వఁడనుడు వాతపురేశుం
డు శంకరాధీన మానసుండై యలరి యిట్లను నో పాండ్య మండలా
ధీశ్వరా భూమండలాఖండలా యెద్దాన నిన్ను గుఱించి హరుని వా
క్యం బాకసమ్ము నుండి పొడమెనో దానం జేసి భక్తి మెయిం బరికిం
ప నీవు నిస్సంశయమ్ముగ భవాంశంబ వనీ వెల్లసంపదలు భక్తియు
శంకరునందు తద్దయు నెలకొనుచుండు నీప్రాపున నశేషవైదికకర్మంబు
లు శివప్రీతిపాంబెమదనుష్ఠితంబు లయ్యెం గానఁ జిత్తశుద్ధి గలిగె దాన
నీశ్వరునందు భక్తి గరంబు దిరం బయ్యెఁ దద్భక్తివలన సంసారవాస
న పొలిసెం బరమేశ్వరానుగ్రహంబు మెయిం దదాత్మైకయు నైక్య
రూపయు నగు జీవన్ముక్తి దశ బ్రాప్తించె మేరుమందర కైలాస శ్రీ
శైలవారణాసీ ప్రముఖపుణ్య క్షేత్రంబులందు వెలయు సర్వలింగం
బులందును బరిపూర్ణుండు గాఁ బరశివుండగు హాలాస్యేశ్వరుం డా
వేశించి యవితథంబుగ నున్న వాఁడని యాగమంబులు వచించు
చున్న వియెద్దాన నెవ్వం డద్వితీయుండో యెద్దాన నంబికా శక్తితో
డ నొక్కండ యగునట్టి యీరుద్రుండు ముముక్షు జనోపాస్యుం డని
యిట్లు వేదాంతప్రతిపాదితుండైన యీశ్వరుండు సుందరేశ్వరుండయ
ని వేదాంతవేదు లెఱుంగుదురు సుందరేశ్వరుం డేలీలచేఁ గణ్వాది
మునీశ్వరులకు వేదార్థం బుపదేశించెనో దానిం గామికాద్యాగమం
బులు వచించెడి నెట్లన్న నద్వితీయంబగు పరబ్రహ్మం బొక్కండ య
ని యే వేదంబు ప్రతిపాదించు దానికి మూలం బీసుందరేశ్వరలింగంబ
కావున నందు వేదార్థరూపంబయిన యీశ్వరుండున్నవాఁడు మఱియు న

వ్యయుండు సర్వజ్ఞుండు సర్వవ్యాపియు సచ్చిదానందవిగ్రహుండు సర్వక్షేమప్రదుండు మీనాక్షీవల్లభుండు నాఁ బడు సుందరేశ్వరుండు సర్వప్రేరకుండయి వర్తించు స్వామి యాజ్ఞ త్వద్భక్తుండవగు నీవును మీఱ నోపవు నన్నుఁగ్రన్ననఁ జిదంబరమునకు ననుపుము నావుడు నరిమర్దనుం డాతనికి సెల వొసంగెనంత వాతపురేశ్వరుండు శ్రీవాచకగణంబులతో సుందరేశ్వరునిం బాడుచుఁ జిదంబరక్షేత్రమ్మునకు వెడలె నంత॥

(క) జనపతి కోసెడు దూరం । బనుగమనము సేసి నిలువుఁ, డనియాతఁడు వేఁ । డిన యంత సచివు వీడ్కొని । చను దెంచె స్వకీయపురికి, సంతోషముతోన్॥ ౧౭౨ ॥ (గీ) శంకరుని ఘనమంటప , స్థానమందుఁ । జేరి మంత్రులతో ననుఁ, జిత్తమందు । భక్తియు ముదంబుఁ బెనఁగొనఁ , బాండ్యవిభుఁడు । హరునియాశ్చర్యకరమగు , కరుణ గుఱిచి॥ ౧౭౩ ॥ (సీ) వినుఁడు మంత్రులు భక్తు, లను బ్రోవ శంభుండు నింద్యకార్యముఁ జేసి , నిక్కముగను । శిశుమాంసమును వ్యాధ, పిశితంబు విషమును భక్షించె ధనువునఁ, బ్రస్తరమున । వ్రేసిన వ్రేటులఁ, బ్రీతుఁ డాయెను నేఁడు వేత్రతాడనమున, వేడ్కఁ జెందెఁ । గావున హితమును , గాంక్షించు వాఁడు తా సర్వేశభక్తియ, సలుపవలయు॥ (గీ) నెల్ల వేల్పులందు, నీశుఁడయాశ్రిత । భక్తకష్టములను, బాప నోపు । ననుచు నిశ్చయించి, యాపాండ్యవల్లభుఁ । డనవరతము శంభు, ననుసరించె॥ ౧౭౪ (క) అవనియు స్వర్ణంబును గో । నివహంబును వస్త్రములును , నిరుపమభక్తిన్ । నరత్నము లాదిగ గల । వివిధోపధ లొసగెఁ బాండ్య, విభుఁ డీశునకున్॥ ౧౭౫ ॥ (మధ్యాక్కర) నెల పుట్టు తఱి నబ్ధి భంగి, నెగడిన సంపద చేత । వెలసిన మీనాక్షీశు కృపను, విశ్రుతగుణజగన్నాథ । విలసితాఖ్యకుమారుఁ బడసి , విమలకీర్తి నరిమర్దనుఁడు । వ

లిమ లల్లని, గతి భూమి, వలయ మేలెఁ జిరకాలంబు ॥ ౧౭౬ (గీ)
అంతఁ గావేరి తటమున,నలరు సకల।పుణ్యభూములఁ గని వాతపు, ర
విభుండు।గురుతనయ్యెయెడల నీశుఁ,గొలిచికొనుచు।జనెఁజిదంబరము
నకు శి,ష్యతతితోడ॥ ౧౭౭ ॥ (వ) శివగంగాస్నాతుండై నటేశ్వరం
బు నుత్తమోత్తమలింగంబు నగుమూలనాథ లింగంబు దర్శించి యా
తిల్వ వనంబునందుఁ గొంత కాలంబు పర్ణాశినై యుండి పిదప నిరా
హారుండు సమాధినిశ్చయమనస్కుండునై శివానందామృతమునఁ గ్రో
లుచు స్వశిష్యులుం గూడి వాతపురేశ్వరమహాయోగిమృగంబులతోడ ము
దంబునఁ జిరకాలంబు గ్రుమ్మరుచుండె నప్పుడు॥ (సీ) నిజసంప్రదాయ
కాస్వితులయి యెంతయు శివుఁడు లేదని వాదు,సేయు వారు । వై
దికుల జయింప , వలయు పుస్తకములఁ బట్టి తంత్రము సేయు , న
ట్టిశిష్య । సంహతి గలవారు, శాపంబును ననుగ్రహంబుఁ జేయ వ
లంతు, లయిన వారు । కృతమునం దనులుఁ బెంచ, కీలితహస్తులు న
గు వారు మఱియు ద్వీ, పాంతరమునఁ॥ (గీ) గాపురంబున్న బౌద్ధు
లు, గడఁగి పెక్కు । చోట్ల వాదించి గెల్చి య, చ్చోటులందు ।
నిజమతంబుల స్థాపించి, నేపుమీఱ । వచ్చిరి చిదంబరక్షేత్ర , వ
ర్యమునకు॥ ౧౭౮ ॥ (క) త్రిసహస్రసంఖ్య గలిగిన । వసుధామ
రులను బరేశ, వరభక్తులనో । గిసమూహంబును బౌద్ధులు । వె
స నిర్బంధించి వాద , విషయోత్సుకులై ॥ ౧౭౯ ॥ (క) వివిధో
హాపోహలచే । శివభక్తులతోడ వాదు, పేసిరి వారల్ । భవుఁ డ
పవర్గ మొసఁగు వాఁ । డవనిని లేఁ డనుచు నిజమ, తానుగుణము
గఁ॥ ౧౮౦ (క) ఈగతిఁ దమశాస్త్రంబుల । చేగలు పెల్లైడల
నొంది, చెచ్చెర గర్వం। బాగుబ్బతిల్లఁ బాపులు।మూఁగి మగుడఁ
బలికిరి జయ,మును గను కోర్కికిఁ ॥ ౧౮౧ (వ) బ్రాహ్మణులా

రా వినుఁడు అసత్యార్థకంబులు భోగమోక్షంబులకై భస్మాక్షంబులు ధార్యంబులు కావు శివభస్మాక్షంబులు మూఁడింటికి సంబంధం బెంతయుఁ గానం బడదు మీరు శివభస్మములను వలచితిరి మహాత్త్వంబును బవిత్రత్వంబును గలిమి శివుని కోలేక భస్మంబునకో మెఱింగింపుఁడు హోమజనితభసితంబు శివధృతం బేని యయ్యది పావనం బనం దగు నపవిత్రంబైన శ్మశానభస్మంబు ధృతం బేని యెట్లయ్యది పావనం బయ్యెడిని శివుండును మోహితుం డయ్యె వృక్షబీజం బక్షంబు నగ్నిబీజంబు భసితంబు నొక శరీరి శివుండు నీముప్పురకు సంబంధం బెట్లొదవును సందియంబు డిందుపఱిచి యిందు వరం బెయ్యదియొ వచింపుఁడు మీకు సప్తదివసంబులు గడు వాసంగితిమి దీని కుత్తరంబు ప్రోక్తంబు కాని నాఁడు కనకకల్పితంబైన యీసదస్సు నదృశ్యంబుఁ జేసెదము నావుడు॥ (క) వారల వాక్యము విని స । చ్చారిత్రులు శంభుభక్త,జనములు తమలో । నారసి ప్రతి పలుకంగా। నేరక మంచిదని పలికి, నిరుపాస్యులతోఁ॥ ౧౮౨ ॥ (వ) యజ్ఞేశ్వరునికి జన్నమందు శివాజ్ఞ మెయి భస్మంబున కుత్పత్తిధారణత్వంబునం గలిగెభోగమోక్షంబుల పొందె నెల్లర కయ్యది కర్తవ్యం బని వేదాగమపురాణాదులు తెలుపుచున్నవి యన్యధాకరించుటనరులకు నిరయపతనంబు ధ్రువంబు మీరందఱుం బాపాత్ములు నరకం బనుభవించెద రనుడు నసత్యవాచకంబులైన మీవేదంబు లెల్ల నసమ్మతంబు లని వచించి రిట్లన్యోన్యవిజయార్థంబు దుఃఖితులై వారును వీరును దమతమ నెలవులకరిగిరి॥ (మధ్యాక్కర) ఆఱుదినంబులు చన్న, యంతవైదికు లెల్లభక్తి । మీఱ సభాపతి కెఱఁగి, మృదుగతి నిది విన్నవింపఁ । బాఱుని వేసము దాల్చి, భవుఁడు భక్తులకుఁ బల్లికెమోద । మూఱ స్వప్నము నందుఁ దనదు, సుమహిమ నెగడఁ బుడమి॥ ౧౮౩ (చ)

దశవిధవచస్సమర్థుఁడు ధరాసురుఁ డొక్కఁడు నాదు భక్తుఁడై యు
విరళతిల్వకాననము, నందు మృగావళితోడ వ్యాఘ్రపా । దు విధిఁ
జరించు వాఁ డతఁడు, తోడ్పడనేని దృఢంబుగాను మీ । కవును
జయంబు మీ రరిగి, యాకవివర్యునిఁ గాంచి వేఁడుచుఁడీ॥ ౧౮౪ ॥
(క) చల్లని మాటల నెంతయు । నుల్లాసము పుట్టఁ జేసి, యురుగు
ణు నతనిన్ । మెల్లన ముందిడికొని రం । డెల్ల విధంబులను గార్య,
మిమ్మగు మీకున్॥ ౧౮౫ ॥ (గీ) అతఁడు వాతపురేశాఖ్యుఁ, డంత
మీఁద । నమ్యె మాణిక్యవాచకుం, డనఁగ సుంద । రేశ్వరుఁడు మ
ధురావాసి, నెలమి వాని । నంపె శ్రుతిమూషకులను జ, యింప నిట
కు॥ ౧౮౬ ॥ (వ) ఇట్లు భస్మరుద్రాక్షభూషితుం డొక విప్రుండు
పలికిన శుభస్వప్నంబు నొండొరుల కెఱింగించి కొని విస్మితులై యా
మహేశ్వరభక్తు లెల్ల శంకరాగ్ర ప్రదేశమందుఁ గూడి పరిజనవాద్య
నాదంబులతోఁ గదలి తిల్వవనంబందు శివాగ్రతలమున రోయుచుండ
నొక్కెడ మేకంబుల నడుమ మహాముని గనం బడ వారు తన్నికటంబు
న కరిగి సవినయంబుగ దోయిలి శిరంబులం గూర్చి యోస్వామీ మీరు
వేంచేసి మమ్ము రక్షింపుఁ డనిపలుక వారిం గాంచి యుపేక్ష మెయి
ని వీడ్కొని యోగి మేకంబుల తోడ నరిగె ॥ (క) నడువం గల వా
రలు వెం । బడిం జని మగుడమగుడను, బ్రాహ్మణవర్యుం । బొడగని
యెడనెడ వేఁడిన । నడవి నరిగె నతడు న్మదువు, లాలింప కొగిన్ ॥
౧౮౭ ॥ (క) అత్తఱిఁ దాపసు లందఱు । చిత్తంబుల వగవు మీ
ఱఁ, జేరనరిగి శ్రీ । నృత్తేశ్వరసన్నిధిలో । నిత్తెఱఁగున విన్నవించి,
రెంతయు భక్తిన్॥ ౧౮౮ ॥ (గీ) మేము పిలిచిన రాక యు, మృగ
చయంబు । గూడి యాతండు చనె నింకఁ, గుత్సితులగు । బౌద్ధు
జయించు వెరవెట్లు, పలుకు స్వామి । యనుడు నొక సుడు వొడమె

వి, పోయసముగ॥ ౧౮౯ ॥ (సీ) త్రిసహస్రమునులార, స్థిరమతి నా
మాట వినుఁడు వానిని బిల్చి, వెరవు తొల్లి । కందమూలంబున, గు
రుమూర్తి నై వాతపురనాథమంత్రికి, భూరికృపను । బ్రహ్మదృష్టి యొ
సంగి, పంచాక్షరిని దెల్పి నపుడు మాణిక్యతు, ల్యమగు వాక్కు । య
త్నంబున వినంగ, నపుటను మాణిక్యవాచకుఁ డను పేరు, వాని కిడితి॥
(గీ) నందలుకును లగ్గు, పొంద నా పేరను । బిలుఁడు మీర లంతఁ, బే
ర్మితోడ । నతఁడు మ్రొక్కి వేగ, నరుదెంచు మీకడ । కనుడుశం
భు వాక్య, మాలకించి॥ ౧౯౦ ॥ (వ) అభక్తు లందఱు తద్దయుము
దంబునఁ గ్రమ్మఱఁ దిల్వవనంబున కరిగి కొంత దవ్వున వానిం గాంచి
మాణిక్యవాచకుండను దీక్షానామంబు కల్పితం బయ్యె నద్దానం జీరుం
డని నింటం బొడమిన సుడివలన నీకడ కేతెంచి శైవసిద్ధాంతం బా
నరిం బౌద్ధుల నిగ్రహించు పొంటె నిర్చలుచున్నవార మో మాణి
క్యవాచకా విచ్చేయు మని మెలఁగ త్తి చీర వాతపురేశ్వరుండయ్యె
-ది యాకర్ణించి గురుమూర్తియగు శంభుచే నాపిలువంబడిన దీక్షా
నామంబు తదాజ్ఞ మెయినీభక్తులకు లబ్ధం బయ్యె నేఘన్యుండ నైతినని
పలుమాఱు మదిం దలంచుచు నడు గడుగున వారి కెఱఁగి డగ్గఱ నే
తెంచె నంత॥ (శా) వా రున్మోదముతోడఁ బూజితునిఁగా, వాచం
యమునుం జేసి శ్రీ । గౌరీనాథు నుదంతమునుం దెలిపి వే, గం గాఁగిటం
గ్రుచ్చి వి । స్తారప్రజ్ఞుని వాని నొక్క మునికం, దంబందు నెక్కించి
యొ । ప్పారం జుట్టును జేరి యాడుచును మీ, నాక్షీశు నామంబులన్॥
౧౯౧ ॥ (క) పాడుచు శుభవాక్యంబుల । తోడం దోడుకొని వేగ,
దుర్మతిబౌద్ధు । ల్గూడి కొని యున్నచోటికి । బాడబులునుఁబోయి
రపుడు, పరమప్రీతిన్ ॥ ౧౯౨ ॥ (వ) అట్లా యోగిం బురస్కరించు
కొని యేతెంచిన శివభక్తులం గాంచి బౌద్ధులు మీరు వీనిని మూఁపు

రంబుపైఁ జూసికొని మగిడి చనుదెంచితిరి వీనివలన మీసందియంబు తీఱునా
యనుడుఁ ద్రిసహస్రమునీశ్వరులు సందియంబుం బాపి మీకపజయంబు మా
కు జయంబుం గలిగించెడి నని క్రుద్ధులై బౌద్ధులు మీసందియం బే చందం
బునం బాయునో దాని మీరలు చెప్పుఁడు మీరును శివమోహితుల రైతి
రని పల్కి వాతపురీశుని రూక్షేక్షణంబుల నీక్షించి భవభస్మంబులలో నె
య్యది వరంబు యథాజ్ఞాతంబుగ వచింపు మనుటయు నతండు తత్సం
బంధోత్తరంబు వేదవాక్యంబులతోడఁ దథ్యంబుగ వక్కాణించుదువా
ర లా శ్రుతివాక్యంబు లెల్ల నసత్యంబులు కాన యుక్తియుక్తంబుగ నిద
ర్శనంబులతోడ యథాస్థితిగ వాక్రువ్వము నావుడు నతండు శుష్క
గోమయం బగ్నిం జేర్ప నయ్యది బూది యగు నద్దానిం దాల్ప నేత
న్మంత్రాదికంబులు మాకుం బ్రోక్తంబు లయ్యెఁ దద్దగ్ధగోమయపిండం
బంతరగ్నిమయం బని పెద్దలు వచింతురు నామమాత్రంబున మీరు సర్వ
జ్ఞుల కాని యథార్థంబుగ నజ్ఞులరు శివుం డగ్నిరూపుం డని యెల్లర
చే నిశ్చితం బయ్యె భవభస్మమ్ములకు సమానాధికరణసంబంధంబు మీ
కుం బ్రత్యక్షంబ జన్య జనక సంబంధంబును గలదు శివజన్యత్వంబునన
భస్మంబునకుఁ బవిత్రత గల్గె దాని నెఱుంగక వృథాజల్పంబు లియ్యె
డ నాడుచున్న వారు శివమయం బగ్ని తద్భూషణంబు భస్మంబు దా
నిం దాల్చుటచే నెల్లరకు భోగమోక్షంబులు నీశ్వరాజ్ఞ నెఱుదోరఁ
గొని యెడి నంతియ గాక శంకరుండు ధరించిన యెల్ల భుక్తిముక్తుల నొ
సంగును శివుండు ధరించిన పున్నెంబున మిన్నేఱు స్నానాదికంబుల
చేతం బోలె రుద్రాక్షలు నిజధారణంబున నపవర్గం బొసంగును ॥
(క) ఎప్పగిది స్వభావంబుగ । నిప్పును బసుమంబు గప్పి, నెలకొను
నో యా । చొప్పున శంకరదేవునిఁ । గప్పి వెలయుచుండు నిదియు,
కథ్థు మహిమమున ॥ ౧౬౩ ॥ (గీ) అనఁగ నాయుబ్బరపు నుడి,

నాలకించి । వారు మాటాడనేరక, వానిభయము। పెట్టి నీవాక్య-
యుక్తిని, జెనఁగ దమ్మెయ్యె । కూకు నోడితి వనిపల్కి, రాకుమతులు॥
౧౯౪ ॥ (వ) అంత శైవులును బౌద్ధులు నొండొరులు గలహించి
యమ్మెయ్యెడకు దవ్వున నొక ప్రోలేలుచున్న చోళభూపాలు పాలికేతెం
చి వాదంబు సమగ్రంబుగ నెఱింగింప నుభయపక్షమధ్యవర్తియగు న
తండు వీరి నేరిమిం బరికింప నిట్లనియె ॥ (క) హీనుడి నాకుఁ బ్రమా
ణము । నా నుడి వడువున మీరో , సర్వం జను నం । బానరపతి
పలికిన యా । పై నిరువురు సమ్మతంబు, పడి రమ్మెయ్యెడలన్॥ ౧౯౫॥
(ఉ) చక్కని దాని నాత్మతను, జాతను మూఁగను చోడి తెచ్చితా।
నక్కొలువందునిల్పి వసు,ధాధిపుఁ డిట్లను వారితోడఁ బెం । పెక్కిన
నాడు మారి కుద , యించిన మూకతఁ బాపి వాకొనం । గ్రిక్క-
నఁ జేయు వారె జయ, కాంతకు వల్లభు లౌదు రిమ్మెయ్యెడన్॥ ౧౯౬ ॥
(వ) అనుడు సర్వశైవులును బౌద్ధులు నట్లన యొడంబడి॥ (గీ)
ఎవరు జీతు లమ్మెయ్యెదరో వారి , నెల్ల నృపతి । భటులు తాగానుఁ
గల ద్రొబ్బ, నటులు పంత । మాడి యిరువురు నృపు కన్య, యం
తికమున । కరిగి బౌద్ధులు తొలుత ను, ద్యతు లగుచును॥ ౧౯౭ ॥
(మధ్యాక్కర) కలశజలంబుల మంత్రి, కలితములను రాచకన్నె । వి
లసితవదనంబు గడిగి, వెండియు ధ్యానము నంద । చలముగ మదిని
ల్పి మూఁగిఁ, జాలించి వింతగ నామె । పలుకుటకయి సిద్ధమంత్ర ,
ఫణితి యత్నించిరి వారు॥ ౧౯౮ ॥ (ఉ) మానవనాథు బాలికకు, మాన
దు మూకత. బౌద్ధపాళికి । స్మానె జయాశ వారలును, మ్లానముఖం
బులతో యతీంద్ర నీ । దా నిపుణత్వనుం గనుట , కంచితకాంతుల
మైతి మేము నీ । వీనరపాలు బాలికకు, నిమ్ము వచోవిభవమ్ము నావు
డున్॥ ౧౯౯ ॥. (సీ) మాణిక్యవాచక, మౌని చోళేశ్వరసమ్మానిత్తుం

డయి, సంతసమునఁ । దన మది హాలాస్య, మునఁ జిరఁబరమున నే
కశంభుఁడే నటి, యించువాఁడు । తథ్య మియ్యది యని, తలఁచు
చు సాంబుని హాలాస్యనాయకు, నాత్మ నెంచి । వింశతిసంఖ్యచే, వె
లయు శ్రీవాచకములఁ బొగడి ద్విపద, మును నొకండు॥ (గీ) పాడి
పాడుమ యని యప్డు, పసుప నామె । మూఁగ తనము తొలంగి యి,
మ్ముగను వాక్య । పాటవము మీఱఁ బాడెను, బాధీనపునికిఁ । ద
ద్దయును సంతసము సము, ద్భవముగాఁగ॥ ౨౦౦ ॥ (మ) శివునా
జ్ఞ న్మలినత్వ మూన్నపసుతా, చిత్తంబులో వీడె వా । గ్యవతీనా
ట్యము జిహ్వపై, వెలసెఁ బె, ల్చల్వాడె శ్రీవాచక । స్తవము
ల్వాతపురీశ్వరాహ్వయుని ప్రో, త్సాహంబుచే నామె యం । యవ
నీశుం డిది గాంచి తద్దయును హ, ర్షాతిశ్చర్యసంయుక్తుఁడై॥ ౨౦౧॥
(క) తన పసువు సేయు భట్టులం । బనుప నరిగి వారు బౌద్ధ, ప
టలంబుల గ్ర । ల్చన రాతిగానుఁగలలోఁ । జొనిపి యనిచి రపుడు
యమునిఁ, జూడఁగ వారిౘ॥ ౨౦౨ (క) చోళనృపాలునితోడను ।
జోళమహీజనము లపుడు, సోమార్ధలస । న్మౌళికి సద్భక్తులుగా ।
నోలిన్నయిరి నాఁటనుండి, యోమునులారా॥ ౨౦౩ (వ) తదనంతరం
బ ॥ (గీ) భవునిఁ గూరిచి శ్రుతులలోఁ, బల్కఁబడిన । కృతులఁ
బెక్కుల ద్రావిడ, గేయములుగఁ । జేసి మాణిక్యవాచకుం, డా
సుయోగి । యంతె సశరీరసాయుజ్య, మభవు కృపను॥ ౨౦౪ (మ
త్యాక్కర) అరిమర్దనుఁడు పాండ్యనాథుఁ, డాత్మీయ తనయు జ
గన్నాథు । ధరణీశునిఁగఁ జేసిపెద్ద, తపసులకుం బొందరాని । హ
రు ననుగ్రహమున ముక్తి, నందె జగన్నాథపాండ్యుఁ । డురునీతి న
వనిఁ బాలించె, నల్లాన మెల్లర కొదవ॥ ౨౦౫ (వ) ఇట్లతండు
సుందరేశ్వరభక్తియుక్తుండై రాజ్యంబు సేయుచు ధనంబున ధనాధి

పసన్నిభుం డయ్యె మతియును ముక్కంటిభక్త్యంబుల నిఖిలోత్తము మ్మృత్తుమోయుటయు మాణిక్యవాచకుండు సౌగతుల నిగ్రహించుటయు విన్నవారి కేని పఠించిన వారికేని భుక్తిముక్తులు నిక్కంబుగ దొరకొని యెడిని ॥ (క) ఇది సుందరనాయకున । ర్వది యొకఁడవ లీల భక్తి, వలలును దీనక్ । జెవరును బాపంబులు ని।య్యది భుక్తికి ముక్తికి విన, నగు నెల్లరకుక్ ॥ ౨౦౬ ॥ (వ) అనిఘటసంభవుండు వచించుడు వసిష్ఠాదితాపసు లావలి శైవలీల నెఱింగింపు మనుటయు॥ (చ) బకశకటాదిరాక్షసవి, ష్వాల దవానల పానధూర్వహా । ప్రకటగుణా పశ్చిమనిలయ, పద్మజగర్వహరా వ్రజస్థగో'। పకసహచారి దుర్విషయ, పక్షవిదారణకౌతుకాన్వితా. । సకలదిగంతరాళవిల, సద్యుతివిక్రమ లోకబాంధవా॥ ౨౦౭ ॥ (క) ఉరగాకృతిధర విద్యా। ధరశాపవిముక్తికరణ, దక్షపదాబ్జా । గురుపుత్రజీవితప్రద, పురుషోత్తమ నిఖిలభక్త, పుణ్యనిదానా॥ ౨౦౮ (మాలిని) జలధరనిభమూర్తీ, జ్ఞానిసాన్నిధ్యవర్తీ । హలధరసహజాతా, హారికైవల్యదాతా । ఖలశలభహుతాశీ,ఖండితాఘౌఘరాశీ।ఫలితసుగుణరూపా, భామినీపుష్పచాపా॥ ౨౦౯ ॥

(గద్యము)

ఇదిశ్రీరాధాకృష్ణకృపాకటాక్షప్రాప్తకవితాప్రమేయ శ్రీరాజగోపాలకృష్ణ యాచేంద్ర మహారాజాజ్ఞావిధేయతిరుమలసెట్టిసుబ్బన్నదాసపౌత్త్రనాదన్న దాసపుత్రసుగుణావాసజగన్నాథ దాసప్రణీతంబైన శ్రీహాలాస్యమాహాత్మ్యంబను మహాప్రబంధంబునందు సుందరేశ్వరుండు వాతపురీశ్వరునికి జ్ఞానదీక్ష సేయుటయు ,మాయాహయంబుల నరిమర్దనపాండ్యునికి విక్రయించుటయు హాసిలక్ష

ణంబుగం దెల్పుటయు భక్తుని యిడుమ నడంప వేగవతిని
మధురపయిఁ బఱపుటయుఁ బిష్టాంబను గైలాసంబునకుం
గొనిపోవుటయుఁ బరమేశ్వరవ్యాఖ్యానుసారంబుగ శైవులు
మాణిక్యవాచకుం దోడ్తెచ్చుటయు నంత శైవులు బౌద్ధు
లుం జోళభూపాలు పాలి కరిగి యాతని కూఁతు మూఁ
గం బలికింప సమయంబు సేసి కొని యిరువురు తత్కా
ర్యంబునిర్వహింపఁ గడంగుటయు మున్నుబౌద్ధులు
ద్యుక్తులై కార్యంబు తుదముట్టింపనేరకుండుట
యు నంత మాణిక్యవాచకుం డామెను బలి
కింపం జేసి బౌద్ధుల నెల్లరతాతిగానుఁ
గలంద్రోయించి జయంబు గొను
టయు నను కథలం గల
సప్తమాశ్వాసము
సంపూర్ణము.

శ్రీకృష్ణార్పణమస్తు.

శ్రీరస్తు

హాలాస్యమాహాత్మ్యము

అష్టమాశ్వాసము.

(క) శ్రీకమనీయ హాలాస్యేశ । భాకరరేఖాసమేత, హ
స్తపదాబ్జా । లోకాతీతగుణాస్పద । రాకాశశిసదృశవదన, రా
ధాకృష్టా ॥ ౧ ॥ (వ) దేవా యవధరింపుము వసిష్ఠాదితపస్వులకు
నగస్త్యమహాఋషి యిట్లనియె నట్లు ॥ (క) శంకరుఁడు కుబ్జపాండ్యుని ।
వంక తనువుఁ జక్కఁ జేసి, వాని జ్వరమ్ముల్ । బొంకి మడంచిన యా
పుణ్యాంకుర లీల న్వచింతు, నాదరణమునన్ ॥ ౨ ॥ (క) చిరకా
ల మవని నీతిం । బరిపాలన సేసి యంత, భవసాగరముం । దరి
యించి శంభుదయచే । నరిగె జగన్నాథపాండ్యుఁ, డమరనగరికిన్ ॥ ౩ ॥
(వ) పిమ్మట దత్పుత్రుండు వీరబాహుండు నావల విక్రమబాహుం
డును బిదపఁ బరాక్రమబాహుండు నంత సురభిపాండ్యుండు నోలి నే
ల నేలి దివంబునకుం జనిరి తదనంతరంబ ॥ (క) కుంకుమపాండ్యుఁడు
దినము । గ్గుంకుమపంకంబుచేతఁ, గూడిన భక్తిన్ । శంకరు నర్చిం
చుచును ని । రంకుశమ్ముగఁ దడవు మని చె,నపని న్బిదపన్ ॥౪॥ (క)
కర్పూరసుందరు నకుం । గర్పూరంపుఁ బంకపూజ, గావించుచుఁ
దాఁ । గర్పూరపాండ్యుఁ డభవస । మర్పితచేతస్కుఁ డగుచు, నం
దెను ముక్తిన్ ॥ ౫ ॥ (క) కారుణ్య పాండ్యుఁ డావలఁ । గారుణ్యస
మన్వితుఁడయు, కడు నీతిమెయిన్ । ధారుణిఁ గృతవీర్యవరకు । మారుని
వలె నేలి చనె న,మర్త్యనగిరికిన్ ॥ ౬ ॥ (క) పురుషోత్తముండు జగ
ములఁ । బరిపాలన చేసి నట్టి, పగిదిన్ బుడమిన్ । గురుతరనీతి
న్మనిచెను । బురుషోత్తమపాండ్యరాజ, పుంగవుఁ డంతన్ ॥ ౭ ॥

(క) చేరపతిని జోళేశ్వరు । నోరిచి దేశత్రియంబు, నొప్పుగ నే
లెన్ । శూరుండు శత్రుశాసన । ఘోరమణుఁడు పాండ్యశేఖర, భూ
షణ మగుచున్॥ ౮ ॥ (క) అతన్కి కుమారుఁడు కుంకుమ । గలివె
లఁగడు, మేని వాఁడు, కళ లన్నిటి యం । దతులుండు కుబ్జపాండ్యుఁ
డు । పత్నిమై మధురాపురంబు, పరిపాలించెన్॥ ౯ ॥ (గీ) అతఁ
డు చోళుండు కాంచీపు, రాలయుండు । తనదు వని తేశ్వరీనామ, త
నయుఁ గుబ్జ । పాండ్యున కొసంగి యతనిచేఁ, బడసినట్టి । రాజ్య
మున సుఖ ముండె ని, ర్వ్యసనుఁ డగుచు॥ ౧౦ ॥ (క) పెక్కగ
ధనధాన్యంబులి । సెక్కుడుగాఁ జేర పతియు, నిచ్చి ప్రమోదం । బ
క్కజముగ నిజరాజ్యము । దక్కం జేసికొనెఁ దనకుఁ, దత్పాండ్యుని
చేన్॥ ౧౧ ॥ (క) శ్రీరాబ్ధికన్యతోడను । నారాయణు నట్లు చో
ళ, నరపతిసుతయా । నారీశ్వరితో వెలసె న । పార సుఖంబునను
గుబ్జ, పాండ్యవిభుండున్॥ ౧౨ ॥ (వ) అత్తఱిం గుబ్జపాండ్యునిప్రీ
త్యర్థంబు చోళనృపాలదత్తుండై వనితేశ్వరితోడ నరణం బరుదెంచి
న కులబంధ నాహ్వయమంత్రి నా పాండ్యుండు తనకు మంత్రిఁగాఁ జే
సికొన్ని యతని వలన నెల్ల రాచకార్యంబులు నడిపించుచుండె॥ (క)
అతనికిఁ బూర్వజన్మపు । పాతకమున గుజ్జుతనము, పాల్పడినపుడే ।
చేతోవృత్తిని కృపణత । చేతమనుట గలిగె ద్విజులు, చేరక దూఱన్॥
౧౩ ॥ (వ) అక్షపణసిద్ధాంతదీక్షితుండగు మహీపతి తు నాజ్ఞప్తి వలన
రాణియు మంత్రియు రుద్రాక్షంబుల మానిం జలంబులఁ ద్రిపుండ్రంబుం
దాల్చి యీశానుని మానసంబున నర్చించుచు సుందరేశ్వర దర్శనమ్ము
లేని నాఁడు మనకుఁ బ్రాణంబులఁ దాల్పఁ జన దని నిత్యంబునుస్వామి
ని దర్శించుచు వేదబాహ్యుండగు ప్రభువు సేవెరవున వైదికునిం జేయు
ద్దు మని చింతించుచున్నవారైరి రాణియు మంత్రియుఁ బౌరులును జా

నపదులును భస్మరుద్రాక్షంబులను శివపూజనంబును మాని మనఃపరి
శుద్ధతం బూని రాజానుమతాచారంబ యొనర్చిరి॥ (క) నరపతి దో
షమున వసుం । ధరకుఁ జెఱుపు గలిగె వృష్టి, తప్పిచనియె స । త్పు
రుషులకు దుఃఖము దు । ష్పురుషులకు సుఖంబుఁ బెంపు, పొందెఁగ
రంబున్॥ ౧౪ ॥ (వ) ఇట్లుండ శ్రీహాలాస్యప్రభుని సేవింపఁ జిదం
బరమునుండి శివానందమహాముని చనుదెంచుచు నక్కో-నెలలో నతనిం
గాంచి రాణియుఁ గులబంధనుండును నతని దేశోదంతం బడిగినంతఁ
జోళదేశసంభవవిచిత్రం బిట్లనియె॥ (సీ) బ్రహ్మతపస్స్థల , బ్రహ్మ
పురిని శివపాదాబ్జహృదయుఁ డ , న్పాటుఁడొకఁడు । కలఁడుశంక
రునాజ్ఞఁ, గాలికేయుండు సజ్జనుల దుర్జనులను,మనుపఁ జెఱుప।
నతనికిఁ బుత్రుఁడై, యావిర్భవించెను బార్వతి స్తన్యమా, పట్టి కొ
నఁగఁ । గాననాతఁడు కవి, గ్రామణియై మూడువత్సరముల యీ
డు, నలరుచుండ॥ (గీ) జ్ఞానసాగరుఁ డౌటచే, సత్యముగను । జ్ఞా
నసంబంధుఁ డనుపేరు, క్ష్మాతలమున । నొంది శంభుస్థలమ్ముల, నోలిఁ
జూడఁ । జిత్తమునఁ గోర్కి వానికిఁ, జెంగలించె॥ ౧౫ ॥ (క)ము
త్తైములఁ గూర్చఁ బడి తళు । కొత్తెడు సీవురులు గొడుగు, నొప్పఁ
గఁ గొమరుం । డత్తఱిఁ బిత్రంసగుఁడై । మిత్తి పగతు చోట్లఁజూ
చి, మెలఁగ నెడలెన్॥ ౧౬ ॥ (వ) ఇట్లు శివస్థలంబుల కరిగి ద్రా
విడగేయంబులచే శంకరు నత్యంతభక్తి న్వినుతించి తదనుగ్రహంబుమె
యిఁ జతురంతయానంబు వడసి యచ్చట వేదబాహ్యులైన దురాత్ము
ల శాసించి శైవసిద్ధాంతులకు నీశిశువు సౌఖ్యం బొదవఁ జేసె॥ (ఉ)
ఇచ్చట వేదదూషకుల,నేపడప న్వరసుందరేశుఁ డా । నచ్చుపుభక్తిఁ
గొల్చుటకు, నాగతుఁ డౌనని పల్కి వాక్సుధన్ । గ్రచ్చుఱఁ గణ
పాత్రములఁ, బ్రావి యమాత్యుఁడు రాణియు న్ముదం । బెచ్చినచి

త్తము న్గలిగి, యిట్లొక పత్రిక వ్రాసి రెట్లనన్॥ ౧౭ ॥ (సీ) జ్ఞాన
సంపూర్ణనిధి, జ్ఞానసేవధి జ్ఞానసంబంధ వైదిక, సార్వభౌమ । స
ర్వజ్ఞ భగవంత, జగదుపకారక భక్తుల రక్షింప, బౌద్ధజనుల । శి
క్షింప మధురేశు, సేవింప నిచటికిఁ జనుదెమ్ము రాణియు, సచివుఁడు
నగు । నేము నీశరణంబు, నెదఁగోరి యున్నార మని వ్రాసి పత్రిక,
యనిపి రిర్వు॥ (గీ) రామహాయోగితత్పత్రి, కాగమనము । కన్నను
ను తదుదంతంబు, విన్న కతన । వేదగతి నిల్పి తద్వ్యాప్త్య,వితతిమా
న్ప । సుందరేశ్వరునిం గొల్వఁ, జూడఁ దలఁచి॥ ౧౮ ॥ (వ) జ్ఞాన
సంబంధుం డట్లు స్వాంతంబునం జింతించె ॥ (మ) హరసద్భక్తుఁడు
చోళుఁ డొటను దదీ, యాశేషదేశస్థు లా । సరణిం బోయిరి పాం
డ్యరాజు క్షపణా, సక్తుండు కాఁబట్టి త । ద్ధరణీజాతజనౌఘ మెల్ల
మెలఁగెం, దత్పన్నిభంబై యిఁకన్ । ద్వరగాఁ బాండ్యుని కేను వై
దిక తను, త్పాదింప వేగం జనున్ ॥ ౧౯ ॥ (గీ) అని వగచుచున్న
వేళయుం, దనుగుడెంచి । నట్టి యాపత్రికను గొని, యందునున్న । వి
షయము నెఱింగి వైదిక, విభుఁడు గృహము । వెడలఁ దొడఁగుడుఁ
జుట్టల,ప్పుడు పలికిరి॥ ౨౦ ॥ (వ) నేఁడు తిథి నవమియు భానువా
సరంబును విద్యాజ్ఞానాదులచే వృద్ధుండ వయ్యు బాలుండవు వంచకు
లైన బౌద్ధులు వేనవేలని యిట్లు భయంపడుచుఁ బిత్రుభ్రాతాదులగు
వారు వచియింప విని శివుని ధ్యానించుచు నతఁడు సుందరేశ్వరాజ్ఞా
వశంబున వారి కిట్లనియె॥ ౨౧ ॥ (క) హరు సేవింపం దరలిన । న
రునికి వారమును దిథియు, నక్షత్రంబు । న్గరణంబు న్నాది గలయవి ।
పరమశుభంబులనె చేయు, బాంధవులారా॥ ౨౨ ॥ (క) అనిపలు
కుచున్న బాలకు । ఘనవిద్యావృద్ధు నిపుడు, కదలి చనంగాఁ । జన
దని యాఁపిరి ధీరున్ । జనకుం డాది గల బంధు, జను లేకముగన్ ॥

౨౩ ॥ (క) గాలిం దూలెడు తూలము । పోలిక హాలాస్యనాథు,
పుణ్యానుజ్ఞను । వైశంబ ప్రేరితుండై । బాలకుఁ డవ్వేళ లేచి, ప
లికె న్మతియుతు॥ ౨౪ ॥ (సీ) సుందరేశ్వరునికి, జోహారు లొనరిం
పఁ దరలిన నాడు ని, త్రతిని దిథియు । వారంబు నాదిగ, వలలు స
న్నియు మేల యువు సోమసుందర , శివు కరుణను । వేదబాహ్యులు
బౌద్ధ, వాదులు గరుడుని వలనఁ బన్నగముల , వలెఁ గలంగి । పలు
చెద రని పల్కి, భక్తిచేతను బది గేయంబుల వచించి , కృపనొరుల
ను॥ (గీ) బ్రోవ నాశనంబుఁ, బొందింప నేరిమి । కలిగి నట్టి యో
గి, కదలె సోమ । సుందరేశుఁ డున్న, సుందరమధురకు । శిష్యసమి
తితోడ, శీఘ్రగతిని॥ ౨౫ ॥ (వ) ఇట్లు భక్తరత్నంబులకు సముద్రం
బులైన శివప్రశస్తనామంబు లనిశంబుఁబ్రశంసించు వారును భస్మోద్ధూ
ళితగాత్రులు నగు పదాఱు వేగురు శిష్యులు తన్నెల్లెడలం గొల్వమణి
మయభూషణంబులు దాల్చి ముక్తావిచిత్రితచ్ఛత్రచామరంబులు వెలుం
గఁ జతురంతయానంబు నారోహించి జ్ఞానసంధుండు భూగతసుధా
ధాము భాతి న్వెలసిల్లుచు భూలోకశివలోకపురంబునకు విచ్చేసెనప్పు
డు॥ (సీ) స్కంధాంశజనితుఁడు , సర్వజ్ఞుఁ డును జ్ఞానసంబంధనా
ముఁడు, శైవగణముఁ । గనుఁగొంచి బౌద్ధుల, గర్వం బడంపంగ బ్రహ్మ
పురము నుండి, బయలు వెడలి । యిచ్చటి కేతెంచె, నితఁ డేకువా
రుండు గుహావిగ్రహుఁడు నని, కుశలురైన । జనులెల్ల మధురలో,స్వ
ర్ణరజతమయచిహ్నకాహళముల , చేతఁ జాటె॥ (గీ) చెప్ప బౌద్ధు
లు సంభ్రాంతి, చిత్తులగుచు । వాద్యఘోషంబుతోడ నె,వ్వండు వ
చ్చె । నరయుఁ డని నిజదూతల, నంపి వారి । వలనఁ దదుదంతమె
ఱిఁగిరి, వంత మీఱ॥ ౨౬ ॥ (వ) అంత జ్ఞానిసంపూర్ణుఁడగు హా
లాస్యేశ్వరగోపురవిమానంబు దూరంబునం గనుంగొని ప్రణమిల్లి కతి

పయగేయంబుల వినుతించి వేగవతీనదినీళ్ల నాడి దేవర్షిపితృగణం
బుల సంతర్పించి సప్తసాగరతీర్థమందు నిట్లొనరించి జ్ఞానతీర్థంబుఁ జొచ్చి
కర్తవ్యకర్మంబు విధ్యుక్తంబుగ నాచరించి పిమ్మట విఘ్నేశ్వరునికి షణ్ముఖు
నికి మీనాక్షీదేవికిని మ్రొక్కి కొండాడి ప్రదక్షిణక్రమంబుగ సర్వమంగ
ళదాయకంబగు సుందరేశాలయంబుం జొచ్చి గణనాథులను దిగ్గజం
బులును హర్యక్షంబులును భరించుచున్న దేవేంద్రసమర్పితవిమానంబు
విలోకించి ద్వారపాలకులకు మ్రొక్కి యందు॥ (శా) కాంచె న్మీన
విలోచనాప్రియవిభుం, గైవల్యసంధాయకుం । బంచాశల్లసదక్ష
రాకృతిఁ గృపాపాథోధి విశ్వాలయుఁ । జంచల్లింగవపుర్ధరుం
బరశివుఁ, సచ్చిత్సుఖాత్మ న్విభో । దంచత్కంఠుని విశ్వలింగు నఁగ
గదం, బారణ్యసంవాసునిఁ ॥ ౨౭ ॥ (సీ) వీక్షించి యానంద, వి
వశుఁడై యంజలిఁ గూర్చి వాఙ్మానసా, గోచరంబు । నగు చిదా
నందంబు నందితామోదాశ్రు లురుల నైగగురుప, సురుపరమతి । నిం
ద్రవిమానస్థు, నీశు సుగేయ సంస్తుతుఁ జేసి జ్ఞానసం, యుతుఁడు
పిదపఁ । దల్లింగమధ్యము, స్థలమం దదృష్టపూర్వుండు నంబాసహా,
తుండు నయిన॥ (గీ) శంభుదేవుఁ గాంచి, చక్కఁగా ధ్యానించి ।
వేదచోదితంబు, వెలయఁ బూజ । సేసి యాజ్ఞ వడసి, చెచ్చెర వెడ
లెను । సుందరేశ దేవ, మందిరంబు ॥ ౨౮ ॥ (వ) అంతకు మున్న
వాగీశుం డను పేరు గల కొండొకని రాబారి భూతి రుద్రాక్షంబు
లం దాల్చి నిరంతరంబు శివలింగంబు నర్చించుచు మధురయం దొక
మఠం బొనర్చికొని యుండ రాణియుఁ గుల్లబంధనుండును వా
గీశునికి మ్రొక్కి పూజించి శరణాగతులమమ్ము నీశిష్యకోటిలోఁ
జేర్చి రక్షింపు మని వేఁడినంత వారి కభయంబు నొసంగి యుండె
జ్ఞానపూర్ణుఁ డతఁడు తత్పురి కరిగిన తోడ వాగీశుండును రాణియు మం

త్రియు మువ్వురచే భోజనంబుకై ప్రార్థితుండై సశిష్యుండై తన్మ
ఠంబునకుం జనియె॥ (క) కులబంధనుండు రాణియు । ఫలము
లు రాజ్యంబు దధియుఁ, బాలు మొదలుగాఁ । గల పెక్కు ప
దార్థంబులను । వెలయుంచిరి తన్మఠంబు, విప్రుల కొఱకై॥ ౨౯ ॥
(ఉత్సాహ) జ్ఞానపూర్ణుఁడలేఁడు భక్తి, శంభు నర్చ సేసి
యా । మానిపూజితుఁడయి కుడిచి, మానసంబు నందు నీ । శా
ను వేఁడి యుత్తమిల్లెన, ర్వశిష్యకోటియుఁ । మానితముగ నారగిం
చె, మధుర భక్తముల్ రహిన్॥ ౩౦। (చ) పురనికటంబులం దలరు,
భూమిధరంబుల నుండు బౌద్ధులె । ల్లరు నభిచారహోమము త,
లంచి యొకండయి శాస్త్రదృష్టమా । పురణిని హవ్యకవ్యముల, స
త్పరిఖుం బరితృప్తుఁ జేసి స । త్వరముగ వారు వైదికవ, తంను ద
హింపఁగఁ బంపి రమ్మెయిన్॥ ౩౧ (గీ) నగ్నశిష్యులు కొందఱు,
యగ్నితోడ । వచ్చి రది తన్మఠముఁ జొచ్చి, వమ్మయి చనె । వా
రిపంపందియును సుమా, వరుని యాజ్ఞ । నేచఁ జాలక యుం
డెన, య్యెడ ననలము॥ ౩౨ (క) క్రమ్మఱ నయ్యగ్నిం గొని ।
యమ్మఠమున దచ్చి కడల, నమరిచి మంటల్ । గ్రమ్మఁగ తృణములు
కదు యు । త్నమ్మొనరించినను వహ్ని, దరికొన దయ్యెన్॥ 33 ॥
(వ) అట్టి యెడ జ్ఞానపూర్ణుఁడు మాగాయాసంబున నిద్రించు
టం జేసి తత్కార్యం బెఱుంగఁడయ్యె షోడశసహస్రశిష్యులు బౌద్ధు
ల దుష్కృత్యంబు గాంచి కరుణాసాగరుండగు సుందరేశ్వరు వలనవ
హ్ని నిర్వీర్యంబయి మఠంబు నించుకయు నేచ నేరక యుపరితలం
బు నందు దీపంబు పోలికఁ గ్రాలుచు మిన్నకున్న దని యెఱింగి తో
డ్తో జ్ఞానసంబంధాఖ్యస్వామికి విన్నవించి రతండు లేచి శంకరుని స్మ
రించుచు నిట్లని విన్నవించె (మ) హరు నాజ్ఞపై నివహ్ని యాత్మపర

సీ. ధ్వాంతిక్ష్మ లసత్పాండ్యభూ । వరుని నెమ్మెల్లన నొంచుఁ గాక జ్వ
రరూప, పంబై కరం బంచు ని । కృరణించాడఁగఁ గుబ్జపాండ్యు నది
త, త్కాయస్థమై దాపసం । జ్వరరూపంబున బాధపెట్టె నశనే,
చ్ఛం బాపి యత్రాంతమగుఁ॥ ౩౪ ॥(వ) ఇట్లా భూపాలుండు జ్వర
పీడితుండై ధరపయిం బొరలుచుండె నంత॥ (ఉ) ఇంగల ముంచి న
న్మతము, నించుకయుఁ దహింపఁ దయ్యెని । భ్భంగిగ నాట కేమి
యని, బౌద్ధులు ఖిన్నతఁ బొందిమేగి యొ । జ్జం గని యాయుదంతము
ను, జక్కఁగఁ జెప్పిరి శిష్యులందఱుఁ । ద్రుంగిన ధీరతాగుణము,
తోకపరౌఘము చింత పాలుగాఁ॥ ౪౫ (వ) తదనంతరంబున న
గ్నదేశికు లెల్ల భీతులై యొక్కెడం గూడి మగుడ నభిచారకృత్యంబు
సేయసమకట్టి యున్నంత నిట జ్వరతాపంబుచేత ధరం బొరలు కుబ్జ
పాండ్యునికి వివిధౌషధంబులవలనఁ జికిత్సం జేసియు ననేకవైద్యులు
జ్వరంబుం బాప వలంతులు గారైరి తద్దయు సిద్ధి యుల్బణించెఁ బ్రో
డ లయ్యు వెజ్జు లుమ్మలించుచు నభిచారసంభవవహ్ని యని యెఱుం
గరైరి యంత॥ (చ) జ్వరము నశింప దయ్యెనని, వైద్యవతంసుల
నెల్ల దూఱి మీ । ఱరుగుఁ డటంచుఁ బక్కసచి, వాదులతోడ
ను గుబ్జపాండ్యభూ । వరుఁ డనె మంత్రివాదరత, బౌద్ధుల రాఁబిలి
పించి మీరు నా । జ్వరము హరింపఁ జేయుఁడనది, చయ్యన నావు
డు వారలమ్మెయిఁ॥ ౩౬ (వ) ఆచార్యపూర్వకంబుగా క్షపణ
సంఘంబు రావించి మనుజేశ్వర జ్వరంబు శాంతిఁ బఱుపుఁ డని పలుక
వారును శిష్యులతోడ సముద్యుక్తులయి పింఛంబులచే నొడ్డడయని యొ
డలిం దడవి యభిమంత్రించియు మగుడ మగుడ ధ్యానించియుఁ గలశోద
కంబులఁ బైఁజిలికియునిట్లుబహువిధంబులఁ బ్రయత్నించియు నృపజ్వరం
బింత కేని సమియింపంజాలరైరి జలంబులచే బడబాగ్నిపోలికనయ్యాది

క్షణక్షణప్రవర్ధమానం బయ్యె॥ (సీ) ఆచౌర్ధగురువృల, నదలించి పొందని
జ్వరవేగము సహింప,శక్తి లేమి।మహీ పతిభార్యను,మంత్రిని గనుఁగొ
ని చేసన్నయును న్నాని, క్షితిపయిఁ బకఁ । దత్పుణ్యవశమున, దగ్గతి
వారలు బోధించి రిట్లు లో, భూమినాథ । మన్నించి వినుము మా,
మాట ప్రాణంబులఁ గాచుట కిచ్చెడఁ, గలదు పెరవు॥ (గీ) జ్ఞాన
పూర్ణుఁడనెడు ద్విజ, సత్తమసుతుఁ । డొకఁడు శ్రీసుందరేశ
సే,వకును భక్తిఁ । జోళదేశంబు నుండి యి, చ్చోటికి వచ్చి । యును
న్న వాఁడు శివానంద, యోగి యనఁ॥ ౩౭ (శా) శైవాచార్యుఁడు
బుద్ధిమంతుఁడు మహా, సామర్థ్యవంతుండు శై । వావిచ్ఛిన్నకృపా
స్పదుండు శివపా, దాసక్తుఁడున్ జ్ఞాని । ద్యావృద్ధుఁడు వయో
భారకుండు నని స, ద్వాశ్రితంబు వానిం గడుం । దా వాక్రుచ్చుచు
నున్న దీజ్వరము నా, తండే యడంపం జనున్॥ ౩౮ (గీ) మామత
మ్మిది రాజ నీ, వేమి తలఁతో । యట్లు తన్త్రణ మొనరింపు, మన
వుడు విని । వేఁకిఁ దపించు వాఁడ య్యు, నాకరమున । వార
లిద్దఱితోడ భూ, వరుఁడు పలికె॥ ౩౯ (మ) అతఁ డేతెంచిన వేఁకి
డింద బసుమం, బంటించు నామేన స । మ్మతి గాదయ్యాది ఘేనుబా
ధ్యుఁడను, భస్మం బహా మే యంట నా । కతి నింద్యం బని పూర్వ
జన్మకృతపా, పౌఘంబుచే నిట్లు భూ । పతి సెప్ప న్విని వారు పల్కి
రపుడ, ప్పాండ్యేశుతోఁ గ్రమ్మఱన్॥ ౪౦ ॥ (వ) వేదప్రసిద్ధంబును
బావనంబు నగు భస్మంబు మన కపరిత్యాజ్యంబు నగ్న లవైదికులు
గానఁ బాపులని నిక్రంబు వక్కాణింతుము భస్మాక్షతంబులఁ బరిత్య
జించిన వారికి నరకం బని వాక్రుచ్చెదరు విపత్కాలంబునయున్న త్రా
పోపశమనంబు పొంచె మానుడే చెవి నిడుము సర్వపాపంబు లడంగ
మీపితృపితామహాదులు భస్మరుద్రాక్షంబులఁ దాల్చి సకలేశ్వరుండగు

సుందరేశ్వరుం బూజించిరి నగ్నవైదికాచార్యులలో నెవ్వండు జ్వరం
బు వాపునో యతని మనము గురుం జేసికొందమని వచించి నంత ॥
(సీ) జ్వరబాధ నోరువఁ, జాలమి నట్టులె యవుఁ గాక యని నృ
పుం, డానతిచ్చి ।, దూతలఁ బంచె బా , ధ్ధులఁ జీర వారును నేగ
దుసంభ్రమమున, నృపుని కడకుఁ । జను దేరఁగాఁ జూచి, సచివుండు
రాణియు వేగ శివానంద, యోగివరము । పొంతకుఁ జని జ్ఞాన,పూ
ర్ణునిఁ బ్రార్థించి చీర నాతఁడు శాంత, చిత్తుఁ డగుచుఁ॥ (గీ) ప్ర
మథగణయుక్తుఁ డగు శివు , భంగి శిష్య । సంఘమును గూడి వచ్చి
యా, సనములందు । నున్న క్షపణుల నడిశల , నొక్క పీఠి । శిష్యు
లుంచఁగఁ గూర్చుండె, శివుఁ దలఁచుచు॥ ౪౧ ॥ (క) ఎనిమిది వేలగు
మదియుం । చిన గజముల నడుమ నున్న, సింహశిశువుచా । దునజ్ఞా
నపూర్ణుఁ డప్పుడు । కనఁబడియెం జూపఱకును , గడుఁ జిత్రము
గఁ॥ ౪౨ ॥ (సీ) బాలు నీజ్ఞానసం, బంధుఁ దెచ్చితి మిట కీనగ్న
లెల్ల మా, యానిపుణులు । వాదశీలురుఁ బాండ్య , వరుల కిష్టులు
గాన వైదికావైదిక, వరులయందు । నెవఁడు జయించునో, యిపు
డందు భయపడు చున్న రాణిని మంత్రి, నాయ్యనఁ గని । జ్ఞానసం
బంధుండు, శంకరు నగ్గించి వగవంగ నిత్తఱి వలదు మీరు॥ (గీ)
సుందరేశుండు నామన,మందుఁ గలఁడు । జడియ వల దని సంతసం,
పడఁగఁ బలికెఁ । దర్కకుశలురు నగ్నలు, తత్సభనిటు । ప్రతిన సే
సిరి గర్వసం, యుతు లగుచును ॥ ౪౩ ॥ (చ) ఒడయని సవ్యభాగ
మున, నుండు జ్వరంబును బాప నీతఁడు । న్వడె నపసవ్యభాగమున ,
వర్తిలు దాని నడంపనేమునుం । దొడఁగిన నిందు నెవ్వనికిఁ, దోర
పు నేరిమి గల్గి యుండు ని । య్యోడఁ గల వా రెఱింగెద ర, హీన
నయస్థితి నిట్లు నాపుడుఁ॥ ౪౪ ॥ (వ) వైదికవారణుండు నగ్నప్ర

తజ్ఞ నాకర్ణించి తథాస్త్వనియె రాణియు మంత్రియు సంతసించిరి జ్వరబాధితుం డగుటం జేసి కూబ్జపాండ్యుండు నిజపుణ్యవశంబునఁ దన్న జ్ఞానసంబంధుం డంటుటకు మెయికొనియె నంత॥ (మధ్యాక్కర) బసుమంబు మాత్రము చేతఁ, బట్టి యుమాయుతశివుని । దెస జ్ఞానపూర్ణుండు తలఁపు, దిరముగ నిలిపి యాపాండ్య । వసుధేశ్వరునిఁ దాఁకఁ బూన, వాని బౌద్ధులు విలోకించి । వెసే నిలు నిలు మనియాచిర, విబుధవర్యునితోడ ననిరి॥ ౪౫ ॥ (వ) ఔషధసంయుతభస్మంబు చేపట్టి పూయ సమకట్టితివి మంత్రశక్తి నజ్ఞుండవు బాలుండవు భస్మక్షేపణమాత్రను వేఁకి పోక కవకాశం బుండునే యట్లేని త్వత్కరస్థంబు వలవ దద్యాది యౌషధ మిళితంబు గొండొక చానను సమయింపఁ గలాఁడవు భసితంబు దూషితంబు స్పర్శనమందు ననహాణంబు నట్టి దాన నెట్టు జ్వరంబు సమయుసనుయించు సత్తి నిక్క–మేనియొండు బూదిమెయిం దాపంబు వాపుము నావుడు॥ (క) అప్పగిది నేను జేసెద । నిప్పుడు మీరరిగి సుంద , రేశుని దనఁగాఁ । జెప్పఁ బడు వంట యుమ్మన । నొప్పెడు బసుమంబు తెచ్చి,యొసఁగుఁడు నాకుఁ॥ ౪౬ ॥ (వ) అని వైదిక వారణుండు వలుక విని బౌద్ధులు భస్మంబు గాంచుటయు మాకు నింద్యంబై యుండఁ దాఁకి నెట్లు సెల్లు దానికి నెలుక లేని మీబోఁట్లు తాల్తు రౌషధకలితంబుం జేసెదరు గాన దానిం దేరఁ ద్వదీయకింకరులను నహాలు గారు నావుడు॥ (క) మీనచ్చిన నారలు చని । దాని న్గొని తెచ్చి యీఁగి, తగు న్నాకని యా। జ్ఞానప్రపూర్ణుఁ డనియె । న్మానవపతి బౌద్ధుల యను , మతి నామీఁదఁ॥ ౪౭ ॥ (వ) కతిపయపురుషులం బంచి చెచ్చెర హాలాస్యేశ్వరమహానసపు బసుమంబుం దెప్పించి జ్ఞానసంబంధయోగి దోయిటం బోయించె నంత నతండు శ్రీసుందరేశ్వరుం దలంచుచు నృపశాపశాం

తికై స్పృశియించుచు నీభస్మంబు సాంబతేజోమయం బని మనంబున
భావించుచు నుత్తమాంగంబున మీనాక్షీసంయుక్త సుందరేశ్వరునికి న
తుండయి జపించుచు వారికి జయం బొసంగు పంచాక్షరి జపించి భ
స్మస్తుతిమయంబగు పాట జ్వరశాంతికిం బాడిన వాఁడై తనమనంబున॥
(మత్తకోకిల) వేదబాహ్య నృపాలుఁ డాఁకక, వీడు టొప్పిదమైననే।
నాదిదేవుని భావనఙ్నృపు, నంటు వాఁడను దుష్కృత । చ్ఛేదినై
యని యెంచి వైదిక, సింహుఁ డప్పుడు పూని తా । బూది వల్వలి
ప్రక్క మేనను, బూసె నెల్లరు చూడఁగన్॥ ౪౮ ॥ (క) కుడిప్ర
క్క నున్న జ్వర మది । విడిచి యెడమ ప్రక్కఁ జేరి, వెతఁ బెట్టం
గాఁ । దొడఁగెను దద్భాగంబున । నడరు జ్వరము తోడఁ గూడి,
యత్యంతముఁగన్॥ ౪౯ ॥ (వ) అంత॥ (క) క్షపణులు పింఛమ్ము
లచే । నెపుడు మెయిం దడవి మంత్ర , మెలమి నుడివిరో । యపుడే
యిబ్బడిమై యది । తపియింపం జేసె నృపునిఁ, దల్లడపడఁగన్ ॥
౫౦ ॥ (క) సౌగతు లాగ్రహమునఁ ద । ద్భాగము పింఛములచే
తఁ, దట్టి మఱియు న । చ్చోఁ గలశోదకములచే । బాగుగఁ బ్రో
క్షించి రపుడు, పటుతరితగతిన్॥ ౫౧॥ (గీ) అంతఁ బింఛాసిలమ్ముచే,
నాజ్వరాగ్ని । యధికముగ మండినుమ్మడి, యయ్యు కడువడి। నేర్చెఁ
బింఛాగ్రముల మను, జేశ్వరుండు । వారి బెదరించె బాధగొా, ర్వం
గ లేమి॥ ౫౨ ॥ (వ) తత్సమయంబున నగ్నులు లజ్జ నజ్జగించి య
జ్జనపతితో నిట్లనిరి॥ (సీ) అమృతాఖ్యభాగము,నందున్న దానిని బోఁ
డిమి మీఱనీ, బడుతఁ డడఁచెఁ । గరళాఖ్యభాగమ్మునఁ గమున నుం
డెడు నిది వాయు దయ్యెను దీనిఁ, బాపె నేని । యప్పు డీతండు మ,
హాత్ముండ యని యెంచి మమ్మును దూఱుము, మానవేంద్ర । యని
పల్కి భూపతి, యాబాధఁ బడ లేమి జ్ఞానసంబంధుఁడ, షడ్గుణయు

తే॥ (గీ) వామభాగమంద, వార్యమై యున్నయీ । వేఁకియును న
డంచి, వేగ నాదు । ప్రాణములను బ్రోవు,పండితకుంజర । యను
చు వేఁడె నంత , నాగురుండు॥ ౫౩ ॥ (ఉ) వామతలంబునంగల
భ, వద్వ్యథ పాయఁగ సేతు రాజ నీ । కేమి భయంబు నేఁ గలు
గ ,నిర్వ్యాడ నంచు నతఁడు భస్మము౯ । బ్రామెఁ దదంగమం దవు
డ, బౌద్ధుల భాగవు వేఁకి వాసెఁ ద । ద్భూమివరాఖిలాంగములఁ,
బుట్టిన తాపము మానెఁ దోడుత౯ ॥ ౫౪ ॥ (క) జ్వరనాశముచే
తను నిజ । శరీర మత్తఱి బలాస్త్ర , సంయుత మగుట౯ । గరము
సుఖంబును బుష్టిని । బొరసెను దొల్లింటి కంటె భూపతి, యంత౯॥
౫౫ ॥ (క) తన భార్యను మంత్రిని బే । ర్కొని పలుమఱుఁ బొగ
డి మదిని, గూడిన గరువం । బును మాని జ్ఞానపూర్ణుని । కినిసాఁ
గిలి మ్రొక్కి లేచి, క్షితిపతి పలికె౯॥ ౫౬ ॥ (సీ) స్వామిజగన్నా
థ, సర్వజ్ఞ మన్నాథ జ్ఞానవృద్ధుండవు, జగములందు । నరయ జ్ఞానం
బునఁ, బరమేశభక్తిని నీసముం డెవ్వఁడు, నిన్నుఁ జూడ । మాకు న
జ్ఞానంబు, మానెను జ్ఞానము న్గలిగె శంకరుఁడవ, కాకొరుఁడవె। ము
ను బౌద్ధసిద్ధాంత, మునఁ జేరి నారము కరుణానిధీ మమ్ముఁ, గావు కా
వు॥ (గీ) మనుచు నిజపుణ్యపరిపాక , మున నృపుండు । వేఁడఁగా
జ్ఞానవిజ్ఞాన, వేది జ్ఞాన । పూర్ణుఁ డప్పుడు తత్పాండ్య, భూమిప
తికిఁ । జాతుషీదీక్ష సేసె న, చంచలముగ॥ ౫౭ ॥ (వ) వెండి
యు నతండు॥ (క) తన హస్తముచేఁ బాధిఁ వు । తనువున భస్మం
బు నలఁది , తక్కుబ్జతయుం । బొనుఁగుపడఁ జేసి చక్కం । దన
ముం గలవానిఁ జేసి, దయచే మఱియు౯॥ ౫౮ ॥ (క) శివలింగము
సఁగి పూజిం । చు విధంబును బంచవర్ణ , శోభితమనువు౯ । దివి
రి యుపదేశ మొనరిచె । నపసీవల్లభున కామ , హాత్ముం డంత౯ ॥

౫౯॥ (శా) ఆయాశ్చర్యమహాపహేమమయుడే, హంబు స్వలోకిం
చియా । హా యంచుం జన మెల్లనయ్యెడఁ బ్రమోదాస్వితమై
యెంత యే । నా యోగీంద్రుని జ్ఞానపూర్ణు మదిలో, నగ్గించె రా
జాంతిక । స్థేయంబైన జనంబు భస్మమును దా, ల్చెన్ ఫాలభా
గంబునన్ ॥ ౬౦ ॥ (క) ఆగుజ్ఞుతనము తోడనె । యేగ నృపుని
యజ్ఞతయును, నెంతయుఁ దేజం । బాగుబ్బతల్లె నతనికి । రాగి
ల్లెను మేని సుంద, రత యతులముగన్ ॥ ౬౧ ॥ (మ) భగవంతుం
డగు జ్ఞానపూర్ణుఁ డనియెం, బాండ్యేశ్వరుఁ జూచి యి । జ్జగ
తిన్ సుందరపాండ్యనామము ప్ర, శస్తం బీదినం బాదిగా । నగు
నీకుం దొలి పేరు మాయ్యనని య, త్యంతాదృతిం బల్కెన । స్వ
గిది న్నిక్కము గాను బేర్కొనఁ బడెం, బ్రఖ్యాతిగా నాతఁడున్ ॥ ౬౨ ॥
(సీ) సుందరపాండ్యుండు, శుభరూపు జ్ఞానసంబంధదేశికు నొక్క,
భద్రపీఠి । నెక్కించి శ్రీసుంద, రేశ్వరుం బోలె గంధాదికంబులచే
త, నర్చ సేసి । దొడవులఁ దొడిగించి, దువ్వలువలఁ గట్టి ఛత్రధ్వ
జంబులు, చామరములు । న్నాదిగా వెలుఁగ వా, ద్యత్రయాన్విత
ముగ నమలముక్తావతు, రంతయాన ॥ (గీ) మందునుంచి న
రాధిపుఁ, డామధురఁ బ్ర । దక్షిణంబుగ మందమం, దగతి యలర ।
గొప్పగా నుత్సవము సేసి, యప్పుడు ఘన । మఠముఁ జేర్చెను
జ్ఞానసం, బంధు నతఁడు ॥ ౬౩ ॥ (వ) ఇట్లు శిష్యుండైన నరేంద్రుం
డు సేయు నుపచారంబులందుచుఁ బరమానందంబున మీనాక్షీసుందరే
శ్వరులఁ గ్రొత్తకృతులచే నగ్గించి హర్షింపం జేసి వైదికవారణుం
డు జనులచేఁ గొనియాడం బడుచు మఠప్రవేశంబు సేసి యొడయని వీ
డ్కొలిపె ॥ (క) కోతిక లీడేరిన వా । రై రాణియు మంత్రియును
న, నర్ఘ్యములయి చె । న్నారెడు కాన్కల వైదిక । వారణుని కొ

సంగి తుష్టి, వహించిరి వారల్ ॥ ౬౪ (వ) క్షపణులు చిన్నవోయిన
ము, గంబుల నిగ్గున వంచి శంత నా । నృపతి తిరస్కరించి బెద,
రింపఁగ నెల్లరు దూఱుచుండఁ దో । రపుడు పరస్పరాననము, ల
ల్లనఁ జూచుచు బౌద్ధు లెల్ల భీ । తిపడిని జాలయాద్రిక్కిని, దీవ్రగతిం
జని రాత్మఁ గుందుచున్॥ ౬౫ (సీ) సుందరపాండ్యుండు, సుందరే
శుని నెమ్మిఁ దలఁచుచుఁ దజ్జగ,త్పతికి రుచిర । మండనంబులుఁ గల్ప,
మహీజాతసుందరహాటకప్రభయు వ్య, షాదిసర్వ । వాహనంబులు
ను సు, వర్ణముక్తామయసింహాసనాదులు, చెలువు మీఱు । ఛత్ర
చామరములు, క్షేత్రంబులును బెక్కు లర్పించి శివుని మీ, నాక్షిని గ
డు॥ (గీ) సంతసింపఁ జేసె, సన్మునీశ్వరులార । జ్ఞానపూర్ణుల వ
ల, నక్షపణమతము । నందు నిచ్చ మాని, సుందరపాండ్యుఁ డి ।
ట్లుభవభక్తమా శి, యయ్యె నపుడు ॥ ౬౬ (క) ఇది సుందరేశ్వరు
ని య । ర్వది రెండవ లీల పాప, పర్వతపవియౌఁ । గదలక సజ్జ
నములు విను । నది విజ్ఞానమును జ్ఞాన, మలవడు పొంటెన్॥ ౬౭ ॥

—(*) అఱువదిమూఁడవలీల. (*)—

(సీ) ఏలీలచే సుంద, రేశుండు జ్ఞానసంబంధుచే నగ్నులఁ,
బట్టి కొఱత । వేయించె నద్దా ని, వినిపింతుఁ గులబంధనాఖ్యమం
త్రియు మను, జాధిపు సతి । వనితేశ్వరియుఁ జేరి, వైదికవారణు
తోడను మంతన, మాడి రిట్లు । వైదికులను నిల్పి, వేదబాహ్యుల
శిక్షసేయ భూమిని జనిం, చితివి నీవు॥ (గీ) పాండ్యవిభుని శంభు,
భుక్తుఁ జేయుటకును । బాండ్యదేశజనిత, భక్తజనుల । నుమ్ముఁ బ్రో
చుటకును, మదిలోనఁ గృపఁ బూని । యాగతుండ వైతి, వయ్య
యిటకు॥ ౬౮ (వ) లోకంబున నగ్న్యాది దుర్మతంబులు కలయం
బర్వుటవలన శైవం బడంగె ని త్తఱిం బెక్కు వెరవుల శూరి స్మీరు శా

సించుట కర్తవ్యంబు స్వతంత్రశీలుం డగుట నెకిమీసినే స్త్రంబు నచ్చి యుండం జనదు జ్ఞానపూర్ణస్వామీ శ్రమణులు మహాపాపు లష్టసహస్రసంఖ్యావంతులు వశ్యాకర్షణవిద్వేష స్తంభ నోచ్చాటనాదికర్మ ప్రవీణులు నిర్దయబుద్ధులు వారి చరిత్ర విన్న మాత్రన మాకు భీతి పొడమెడి నింకెవ్వరును మాకిట బాసట లేరు వారల శిక్షించి పిదప మీ రరుగుట లెస్స యెక్కడ నేఁగేని యిద్యెడ వసియింపు మని ప్రార్థించుడు జ్ఞానసంబంధుండు శంకరుం దలంచుచు వారిర్వ్వర కిట్లనియె॥ (క) ఇసుమంత యేని శివబల్మ । మెసఁగిన వాఁ డార్యుఁ డతని, కెల్ల చెయిదమ్ము । ల్పొసఁగును దోడ్తో రిపులును। బస చెడి చని యెదరు జముని, పత్తనమ్మునకుఁ ॥ ౧౯ ॥ (చ) అనిమదినిశ్చయించుకొని, హత్తిన చింతను మాని యుండఁడే । ననుపమ సుందరేశ్వరుని, యానతి గైకొని వెల్లి నగ్నశా । సనమును జేయు వాఁడ నిఁక, సద్మముఁ జేరఁగఁ బొండటంచుఁ దా । ననిచెను వారి నావిబుధ, హంసుఁడు ధీరతఁ దెల్పి యిమ్మెయిన్॥ ౨౦ ॥ (ఉ) అమ్మఱునాఁడు సూర్యు నుద, యమ్మున లేచి సమస్తనిత్యకృ। త్యమ్ములఁ దీర్చి వైదికవ, తంసుఁడు నగ్నల పొంగ డంచు దా । ర్యమ్మున కీశ్వరాజ్ఞ వడ, యం దల పెట్టుచుఁ బాండ్యరాట్కళ । త్రమ్మును మంత్రిఁ గూడి కొని, గ్రక్కునఁ జొచ్చియు మేశు కోవెలన్॥ ౨౧ (గీ) మీననేత్రకుఁ బిదప గ, జాననునికి । ప్రముఖసర్వావరణదేవ, రుచిరమైన। సుందరేశుని నిలయంబుఁ, జొచ్చి యెరఁగి । పొగడి శంభుని వేఁడి, రిప్పగిది వారు॥ ౨౨ ॥ (సీ) సర్వజగన్నాథ, సర్వజ్ఞరూపస్వామి సుందరేశ్వర దేవ, యిందుమౌళి । భక్తకామప్రద, బౌద్ధు లెన్మిది వేవు రెనిమి దద్రుల వసి, యుంచు వారు । వారి నందఱఁ దెగ, టార్చి వైదికస్థాపన సేయఁగాఁ,

దలఁచు వార । మది నీకు సమ్మత, మగు నేని యానతియిమ్ము మాకు
ను విజ, యమ్ము నొసఁగు॥ (గీ) మని వచించి నిశ్చలాత్ములై సాం
బుని । మదిని దలఁచుచున్న , యదన దివము । నందుఁ బొడమె
సోమ, సుందరేశ్వరవాక్య । మదివచింతు వీను , లలర వినుఁడు ॥
౨౩ ॥ (ఉ) ఏడిమదీయభక్తుల క, భీష్టము నాకడిమే యభీష్ట మా।
వైదికులార మీకు నని, వార్యగతిన్ జయ మబ్బ నగ్నదు । ర్వా
దుల కబ్బఁ గావుత బ , రాజయమం చిటు విన్నతోనె యా । మో
దముతోడఁ గ్రమ్మఱను, మ వ్వరు శంభుఁ దలంచుచుండఁగన్॥ ౨౪ ॥
(వ) మగుడ నమ్మినుమిను కిట్లని వినం బడియె॥ (సీ) ఈవాక్యము నె
ఱింగి , యీరు నిర్భయులయి జయకాంక్షఁ బాండ్యభూ , జాని
మెదరఁ । గుత్సితతర్క, తులగు బౌద్ధులతోడ వాదింపుఁడు మ
దాజ్ఞ , వలన వార । లాసన్నమృత్యువు , లయి తార వెల్లరుఁ
గలహంబునకు సమ, కట్టి కొర్తఁ । బడి చెడుదురు నాదు , భక్త
ల కెల్లను జయము కాఁ గల దను, శంభు వాక్కు॥ (గీ) జ్ఞానపూ
ర్ణులందు రాణితో , సచివుతోడ । నాలకించి మహానుజ్ఞ , నందియు
తేఁడు । మగుడమగుడశంభునికి న,మస్కరించి।వారిఁ గని కృతకృత్యు
ని, వలె వెలింగె॥ ౨౫ ॥ (వ) అత్తఱి నామువ్వురు మహేశ్వరు న
తివిశ్వాసమ్మునకు నలరి వాఙ్మయంబగు మణిని ముంగొంగున ముడిచి
కొని సుందరేశ్వరునకుం బ్రణమిల్లి ప్రణుతించి స్వస్వగృహంబుల కరి
గి భుజియించి సాయంకాలమ్మునఁ గ్రమ్మఱ మంటపమ్ములోఁ గలసి
మువ్వురిట్లుచింతించిన వారైరి॥ (ఉత్సాహము) లోక మెల్ల బౌ
ద్ధమతము, లోన మెలఁగె దానికిన్ । శోకగల్గు వెరవు సేయఁ,బూన
మేని యది మె య । స్తోకవృద్ధి నెంది వేద, చోదితంబు శైవముం।
జౌక సేయఁ బడి యుడంగు, సంశయంబు లేదిలన్॥ ౨౬ (వ) త

న్నాశంబున వేదోక్తంబయిన యశ్వమేధాదికర్మంబులు క్రమంబు
నం జెడు సిద్ధాంతం జేసి యింద్రాదిదేవతలు నిరాహారులై కనలి యు
ప్రగ్రహంబు సేయుదురు తత్కారణంబున దోసంబు పోసంబు నిక్కం
బుగఁ బాపంబు నెక్కొను నేతన్నిరపాలుండు నధఃపాతంబునొందు
దానిం బట్టి యెల్లవారు దృఢంబుగ నధోగతికి నరుగుదురు ధర్మవు
నకు రాజు హేతు వగుట నతని కీయర్థం బెఱింగించి తదుక్తప్రకా
రంబు సేయుదమని నిశ్చయించికొని యాకార్యంబు విన్నవించుదున్న
పుండును నగ్నభంజనంబు మెయికొనియె నంత ॥ (క) హాలాస్యనిల
యుచే భూ । పాలునిచే నాజ్ఞ వడసి, పరమముదముతోఁ । దూ
లించిరి నాఁటి నిశా । కాలంబున నిదుర నెల్ల, ఘను లాముగురున్ ॥
౨౭ ॥ (క) సతులను సుతులను శిష్యులు । హితులు న్సోదరులైన
స్వజన, మెల్లను దము నిం । దితులం జేయఁగ నగ్నులు । నతిలజ్జ
న్నిదుర విడిచి, రా రేయుందున్ ॥ ౨౮ ॥ (వ) తత్సమయంబునఁ గళ
త్రాదులు వారి డగ్గఱం జేర యుపాలంభించిరి తర్కకుశలులు సెవ్వ
రిచే నోటుపడనివారును బింభభూషితులు క్షపణాచార్యులు నగు మన
పూర్వవంశస్థులు గడించిన మహాయశంబును మీర లిపుడు సత్కులం
బును గుప్పత్రులు వోలెం జెఱిచితిరి బాలపరాజితులరై లజ్జనుజ్జగించి
మహారాజసన్నిధి నుండి మాకడ కేల పఱతెంచితిరి మరణం బేదియిం
కం బ్రేలుండు తొల్లింటి గరువరి బాభిచారంబున నపెసె నప్రయత్నం
బుగ మన పూర్వులు మంత్రంబువలన గజభుజగ భూతంబులం గల్పిం
తురు మీకున్మంత్రశక్తి కల్మి లేదయ్యె నేవశ్యాదిబహుకృత్యంబుల మీ
కుం గల పోఁడిమి యాబుడుతని వలన వమ్మయ్యెనే యింద్రజాలమం
త్రజాలమహాజాలవిచక్షణులగు మీరేల మిన్నకున్నవారు మఱియు ని
తరనానార్థకారిణి మీశక్తి యెట కేఁగె నింతకుమున్ను మీనేరిమిదూ

లంబున దవ్వే నాహా యిప్పు డొక్క బాలుం డద్దాని దూఱం జే
సె మాకును సిగ్గు దోఁచె నగ్రేసరులరు మానవంతులరుమనంబుల మీ
కేయ్యది తోఁపమి మేమెరవున నేని వాని నోటు పలుపకున్న మాకు
సుఖంబు ఘటిల్లదు మన్నకుంటి రేని యిప్పు డవమతి మెయిని మేయివీ
డుదు మిందు సందియం బెంతయు వలదు॥ (గీ) అని కళత్రాదు లెం
తయు, నదరు పలుప । నపుడు నగ్నాథములు భోజ, నాదికములు ।
మాని యావైదికోత్తము, జ్ఞానవృద్ధుఁ । గెలువఁ దలఁచిరి క్రమ్మఱఁ,
గినుకఁ బూని॥ ౭౯ ॥ (క) జలసంస్తంభన మాడిగ। గలచెయ్యు
లచేత వాని, గరువం బణఁపం । గలవార మందు మఱి దిన। మిలు
వెడలిరి నగ్నగురువు, లెల్ల మగఁటిమిగ॥౮౦॥ (క)వారల యంగన ల
త్తఱిఁ । జేరం జని నిజపతులకుఁ, జెప్పి రశుభముం । గూరుదుస్వ
ప్నంబులు పె । క్కూ రాతిరి తాము గన్న, యవి వివరముగన్ ॥
౮౧ ॥ (సీ) అర్భకజితసమ, స్తాహారతులను బట్టి గంద్ర గొడ్డళుల
చేఁ, గశలచేతఁ । గరవాలములు నాది, గల యాయుధములచే. గొ
ట్టి పల్మఱు వాండ్ర గ్రుద్ది గ్రుద్ది । కాలు సేతులఁ దన్ని, కడుఁ గా
ఱియం బెట్టి భూపభటులు క్రూర, బుద్ధితోడ । శూలంబు. లెక్కిం
ప, గ్రుక్కి ప్రాణంబులఁ బాసి నట్టులు చూడఁ, బడిరి వారు॥ (గీ)
వెలఁదులగు మేము తమతమ, విభుల సుతుల । నన్నదమ్ముల మృతుల
నూ, లాంతగతులఁ । గని యురోభాగముల మోఁది, కొనుచు దుఃఖ।
వార్ధిని మునింగి యుంటిమి, వైరు లలర॥ ౮౨ ॥ (క) కాన న్నీరి
పుమ వెడలి । వాని గెలువఁ బోవఁ దగదు, స్వప్నము మాకున్।భా
నూదయసమయంబునఁ । గానం బడె నిది నిజమ్ము, కాఁగలదు సుఁ
డీ॥ ౮౩ ॥ (వ) అనుడు క్షపణాచార్యులు వారి మాటల నాదరింపక
యిండ్ల ముంగిళుల నుండి వెడలిన వారు కాఁగా స్త్రీలు కన్నీరు విడు

చుచు నానావిధదుస్స్వప్నంబుల నవకర్ణించుచు మగల కేలు పట్టియ
డ్డగించినం గ్రుద్ధులై మున్న నోరికి వచ్చి నట్లు లాడితిరి మఱియు మీ
రనుదినంబు నట్లులాడం గలవారు దాని స్వనియుంట కన్న మరణంబు
వరం బనీ పల్కి నగ్న లెల్ల బాలకులఁ గరంబులం బట్టి తోడ్కొనిప
యున మైరి॥ (చ) తమపలు కాదరింపక క్రుధం జను భర్తలఁ గాం
చి క్రుద్ధలై । రమణులు మీకు నోటమియు, రాఁ గల దంచు శపించి
రేరికిక । బ్రమదల వాక్కు విన్నఁ గమ, బాములు గల్గు నఁటంచుఁ
బల్కి యా । కుమతులు నగ్న లందఱును, గొబ్బున నేగిరి రాజధా
నికిక॥ ౧౪ ॥ (సీ) అపుడు జంబుకములు, నహిబిడాలంబులు నాది
గ నెదురయి, యురుగుడెంబాఁ । బక్షులు నడ్డంబు, పాతెఱ గోవుల
యును మానుసులయుఁ దుమ్ము, వీనులఁ బడె । నిట్టిదుశ్శకునము, లీ
క్షించియును మృత్యు వాసన్న మాటచే, నాత్మపణులు । మది సంది
యం బేది, మధురకుఁ జనుచుండె శిష్యప్రశిష్యులు, చేరి ప్రమొక్కి॥ (గీ)
దుశ్శకునముల నెఱఁగించి, దొలయు భీతి । నిపుడు చను టుచితంబు
గా, దేమి యగునో । యని వచించిన వారు కా, ర్యము నకార్య ।
మను దలంపక చనిరి దు, ర్బుద్ధు లగుచు॥ ౧౫ ॥ (మధ్యాక్కర)
నల్లనిగోళులు పడియె, నగ్నల శిరముల మీఁదఁ । బెల్లుగ జానుపా
దములు, పేషణ వామకరేక్షణములు । తెల్లముగాఁ జలియించెఁ,
దివిరి మధురచెంతవార । లెల్ల గలేదవ్యక్తమణంబు, నిట్లని నిశ్చయిం
చుకొనిరి॥ ౧౬ ॥ (వ) తొలుతఁ బాండ్య భూకాంతు చెంత కరుగ
నాతండును నగ్నలం గాంచి మీరు జ్ఞాన సంబంధుతోఁ దర్కింప నే
తెంచితిరి వానితోడ వాదింపం బోఁడని యానతిచ్చుదు వారు ప్రాతః
కాలంబున సుందరేశ్వరునికిం బ్రణమిల్లి నిజమఠంబున కరుగువాని జ్ఞా
నపూర్ణుఁడని మార్గమధ్యమున నిరోధింప నతండు వారితోడ రాజస

భకుం జని భూజానియు రాణియుం జేయు పూజలఁ గైకొని యత్యు
న్నతంబును స్వర్ణరత్నమయంబు నగు నాత్మీయభద్రపీఠంబు నారో
హించె నప్పుడు॥ (శా) ఆభూమీశుఁడు జ్ఞానపూర్ణునికి, సాష్టాం
గంబుగా మ్రొక్కి శో । భాభాస్వత్కనకప్రసూనములఁ,దత్పాదం
బు లర్చించి యెం । తేభక్తిం బ్రణమిల్లి క్రమ్మఱను బ్రీ, తిం బ్రాం
జలిం గూర్చి తా । నాభక్తాగ్రణి యొద్ద నుండె నిజభా, ర్యామంత్రి
సంయుక్తుఁడై॥ ౮౭ ॥ (ఉత్సాహ) అపుడు లజ్జ నుజ్జగించి, యా
త్మ నెనరులేని యా । ఘపణు లెల్లఁ జేరనరిగి, జ్ఞానపూర్ణుఁగాం
చుచున్ । నృపతిసమ్ముఖమ్ము నందు, నిగ్బయమ్ముగాను దా । రప
హాసించి నగుచునగుచు, ననిరి యీవిధంబుగన్॥౮౮॥ (సీ) బాలకామం
త్రంబు, పోలంగ నెఱుఁగవు కాకతాళన్యాయ, కల్పముగను । గీట
కకృతలిపి, సాటిగా మంత్రంబు ఫలియించె నీకది, గెలుపుగాదు । ఏ
ము నిన్నొడుచుట, కే తెంచితిమి నీదుదర్పంబు మాను మిత్తఱినిమగుడ।
గెలిచినఁ గడు నేర్పు, గలవాఁడ వవుదువు కాని నాఁడు జయంబు,క
లుగు మాక॥ (గీ) యిరువురము మన మంత్రమ్ము, లెఱిఁగి వ్రాసి।ప
త్రికల నగ్ని నిడుద మ,ప్పాట నందు । నెవ్వని సమంత్రపత్రిక, యే
ర్వఁ బడదొ । యతనిదె జయంబు పెఱ వాని, దపజయంబు॥ ౮౯॥
(క) అని నగ్నులు కఱవపు ప్రతి । గను జేయఁగ నాలకించి, నవ్వ
చు నక్లే । యొనరింత మనుచు నల్లన । ననిమె నతం డపుడు శం
భు, నాత్మఁ దలఁచుచున్॥ ౯౦ ॥ (గీ) జ్ఞానపూర్ణుండు మఱియు
రా,జశ్రితులను । జూచి పావక కూడమి, చ్చోటనె క్రొచ్చుఁ। డని
వచించెను వారలు , నట్లు సేయఁ । దొడఁగఁ గ్రమ్మఱ నగ్నుల ,.
ప్పుడువలికిరి॥ ౯౧ ॥ (వ) ఈక్షేత్రంబు శంకరప్రియకరంబు భక్తా
భీష్ట ప్రదంబు దీని విడిచి కొంతాక యెడకు నరిగి మన నేరిమింజూపు

టుచితంబు మఱియు నేతత్క్షేత్రంబున కీశాన్యదిశయందు నొకవిశాలస్థ
లంబు గలదు పదునైదు క్రోసుల దవ్వున నుండు నవ్వేడకుం జని మ
హాకుండం బాకందు క్రొచ్చి గట్టి కట్టి యలచేత నాజ్యాదులచేత
నం దనలంబు రెంపొందించి యేమునో నీవ్రను దదగ్నియందుఁ బ్రతినం
బూపు నదీ యని వచించి క్షపణాచార్యు లాండ్రోరులు జ్ఞానపూర్ణుని
నిం బరిహాసంబు సేయుచు నాసంకేతస్థలంబున కేగి కుండంబున నగ్ని
ప్రేల్చి వైదికవారణు రాక నిరీక్షించుచుండి రంత॥ (క) వసిశేశ్వరియును
మంత్రియుఁ। దన శిష్యులుఁ దోడ రాఁగ, దత్స్థలమునకు। జనియెను వైదిక
సింహుఁడు। ఘనయోగిశివాశ్రితజన, కలితుం డగుచుఁ ॥౯౨॥ (క) హాలా
స్యేశ్వరుఁడను ద। ద్భాళుని వెందపిలి పాతఁ, బరమప్రీతిఁ। లీల
స్వరుగిడు క్రేఫును। మాలిమి వెందవులు మొదవు, మాడ్కి నరువడిఁ॥
౯౩ ॥ (క) వారియు వానియు నేరిమి। పేరిమిఁ బాడంగఁ దలఁ
చి, పృథివీపతియుఁ। జేర నరిగె నప్పుడు పరి। వారయుతుండ
యి తదీయ, వసుధాస్థలికిఁ ॥ ౯౪ ॥ (ఉ) ప్రాకటమంత్రతంత్ర
ముల, బ్రౌఢిమ గల్గిన బౌద్ధు లంద ఱు। స్తోకజపార్చితంబులయి,
చొప్పడు మంత్రములం గ్రమంబుగా। వాకొని లావు విర్వియు న,
వత్వము గల్గిన యట్టి మంచి తా। టాకులలోన వ్రాసి యవి, యా
యనలంబునవైచి ర త్తఱిఁ॥ ౯౫ ॥ (గీ) జ్ఞానిసంబంధుఁ డాత్మలో,
శంభు దేవుఁ। దలచి నిజపుస్తకంబునఁ, దనరు పత్ర। సంచయం
బున నొక దాని, సంగ్రహించి। వైచె ననలంబులో నెల్ల, వారు
చూడ॥ ౯౬ ॥ (చ) ఎఱుకువ లేని నగ్నగణ, [illegible] యష్టసహస్ర
పత్రము। ల్బుఱదుఱ నిత్తుపర్ణముల, చొప్పనఁ దోఁదుతఁ గాలి
పోవె రూ। పఱక జలంబునం దిడిన, యట్టులు పావకమధ్యమం
బులో। వరలెను జ్ఞానపూర్ణ గురు, వప్పుఁడు వైచిన యాకు విం

తగన్॥ ౯౭ (శా) ఆయాశ్చర్యము గాంచి యెల్లజన మ, త్యంతం
బు హర్షించి గాం । గేయుండే యని జ్ఞానపూర్ణ విబుధా, గ్రి
యుం బ్రశంసించె భ । క్త్యాయత్తుంబర మేశు శంకరునిఁ దా, నగ్గిం
చెఁ దన్నగ్నులున్ । శ్రీయుక్తుండగు బాలుతోడ ననిరీ , రీతి స్తుత
ర్కుంబుగన్॥ ౯౮ (సీ) పాప్రియంబు గల మహా , పాపివి వహ్నిని
గట్టుమంత్ర మెఱింగి, నట్టి వాఁడ । వేము మన్మథమున, నిరవు కొ
ల్పిన వహ్ని యాఱె నిప్పుడు నృకీ , యంబులైన । పత్రంబులును
భస్మ, పటలమై చనె నట్లు కాదేని యిట్లేల, గలుగు చెపుమ । క
పటాత్ముడవు గెల్వ , గాదు నీకియ్యది క్రిమ్మఱ మనసును ప, త్రమ్ము
లందు॥ (గీ) మంత్రముల వ్రాసి నిప్పుగా , మధ్యమందు । విడిచి
వేయుద మిప్పుడు, విజయ మెవరి । దగునో వారికి నోడిన, యట్టి
వారు । దాసులై పంపు సేయుట, తగును మనకు॥ ౯౯ (వ) అ
నవుడు జ్ఞాన సంబంధుండు వారలం గాంచి పెక్కు కింకరులు గల
వాఁడ వాకుం దద పేక్ష లేదయ్యె శివాజ్ఞం జేసి యేను జయించితి నేని
భస్మ దూషకుల మిమ్ముల దాఁరు నిర్మితశూలంబులపై నెక్కింపఁ గ
లవాడ నన క్షపణులంనఱు విధిచోదితులై యనుమతించి రంత న
తఁడు వేదబాహ్యుల నామ్రేడితతిరస్కరణంబు సేసి నగుచు నయత్నా
లంబుల ననేకంబులఁ జేయింప రాజభృత్యులగు కమ్మర వాండ్రం బం
చెవారును దోడ్తో నష్టసహస్ర శూలంబుల నిర్మించి తెచ్చి చూపఁ జ
కు భయంబు దోఁప నొక్కెడఁ జాలుగ నిలిపి రాసమయంబున ॥
(క) కరుణాలయుఁడై వైదిక । వరుఁడకుటిలమైన సాంఖ్య , వచ
నంబులని । కరణిని బోధించెను దు । శ్చరితులు నాఁ బడినక్ష
పణ , జనులకు మగుడన్॥ ౧౦౦ (క) హితమున హితమ్ము నెఱుఁ
గరు । మతిహీనుల రైతి రిపుడు , మద్వాక్కు వినుండతిశయప్రల

గ్గు మీకగుఁ । బ్రతికెద రిఁక లెస్స నాదు, పంపు సలిపినన్॥౧౦౧॥
(క) శ్రుతు లఖిలశాస్త్రములు లో । నితుల ప్రామాణికంబు, లప
రంబులు దు । ర్గతిసంపాదకములు దు । ర్మతములు బౌద్ధాదు
లవి కర్ణంబు సలుపకన్॥ ౧౦౨ (శా) కానం బ్రాజదువు ల్వచిం
చు పగిదిం, గాపింపు డీమీరు తో । డ్తో నా వాక్యము వీన లందు ని
డి మ్ము, త్యస్థానసంపాదకం । బౌ నిగ్గర్వము మాని ప్రీతి మెయి రు,
ద్రాక్షంబులం బూనియన్ । మేనం దాల్చుఁడు శంకరు న్గొలుపుఁ
డీ, మీకెప్పుడున్ మేలయాన్॥ ౧౦౩ (గీ) పరసారమైన, నిమల ష
డక్షర । మంత్ర మైశ్వర్యంబు, మహాభోగ । మోక్షములను బొం
ద, మొనసి జపించి స । ర్వార్థములఁ జేయుఁ, డభవ పూజ॥
౧౦౪ ॥ (మ) శ్రుతిఁ బ్రఖ్యాతమునైన యాక్రియలు నూ, రుద్మేచ్ఛ
గా నిత్య మీ । రతిభక్తిం బొనరించి ముక్తిఁ బొరయుం, డిష్మన్న
చొభంగిఁ జే । సిత రేని న్నిముఁ జంప కేవిడుతు నే, శీఘ్రింబ కా
దేని తీ । క్ష్ణతచే నొప్పెడి వాఁడి శూలములపై, స్థాపింతు మిమ్మం
దఱన్ ॥ ౧౦౫ ॥ (వ) అనవుడు వేదనిందకులగు క్షపణులు కోపా
వేశంబునఁ గన్నుల నిప్పుకలు సెదర నతని వీక్షించి జ్ఞానపూర్ణుని
శంకరుని షడక్షరమంత్రంబును రుద్రాక్షంబుల సేఁతయుఁ జూపి య
భవకా జ్ఞానహీనా నిన్నంతకు చెంత కనుచుచున్నారము లేలెమ్ము
మంత్రపత్రమ్మునదీరయమ్మున వేసద వని పల్కిన నప్పుడు జ్ఞానసంబం
ధుండు నృపాదులం జూచి వీరు నిర్భాగ్యులు గావున హితవచనం
బాకర్ణింప రైరని వచించెద సుందరపాండ్యుండను ధార్యామాత్ర
ప్రేరితులై సూచీముఖతీక్ష్ణంబులు నతిదృఢంబులు నగు దారుశూలం
బుల భృత్యులచేతను శంభుభక్తులచేతను వేగంబ పుడమిపై గాటంబు
గ నాటించిన వాఁ డయ్యైనంత గుపాంతుండును భగవంతుండును నగు

జ్ఞానపూర్ణుఁడు సుందరేశ్వరుం దలంచుచు నృపాదులతోడను శిష్యు
లతోడను వేగవతీనదీతీరంబున కరిగి॥ (మ) క్షపణాచార్యులు మంత్ర
వేత్తలు జల, స్తంభాదివిద్యావహో । నిపుణు ల్వేగ నదీసమీపగతులై
నీరంబు వేగంబు శాం । తిపడ న్మంత్రము లుచ్చరించి కడు వి, స్తీ
ర్ణంబులై యొప్పు మం । త్రపలాశంబుల నందు వైచి రభిమాన,
వ్యాప్తచేతస్కులై॥ ౧౦౬ ॥ (ఉత్సాహ) అన్నిరస్తపాపి బాలుఁ,
డాత్మపుస్తకంబులో । నున్న పత్ర మొకటి దీసి, యురునదీజలంబు
లోఁ । గ్రన్ననఁ బడవైచె నీపకాననాలయేశ్వరుఁడు । సన్నుతించి
లోకజనని, శఫరనేత్ర వేఁడుచుఁడు॥ ౧౦౭ (గీ) శరకరుని యాజ్ఞ చే
నది, జగము లెల్లఁ । బ్రోవ జలవేగమును పట్టి, పోయెఁ బశ్చి। మాశక
ప్పుడు నరపతి, యాది గలుగు । వార లందఱు గనుఁగొన, వారి కెదుర॥
౧౦౮ ॥ (గీ) వాయుజలవేగమునఁ బ్రోవు, వడసి నగ్న । పత్ర
ములు తూర్పు దెస కేగి, పగుళులు పడి । యంబుధిని జొచ్చె నది
గని, యచటి జనులు । సింహనాదంబు ముదమునఁ, జేసి రపుడు॥
౧౦౯॥(వ)మఱియు నరపాలుండును రాణియుం బ్రగ్గడయుం బలువురు
శంభుభక్తులు నుజ్ఞానపూర్ణుండును దచ్ఛిష్యులు నెల్లరు ముదం బందిరి
నగ్నాచార్యులును దచ్ఛిష్యులును మ్మలింతతోడ శిరంబులు వంచి యావైది
కకుంజరుతోడ నేము పరాజితులమని యొగ్గడించి రత్తఱి నగ్నులపలా
యనంబున కెడ యీక వారి నొక్కని నొక్కని నల్వురేసి రాజభటు
లు ప్రతిరోధించి రంత॥(క)ఆవైదికకుంజరుఁడు దయావిష్టమనస్కుఁ డ
గుచు, నప్పు డొక్కట మొగిన్ । జావం గల క్షపణులతో । నీవిధమున
హితపదంబు, నెఱుగం బలికెన్॥ ౧౧౦ (సీ) పామరులార నా, ప
లుకిప్పుడేనియు వినుఁడ జంబుల పోల్కి, వృధగ మీరు । నసువుల
వీడకుఁ, డాన దక్కఁ ద్వదీయపింఛప్రముఖసర్వ,లాంఛనముల । మాని

పవిత్రభస్మంబు నలందిరుద్రాక్షమాలలు దాల్పఁ, దీక్షణంబ। ధన్యుల
రయ్యెద, రన్యసాంకర్యంబువవులుట వర్ణమాత్రమున నేని॥ (గీ) ద్వి
జులు మీరలు గారు చింతింప వేద। చోదితంబగు గర్మంబు,సారిదిఁజే
యు।నహర్హులరు కారు భస్మాదు,లవిధరింప।నయ్యెదరు గానఁ దెలిపితి,
నమలమతిని॥ ౧౧౧ (క) అనవుడు క్షపణులు పాపవు। మననము గల వా
రలతని, మాటు మనసునం। దునుపక జీవితకాంక్షను। బొనుఁ
గుపడంగాను జ్ఞాన, పూర్ణునితోడన్॥ ౧౧౨ ॥ (వ) ఇట్లనిరి॥
(మత్తకోకిల) మమ్ముఁ గూరిచి భీతి లేకిట, మాట లాడెదవే
ని భ। స్మమున్ సంటుటయుం బొసంగని, మాకుఁ దద్ధృతి నెల్లి
నై। ట్లిమ్మెయి స్మరపాళు ప్రాపున, నీవమంగళవర్తివై। బొమ్మ
గట్టెద వర్భకా యని, భూరికోపముఁ జూపియున్॥ ౧౧౩ ॥ (క)
తార యరిగి నగ్నులు శూ। లారోహణముం బొనర్చి, రావల శై
వు। ల్వారక యెక్కించిరి పెం। వారగు నగ్నులను శూల, వా
రంబు పయిన్॥ ౧౧౪ ॥ (క) వారల శిష్యులు మొదలగు। వారం
దఱు ప్రాణభీతి, వలనం దోడ్తోఁ। దీరుగ లౌకికభస్మము। చేరి
చి తిలకంబు లందుఁ, జిత్రము దోఁపన్॥ ౧౧౫ ॥ (వ) మఱియుం
గొందఱు భస్మంబు లేమిని గోమయంబుచేఁ దిర్యక్పుండ్రంబుం దాల్చి
కారించు భటులకుం బ్రణతు లొనర్చిరి వెండియుం గొందఱు గోమ
యంబు లేమిం గ్రేవులం దమభుజంబు నెక్కించుకొని భస్మకారణంబు
లివి యని వచించుచు నిర్భయులై సంచరించి రట్టి వాండ్ర నెల్ల జ్ఞా
నపూర్ణుం డానతిం జేసి వీడ్కొల్పి లాఁతివారిం గారింపం దద్భటులు
సమకట్టిరి తత్సమయంబున నానా విధోపాయంబులం దదపాయం
బు తలంగం జెక్కుడుమ్మలం బకి పల్వురు క్షపణులు నిజప్రాణసంరక్ష
ణంబు సేసి కొన్న వారైరి మఱియుం గొందఱు శూలపోత వత్తు

త్రై రదనంబులు వెలువరించి యసుపులం బాసి పిశాచంబుల భంగి భీ
కరంబుగ శూలంబుల వ్రేలుచుండిరి ॥ (క) దక్షాయ్యమాదిగాఁ
గల । పక్షికులము ఘోరవములు , బలు దయ్యములుఁగ । భక్షిం
చెను దుర్గంధయు । తక్షపణశరీరమాంస, తతి స్ఫురుపడిగ॥౧౧౬॥
(క) ఎచ్చోట జ్ఞానబంధుఁడు । చిచ్చునఁ బత్రంబు వైచి, చేకొనె జ
యముగ । మెచ్చుగనచ్చోటు పిలఁబడె । సచ్చరితం బగుచు జ్ఞా
న, సంబంధమనాగ॥ ౧౧౭ ॥ (క) జనపాలుఁడు మొదలగు స ।
జ్జనములు దుర్మార్గనసులను,జక్కాడిన యా । ఘనవిబుధు జ్ఞానపూ
ర్ణునిఁ । గొనియాడిరి పలువిధముల, గురు మోదమునఁగ॥ ౧౧౮ ॥
(శా) ధాత్రీశుండతిభక్తితోడ నతుఁడై, తద్రైవ్వదికోత్తంసునీ । ప
త్రిం బాపగనే గ నెట్టు లని సం,ప్రశ్నంబు సేయంగ లో । కత్రా
ణుండగు శంభు నాజ్ఞ నవి ప్ర, ఖ్యాతప్రవాహంబులో । సూత్రంప
ట్టిన యు ట్టె దుర్సనిమెని, చ్చో నెల్లరుం గాంచఁగ॥ ౧౧౯ ॥ (చ)
అనవుడుఁ బాండ్యభూమిపతి, యాదశమం గొని తెమ్ము, దానిఁ గ ।
న్గొనుమతి పుట్టె నాకు బుధ, కుంజర నా విని జ్ఞానపూర్ణుఁడే। నను
పమసుందరేశ్వరుని, యానతి నంది మదీయపత్రముం । గొనియర్థు దెం
చు వాఁడ నని, కూరిమి నేగను బశ్చిమంబుగ॥ ౧౨౦ ॥ (సీ) అ
తఁడు వైచిన పత్ర, మదీ నదికెదురయి యర్ధగవ్యూజనదూర, మరిగి
యందు । మునిఁగి యుసిక్తని జ్ఞాన, పూర్ణుగానంబుల నలరి కన్ను
లఁ బడ, కడఁగి యుండె । జనములతోడ భూ, జానియు శిష్యులతో
డనుజ్ఞానబం,ధుఁడున్ను మంత్రి । పత్రంబు సేరిన, పట్టెఱుంగక యటఁ
జింతించుచుండిర, ట్లంతగురుఁడు॥ (గీ) గొందఱను గోపకులఁగాంచి,
యుందు వింత । మెద్దీ మేని గనుఁగొంటి, రేయనవుడు । నేము
మొదవులఁ బాలింతు, మిచటనెద్ది । వైనఁ గనఁబడ దయ్యె మా,క

నిరి వారు॥ ౧౨౧ ॥ (క) అచ్చెరువు నొంది యాతం । డిచ్చటను
విశేష మొక్కటిఁ, డెసఁగెడి నని తా ౯ నచ్చి మొదలోన భక్తిం । బె
చ్చు పెరిఁగి పాడె శివుని, పేరం గృతులన్॥ ౧౨౨ ॥ (వ) తత్సమ
యంబున వేగవత్యుత్తరతటంబం దున్నతప్రదేశంబందు దవ్వున స్వా
యంభువంబును మాహేశ్వరంబు నగు లింగం బొకం డతనికి సుందరే
శ్వరానుగ్రహంబున నయి దృష్టిగోచరంబై నంతఁ దల్లింగాంతికంబు
నకరిగి ప్రదక్షిణనమస్కారంబు సేసి సన్నిధి నుండె॥ (క) అనుచరులను
గులబంధుని ౯ వనితేశ్వరిఁ గూడి పాండ్య , వసుధాధిపుఁడుం । జని
జ్ఞానపూర్ణుఁ డున్నెడ । కనుసరణను వెలయ నుండె, నాసమయ
మునన్ ॥ ౧౨౩ ॥ (క) తనయంతన జనియించిన । ఘనలింగము
నందు నచటఁ, గ్రాలు పరశివున్ । వినుతించి గేయములచే । మన
మున ధ్యానించె జ్ఞాన , మహితుం డంతన్॥ ౧౨౪ ॥ (ఉత్సాహ)
అతని గానములకు శివుఁడు, హర్ష మంది తోడనే । ధృతభసితము
ఖుఁడయి యెనుబ, దేండ్ల వృద్ధవిప్రుఁడై । శ్రుతివచనముస్వరయుతం
బు , సుష్ఠుగా వచించు చీ ౯ వితము లింగమార్గ నుండి, వెడలి వ
చ్చి నట్టిఁడై॥ ౧౨౫ ॥ (మధ్యాక్కర) పంచాక్షరీ యుతంబుగను ,
బాలు ఫాలమునందు భస్మ । మంచి వత్సా యేను మోద,మొంది
తి నీకోరిక వచి ౯ యించితి• వేని యిప్పుడ,•యిత్తు నావుడు జ్ఞానపూ
ర్ణుఁడుఁ । డెంచి శంభునిఁ గానె యతని, కెలమిఁ బ్రణామంబు సేసి॥
౧౨౬ ॥ (వ) అట్లా వృద్ధబ్రాహ్మణుని, కేలు వట్టి లింగంబు కడం జే
రిచి యగ్గించి నీవు మహాత్ముండవు మజ్జనకుండవు నన్నుం గావు కావు
మని వేఁడి నంత శంకరుం డతని కిట్లనియె॥ (సీ) శేముషీయుతులలో,
శ్రేష్ఠుండ వమలవిద్యాశంభుభక్తులం, దవనిలోన । నీతుల్యుఁ డెవ్వఁ
డు, జ్యోతిర్మయాంగంబుఁ దాలిచి బాలతఁ, దనరినాఁడ । వకెలం

కుఁడవు పూర్ణ, మాన్యతాంశుముఖుండ వలికభస్మంబున, నలరివత్స।
గుహను నట్లు వెలిఁగెదు, కొమరున నావుడు జ్ఞానపూర్ణుఁడు శ్రవోం,
జలుల చేత॥ (గీ) వానివాగమృతము, నాని యామునుసలి । నీశ్వరు
నిఁగ నెఱిఁగి, యిట్టులనియె । నీదు దర్శనమున, నాదుకోరికదీరె ।
నింత కన్న మిన్న, యెద్ది గలదు॥ ౧౨౭ ॥ (క) నాపత్రికసర్వజ్ఞులు।
నీపుత్రుల కనుచితంబు, నిఖిలజ్ఞుఁడవీ । వేపరికింపఁగ నయ్యది । నా
పయి నెనరుంచి యిమ్ము, నాకు మహేశా॥ ౧౨౮ ॥ (చ) నిరత
ము నామనంబునను, నీపదభక్తి వెలుంగ నిమ్ము శం । కర యొడయం
డు పత్రమును, గాంచఁ బ్రియంబున వేఁడుచున్నవాఁ । డరయఁ ద్వ
దీయభక్తి గల, యట్టిఁడు దానిఁ గనంగ నర్హుఁడౌ । ధరనువలం
తియేఁ డొసఁగ, దానిని గైకొన నీవు దక్కఁగ ॥ ౧౨౯ ॥ (క)
అని పల్క భక్తియుక్తులఁ । దనరెడు బాలకుని పలుక, తద్భాసు
రుఁడు । న్విని హర్ష మంది దయ ని । ట్లనియెం జెలు నవ్వు మో
ము, నం దిరవుకొనఁగ॥ ౧౩౦ ॥ (వ) మఱియు నీసుతులు సర్వజ్ఞు
లౌట నాపత్రిక వారి కనర్హం బని వచింతు వెట్లట్ల కుమారాంశం
బ వౌట నీవును సత్యంబుగ సర్వజ్ఞుం డవ వైతివి కొండికవయ్యు వ
లంతివై రిపుల నెల్లనోర్చి వైదికధర్మంబుల సంస్థాపించి శతవత్సరం
బులు జీవించి యతుల సౌఖ్యంబుల భజించి దేహాంతమందు గుహాం
బోరయం గలాఁడ వని వాక్రుచ్చి జ్ఞానపూర్ణుని కాపత్రిక యొసంగి
వీక్కల్పి వృద్ధవేషధరుండగు సుందరేశ్వరుండు చూప ఱెల్లం గనుం
గొనఁ దత్స్వయంభూతలింగమం దంతర్హితుం డయ్యె॥ (మత్త
కోకిల) జ్ఞానపూర్ణుఁడు పెంపు నెం దెడు, సంతసంబునఁ బాం
డ్యభూ । జానివిస్మితుఁ గాంచిపత్రము, నంగి లింగవపుర్ధరుం ।
డైన శంభుఁడువృద్ధవిప్రుని, యాకృతిం జను దెంచి యి । చ్చె నొ

సంగను నాకు నీయది, చూడుమీ యని పల్కఁగ ॥ ౧౩౧ ॥
(క) ఒడయుండు దాని నెల్లం । బొడఁగని పత్రము గ్రహించి, భూ
రిశ్రద్ధం । గడముట్టఁ జదివి హర్షం।బడి ప్రణుతిం జేసి జ్ఞాన, బం
ధు నుతింపెఁ ॥ ౧౩౨ (వ) తదనంతరంబ నృపాలుండు తొల్లి శివ
యోగివలనం దల్లింగంబునఁ దత్స్థలంబును లోనగు వాని మహిమం
బెఱింగియుండి జ్ఞానపూర్ణుఁ డానతియుం బడసి శ్రీపత్రికాపురంబను
నొక్క పోలు నిర్మించి యందు దేవాలయంబు గట్టించి యీశ్వరు
ని కయ్యెడ శ్రీపత్రికేశ్వరుం డను నాహ్వయం బిడి మున్ను శివసి
ద్ధాంతదీక్షితుండై యున్న కతనం బొడమిన నిజమహాపాపంబు సమ
యు పొందె నఖిలాభీష్టసిద్ధిఁ బొందె నతండు శ్రీపత్రికేశ్వరు నర్చిం
చిన వాఁ డయ్యె మఱియును॥ (గీ) కలుషముల దుల్చి ముక్తిని, గాం
చ నెల్ల।జనము నాశివు సేవింపఁ,జనుఁ గృతాది । యుగములందును
బూజించి,రోలి నతని।హరిగరుడశేషులును భువి,నఖిలజనులు ॥౧౩౩॥
(వ) అట్లు ద్వారగోపురంబులతోడ నిర్మితంబైన ప్రాసాదంబందు
నాగమజ్ఞులచే విధ్యుక్తంబుగఁ బొండికను ఘటియించి మహాలింగంబును న
ర్చింపనై వబ్రాహ్మణుల నియోగించి జ్ఞానపూర్ణుం డెల్ల జనులతోఁ బాం
డ్యేశ్వరునితో నిత్యంబు శ్రీపత్రికేశ్వరుం బూజించుచు నొక్కయేఁ డా
పోల వసియించె నంత ॥ (ఉ) అచ్చోటు వాసి భూపతిస, మన్వి
తుఁడై మధురామహాపురిం । జొచ్చి నృపాదిసజ్జనులు, సుస్థిరభక్తి
ని జేయు నట్టి యా । యచ్చపు నర్చలం గొనుచు, నాశుపణాంత
కవైదికోత్తముం । డిచ్చ మెయి న్వసించె నొక, యేఁడచటం బర
మేశుఁ గొల్చుచుఁ ॥ ౧౩౪ (వ) అత్తఱి నానాటి మానుసు లెల్ల
శైవసిద్ధాంతంబు నాశ్రయించి భూతిరుద్రాక్షలం దాల్చి యగ్ని
హోత్రాదుల నేమఱక పంచాక్షరమంత్రంబును మనోవాక్కాయక

మర్గంబుల నొకప్పుడుం బెడఁబాయని వారైరి॥ (సీ) ఇట్లు వైదిక
చంద్రుఁ, డెంతయు ముదమున హాలాస్యమునఁ జేరి, యాహార్గతుల
ను । మడిపి కోర్కుల నెల్ల, నుడుకు శ్రీసాంబుని శంకరుని సమస్త,
సంస్తవముల । వేదార్థగర్భితత, వివిధగేయంబుల నర్పించి తదను
గ్రి, హమ్ము మెయిని । సకలకామంబుల, సంతర్పితుండయి జ్ఞా
నవిజ్ఞానప్రి, శస్తి గాంచి॥ (గీ) యాతఁ డపుడు జీవన్ముక్తి, నంది
కొంత । కాలమునకుఁ గదంబవ, నాలయాజ్ఞ । గైకొని మహేశ్వ
రుం డాది, గలుగుభక్త । వరుల నీడ్కొని మధుర వె, ల్వడి చని
చని॥ ౧౩౫ (వ) అట్లు సంబంధనాయకుండు శివలింగమయంబగు
వేణువనంబుం బ్రవేశించి యందును జైనుల నోడించియు శాసించి
యుసకలశిష్యసంవృతుండై యయ్యెడ షణ్మాసంబులు వసించి వైదికు
లు హర్షింప వైదికస్థాపనంబు సేసి కొండొక తెరువు పట్టి యరిగి
యానైయెడల శివలింగంబుల స్థాపించి యపూర్వదృష్టంబులు నతిచి
త్రంబులు గనుంగొనుచుఁ బ్రభావవంతంబులగుశివక్షేత్రంబుల ననంతం
బుల నీక్షించు తలంపున నుదఙ్ముఖుండై వెలువడి రామేశ్వరంబును వ
ల్మీకేశ్వరంబును త్యాగరాజంబును శ్రోణారణ్యంబును వటారణ్యంబు
నమృతఘటేశ్వరంబును శ్వేతారణ్యేశ్వరంబును లోనగు ననేకక్షేత్రం
బుల సేవించి శ్రీమద్బ్రహ్మపురంబున నెలకొన్న శివపాదాబ్జహృద
యుండను నిజజనకు సన్నిధిం జేరి నమస్కరించి యయ్యెడనే జ్ఞాన
సంబంధుండు నివసించిన వాఁ డయ్యె నంతనిట॥ (శా) జీవన్ముక్తిపు
రంబునందు నిజ, స్త్రీపుత్రపౌత్రాన్వితుం । డైవేడ్కన్మనుచుండి
పాండ్యపతి మీ, నాక్షిప్రియస్వామిచే । జీవన్ముక్తిని గాంచి యా
త్మజు మహీ, క్షిన్మౌళిఁ గావించి తాఁ । గైవల్యంబును బొందె దే
హముతుదం, గాంతాసమేతంబుగన్॥ ౧౩౬ ॥ (వ) తదనంతరంబ

మధురేశ్వర పాండ్యుం డవనిం బాలించుచుండె॥ (క) ఇది సుందరేశ్వ
రుని యు । ర్వ్యాదిమూడవ లీల విన్న, వారికి శివస । త్పదభక్తిభుక్తి
ముక్తులు।కొదువ యొకింతయును లేక, కూడు నిజముగన్।౧౩౭॥

—(✻) ఇరువదినాల్గవలీల. (✻)—

(సీ) ఏలీలచే సుంద, రేశుండు కూపంబు హరలింగమును
శమీ, తరువు మూఁటి ॥ సాక్షుల రావించి, సంప్రీతి నూరవ్యతస్వీకేఁ
జేసెను, దాని వినుఁడు । కదలి తీరమ్మునఁ, గావేరి పుష్పక మనఁ
బడు చోళము, నందు నొక్క । వైశ్యవర్యుఁడు భాగ్య, వంతుఁడు
కమనీయకాంతతో నానాఁట, గ్రాలుచుండె॥ (గీ) దనయ సంపద
యొక్కండు, దక్క వాని ॥ కెల్ల కలుములు గడు నూత, నేందుక
ళల । కరణిదినదినమును బెంపు, గాంచె వైశ్య । వరుఁడు పిమ్మట
బిడ్డల, వాంఛఁదవిలి॥ ౧౩౮ ॥ (సీ) దానము హోమంబుఁ, దప
ము నాదిగఁ జేసి పన్నగకన్యరూ, పమునఁ జెలఁగు । కన్నె నొ
క్కతెఁ బెద్ద, గాలంబునకుఁ గాంచె నాకోమటికి మేన, యల్లుఁడొ
కఁడు । ధనమానవంతుల, తలకట్టు మధురలో నివసించి యశమును,
నెఱపుచుండు । వానికిఁ దనకూఁతు, నీనెంచి పానిశ్చయించి ప్రీతుం
డయి, యిట్లువాఁడు॥ (గీ) పెక్కులేఁడులు సుఖముండి, పెత్తనము
న । నర్యుఁ డొడలిని బెడఁబాసి, యరిగె దివికి । నతని సతియును
దోడ్తోన, యగ్నిఁ జొచ్చి । సహగతిం బొనరించెను, సంతసము
న॥ ౧౩౯ ॥ (మ) తరువాత స్సకళత్రవైశ్యపతికిన్, దాయాదు
లుద్యుక్తులై ॥ పరలోకక్రియ లెల్లదీర్చి మధురా, భాస్వత్పురీవా
సిౖమై । కర మొప్పారెడు భాగినేయునికి చే, గన్య త్రికన్యాసి
పం । చిరి వాఁడు న్గొని యున్న యట్టుల పరిం, చెన్ దానిని బ్భంగి
గన్॥ ౧౪౦ (గీ) వైశ్యవంశజమాత్తిక, వరగుణాఢ్య । మంచిగొ

నములు గల నీవు, మాతులుండు । దైవకృత్య మెఱుంగక, తనయు
బొంటె । సువిదతోఁ బెక్కు వ్రతముల, నోలిఁ జేసె॥ ౧౪౧ (చ)
కొమరుఁడు దానఁ బుట్టమి న, కుంఠితభక్తిఁ దపంబు సేఁతచే ।ను
మకు సమానమై వెలయు, నొక్క సుతం గని నాఁటఁగోలె నా ।
కొమరితె నెల్లద్రవ్యములఁ, గూరిమి నీకు నొసంగ నాతఁడు । ద్య
మమునఁ బల్కుచుండు సత, తంబును మమ్ము నుగూర్చి యిమ్మెయిన్॥
౧౪౨ ॥ (గీ) అతఁడు నీమేన మామ వృ, ద్ధయి దివికిని । జనియె
దత్సతియును వాని, ననుగమించెఁ । గాన నిచ్చోట్ల కరుదెంచి, వా
ని సుతను । నిఖిలధనములఁ గొని పొమ్ము, నీవు వేగ॥ ౧౪౩ ॥ (వ)
అని చదివి యున్న యుదంతం బెల్ల నెఱింగి యాభాగినేయుండై దా
ఱుగురు మానుసులతోడం జోళదేశంబుం గూర్చి వెల్వడి కతిపయదినం
బులకుం గడలి గట్టున నున్నట్టి పీటం జేరి విందులం గనుంగొని వారి
సన్మానం బంది మాతులు నికేతనంబునందు నికిం జేసె॥ (క) చుట్టలు
నుడివెడు నుడులం । బట్టి యతఁడు మేనమామ, పంచత్వముమైఁ ।బు
ట్టిన యమ్మలమడఁగం గొట్టి సుఖంబుండె నచటఁ, గొన్నిదినంబుల్॥
౧౪౪ ॥ (గీ) ఇచటఁ బెండ్లాడు మని బంధు, లెల్లఁ బల్కు । చుం
డ మధురను మావార, లున్నవార । లచ్చొటికి వేగి విద్యుక్త,
మైన యట్లు । పెండ్లి యయ్యెద నని వాఁడు, పేర్మి నొడివి॥ ౧౪౫॥
(క) మొదవులు దాసీజనమున్ । మొదలుగఁ గల వాని నెల్ల, ముం
దు మధుర కిం । బొదవంగఁ జుట్టములతో ।సదమలమతి యతఁడు ప
నిచె, సంభ్రమముల్లాసరా॥ ౧౪౬ ॥ (క) కనకంబు మణులు లోనగు।
ఘనవస్తుచయంబు మఱియుఁ, గన్యామణికై । కొని యాపురైన
కొందఱు । జనులం దోడ్కొనివిశుండు, చనియె మధురకున్॥ ౧౪౭॥
(వ) అంత మార్గమధ్యంబున వైశ్యవర్యుం జూచి కన్నియ యిట్లు

నిమో॥ (చ) వడి నడువంగ నోపుదునె, వల్లభ నన్నెడ వాయ క
ల్లన । న్నడచుట నీకుఁ గార్యమని, నమ్రతఁ గన్నె వచించి తోడ
వ । చ్చెడు నిజబంధుకోటులను, జెచ్చెర ముందుఁ జనంగఁ బంచి
యు । య్యెడఁ బతితోడఁ బ్రత్యహము, నేగ నొకామడ దూర మల్ల
నన్॥ ౧౪౮ ॥ (వ) ఇట్లు చనుచుండఁ దెరువునడుమ సీసపురంబను
శివక్షేత్రంబునందు మితజనంబుతోడ వారిరువురు వసియించి రయ్యెడ
వైశ్యుండు శివాలయంబున కరిగి యందు సర్వదేవమయంబగు శ
మీవృక్షంబు బొకండును సమస్తతీర్థమయంబగు కూపంబు బొకండుం
గలదు కావునఁ దత్కూపమందు మజ్జనం బాడి విష్ణుప్రముఖనిఖిల
దేవతార్చితంబగు శంభులింగంబుం బూజించి శమీవృక్ష మూల
మందున్న తక్షకాదినాగంబుల కెరఁగి యితండు వరవుల్లచే భక్ష్యా
దిపంచ పదార్థములు వండించి కన్యకుఁ దత్పరిజనంబునకు భుజి
యింపం బెట్టి తాను నిజననంబు నారగించి తెమ్మెరపైఁ దమకమ్ము
నఁ గడపపయిం దల నిడి యత్తమిల్లిన వాఁడయ్యె॥ (క) ఆ
వైశ్యకన్య స్వీయజ । నావళితో మండపంబు, నందుఁ బరుండెన్ ।
దైవోపహతిని దన్నిశ । నావిట్కాంతుండు నీల్గె, నహిదష్టుండై ॥
౧౪౯ ॥ (మ) గతజీవుం గమనీయదేహు నతనిం, గన్యాపరీవారము।
ప్రతిమానప్రభుఁ గాంచి యెంతయును నా, క్రందించె దుర్దుఃఖమ।
గ్నత వక్త్రంబులు మూర్ధవత్సతలము, ల్గాఢంబుగా మోఁది కోం।
చతిసిస్రస్తశిరోజబంధ మగుచున్, హాహాకృతిం జేయుచున్॥ ౧౫౦ ॥
(శా) ఆకన్యామణి దూర మేగికడు దుః, ఖాక్రాంతయై స్వాములా।
రా కారుణ్యముతోడ నాప్రియునికిం, బ్రాణంబు లిప్పింపుఁడీ । నాకె
వ్వారలు దిక్కు సత్కులభవ, న్నాతల్లియుం దండ్రియున్ । నాక
ప్రాప్తిని గన్న వారలు మహా, నాగంబులారా యనున్॥ ౧౫౧ ॥

(వ) ఇట్లు నడికి రేయి నాకన్నియ వాపోవుచుండఁ దీర్థయాత్రాపరుండయి హాలాస్యప్రముఖశివక్షేత్రంబుల సేవించుచు దైవవశంబున నచ్చటి కరుదెంచి శంకరుని దర్శించి బ్రహ్మపురికిం జనువాఁడైయున్న జ్ఞానపూర్ణుండు సర్వజ్ఞుండు దద్దీనాలాపంబు లాలించి యచ్చెరువడి యారోదనంబునకుం గతం బేమని యారసి యంతేవాసివలనం దెలిసి కరుణాపూర్ణహృదయుండై యతండు కన్యాశోకంబడంపం దొడంగి తోడ్తో గతప్రాణుండగు వైశ్యు కడకుం జని కన్నియ కభయంబొసంగుచు సాంబుని సుధాదర్శి దేవునిఁగా ధ్యానించి నీలకంఠ పంచాక్షరమృత్యుంజయమంత్రంబుల జపించుచు నభిమంత్రితభస్మంబు వైశ్యునిం నోర వైచి గుహామయుండు జ్ఞానసంబంధుం డమృతదృష్టి మెఱుంగనుంగొనియె ॥ (క) ఆతఁడిన మోఘమంత్రవు । చాతురి వైశ్యుండు ప్రాణ, సంయుతుఁడై హ । పాతిశయంబున వెలయుచు। నాతఁడు లేచెను సుషుప్తి యంతమున బలెన్॥ ౧౫౨ ॥ (చ) అసువులొసంగి నాతనిజ, నావళి మెల్ల నుతించి కన్నెతో । నసదృశ పాద కంజముల, కాదృతి సాఁగిలి మ్రొక్కె నట్లు సం । తసమునఁ గన్యకాపరిజ, నంబులు క్రమ్మఱ జీవయుక్తుఁడై । మెసఁగెడు వైశ్యునకు గది, యిరిచిరి కన్నుల నీరు నించుచున్॥ ౧౫౩ ॥ (క) ఊరుజకులీన యగుటం । బ్రా రాకయ యుండె నతనిఁ, దాఁకుట కచ్చో। వారలు గని తద్వంశా । గారమునకు వెఱఁగు పడిరి, జనములు మిగులన్ ॥ ౧౫౪ ॥ (క) తన వలన జీవితంబును । గనిన యాతని వైశ్యవర్యుఁ, గాంచి మెఱుకయు । న్నెనరుం గల వైదికవిభుఁ । డను నీచందముగ నప్పు, డది మెట్టులనన్॥ ౧౫౫ ॥ (సీ) వైశ్యకుంజర నాదు, వచనంబు విను తండ్రి సిరి గల వారిలో, వరుఁడ వీవు । భాగ్యవంతునికిని, భాగినేయుఁడవు శుభాశుభకర్మంబు, లందు మేన।

మామకాతురిచేత, మఱి ముట్ట నహాండడ వైతి వింకను సూరి,కరు
గ నేల । కాన నిచ్చటనె య, క్కన్యను జేపట్టు గురుని వాక్యమున
చ్చి, గురుతరమతి॥ (గీ) నగిన నతఁ డనె నాబంధు, జన్మము లిచట ।
సాక్షు లెవ్వరు లేరది, సల్ప నాకుఁ । బొసఁగు నెట్టులఁ టంచు
ను, బోలఁ బల్కు । వైశ్యవరుతోడ జ్ఞానసం, బంధుఁ డనియె ॥
౧౫౬॥ (సీ) ఆకన్నె జనియించి, నంతనె తల్లియుఁ దండ్రియు వా
ర్ధనో, ద్వయముచేతఁ । దొల్లి నీకొసఁగిన, దెల్ల బందుగులును నెఱిఁ
గి యున్నార వ్వ్యేడనుగూప । శంభుశమీవృక్ష, సాక్షులు వెలసె
డు సర్వజ్ఞుఁడును సర్వ, సాక్షియు నగు । సోమసుందరుఁడు ప్రణూ
మకమఠవు నందు సాక్షియై యుండుట, సత్యమయ్యె॥ (గీ) నేని
యీసాక్షులును మధు, రా నగరికి । వచ్చి పలుకంగఁ గలరు నా,
వచన మిపుడు । మీఱఁ జన దీవు తక్క, మేల కలుగుఁ । గన్నియ
యు శీలవతి యని, ఖ్యాతిగాంచు॥ ౧౫౭ ॥ (మ) శివసాన్నిధ్యము
చేత నిచ్చోటు ప్రశ, స్తిం గాంచె లగ్నంబు మే । లవృటం గాలము
ను త్తమోత్తమము గా, నయ్యోన్మహీమండలి । న్వివరింపంగను దేశ
కాలములలో, వేడ్కకై శుభంబైన క । ర్మువులం జేసిన వారు
పొందఁ గలరా, రోగ్యాదిసంపత్తులక్॥ ౧౫౮ ॥ (వ) అని జ్ఞానసం
బంధుండు వచించుడు నట్లా వైశ్యుండు సీసపురేశ్వర సన్నిధియందు సక
లసజ్జనులు పరికించుచుండ వేదోక్తమార్గంబునం దత్కన్యాపాణిగ్ర
హణంబు మసలక యొనర్చి యయ్యాది తుదముట్టం జేసిన వైదికకుంజ
రునికి భార్యాయుతుండై మ్రొక్కి తదాశీర్వచనంబుల నలరి యతండు
దాసదాసీగణంబులతోడను సతీయుక్తుండయి వెల్వడి మెల్ల మెల్లన న
డచుచు నెడనెడ నిలుచుచు మధురాపురిం జేరి యనంతరంబ॥ (ఉ) అ
చ్చట నున్న బంధువుల, కాత్మవివాహపు కమ్మ వెల్ల వా । క్రుచ్చె

ను వారు హర్షమునకుం గుదురైన మనంబుతోఁ దను । న్మెచ్చుచు
నుల్లసిల్లిరి యు, మేయముదంబున వైశ్యుఁ డాపురి । న్నిగ్భలుఁ గ్రా
లుచుండె సిరి, నెక్కొని సద్గుణాఢ్యయైన భార్యతోఁ॥ ౧౫౯॥ (మధ్యా
క్కర) మాతులు నెల్ల ధనముల, మఱియుఁ దన ధనంబు పెంపుచే
త ధనాధిపుఁ బోలి, చెన్నారు నావైశ్యవర్యుఁ । డాతఁడు కొంతకా
లమున, కమలగుణాన్వితుఁ బుత్రుఁ । బ్రీతిఁ గనె నవిదలందుఁ, బేరు
గనిన భార్యవలన॥ ౧౬౦ ॥ (వ) ఆవైశ్య వర్యునికి నొక్క భార్య
దుర్గుణవంతురాలు తొల్లియు కలదు దానికిం గొందఱు దుష్టులగు పు
త్రులు జనించిరి కొండొక దినంబున జ్యేష్ఠభార్యాకుమారులు కనిష్ఠభా
ర్యాకుమారులతోఁ జెలి లాడుచు నిసుము చల్లుచు నుండి మాతృలా
లితులై యాసద్బాలుం దద్దయుం గనలి మోఁదిన వారై తోడ్తోఁ ద
మజనని కుఱంగటకుం బాఱిరి॥ (క) పిమ్మటఁ గనీయసీసుతుఁ।దమ్మక
డకు నేడ్చు చరిగి,యన్నలు తమ్ముం । గ్రమ్మికొని మోదుటను సాం।
గమ్ముగ వచియించె నామె, గటకటపడఁగన్॥ ౧౬౧ ॥ (గీ) అప్పు
డావెలంది, యతిరుష్టయై నిన్నుఁ । గొట్టి నట్టి వారు గూలుదు రని।
తిట్టె నావచనము, గట్టిడి పెద్దది । యాలకించి సవతి, కని యె నిట్లు॥
౧౬౨ ॥ (చ) ఎవతెవె నీవు నీదు కొల , మెయ్యది యెవ్వని కుద్భ
వించితే । యెవఁడెఱుఁగు న్నినుం దయితుఁ, డిష్టముమై గొని తెచ్చెఁ
గాక నా । ధవుఁ డనలంబు సాక్షిగను, ద్వత్కరపీడనముం బొనర్చె
నే। యవిధిహితంబుగాను వెల, యాలివలెం జనుదెంచి తెక్కటిన్॥
౧౬౩ ॥ (గీ) సాక్షు లెవ్వరు నీపెండ్లి సమయమందుఁ । జెప్పు
మ యుండినచో నోసి , చెంత యిల్లు । నెల్ల ధనములు నాయవి ,
యీవు దాసి।వరయ నొకఁ డంటు యోగ్యత యరుదు నీకు॥ ౧౬౪ ॥
(వ) ఇట్టి లుండియు నాబొట్టెల నెట్టు దిట్టెదవు న్నావల్లభుని మా

కులసుతవై శాస్త్రోక్తమార్గంబున నాతని పాణిగృహీత వేని వేగంబ సాక్షులం దోతెమ్ము నావుడుం గనీయసిలజ్జావనతకంధరయై మెల్ల మెల్లన సపత్నితో నిట్లనియె॥ (సీ) సకలపాపంబులం, జదువు సీసపురంబు నందసువుల నిల్పి, నట్టిదైన। జ్ఞానసంబంధుని, సన్నిధి విధ్యుక్త భంగి వల్లభుండు చే, పట్టెనన్ను। సర్వనిర్జరరూప, శమియును గంగాద్యఖిలతీర్థరూపమై, వెలయుచున్న। కూపంబు లింగస్వ, రూపంబుతో నన్న సుందరేశుండును, నందు సాక్షు॥ (గీ) లున్న వారల్లు నాకింత, కన్న లాంతి। పలుక నీతోడం జనదు నీ, పరిణయంబు కన్న వారలు లేరని, కట్టిడివయి। యంటి వేఱుం గును నాపతి, యా యదెల్ల॥ ౧౬౫ ॥ (వ) ఇదియునుం గాక సుబ్రహ్మణ్యాంశసంభూతుండు క్షపణశిక్షకుండు నై దికవారణుండుషోడశసహస్రశిష్యపరివృతుండై దండ నుండి తచ్ఛుభకర్మం బెల్ల నడిపె నావుడుం గ్రమ్మఱ జ్యాయసి యిట్లు వచించె॥ (ఉ) దూరగమైన సాక్ష్యమునం, దోంచదు నాకుం బ్రమాణ మెమ్మెయిన్। వారలువచ్చి యిచ్చోటను, వైశ్యుల సమ్ముఖమందుం బల్కనే। వారును సమ్మతించెదరు, స్వచ్ఛవు గానయి నాంటంగోలెం జె। న్నారెద వీవు సాధ్వి యని, యందఱునిన్ గొని యాడుచుండంగన్॥ ౧౬౬ ॥ (గీ) శంభులింగశమీమహీ, జాతములను। దీర్ఘికయు మూడు నిట కేగు, దేరవేని। వేశ్య షడువున నాపతి, వెంటం బడుచు। వచ్చి తోసి నిజముగ జను, ల్వాకొనెదరు॥ ౧౬౭ (వ) అని చుట్టంబులలోన నెల్లి దముగా, నాఁడాఁగ వాక్రుచ్చెదున్। విని నహాసినయై ద్వితీయసతి ని, ర్వేదంబుమైం దాను భో। జనము న్నిద్రయు మాని వత్సరము నో, జందన్నిశం బుచ్చెనే। మన కన్నట్టి స్వకీయనాయకునితో, నత్యంతదుఃఖార్తయై॥ ౧౬౮ ॥ (సీ) మఱునాం

డు తత్స, తిరుఁబాట లేచి తాఁ బతిపదాబ్జములకుఁ, బ్రణతి సేసి । శంభుని కరుణమై, సాత్త్వుల గావింతు మనకును మన యభిం, జనము నకును । శశ్వద్యశోరమ, సంఘటిల్లుత ధవు నానతిఁ బొరసి కా, ర్యముల నెల్ల । సతి సేయు నది గాన, శంకరాలయమున కేగఁ గా రమణ నా, కిమ్మనుజ్ఞ॥ (గీ) యని సవినయంబుగా, వేఁడు న తివఁ గాంచి । వందురుచు మేల యని పల్కె, వైశ్యుఁడవల । నా యమ కుమారుతోడ హే, మాంబుజినికి । నరిగి స్నానంబు సేసి మీ, నాక్షి కెలఁగి॥ ౧౬౯ ॥ (క) సుందరనాథుని కావల । వందనము లొనర్చి వైశ్య, వనిత వగచుచీ । చందముగ వేఁడె భక్తుల।యందు నెనరుగల్గు చిత్స, దానందమగుచుఁ॥ ౧౭౦ (శా) కారుణ్యోదధి పార్వతీదయితభ, క్తత్రాణదక్షా కదం । బారణ్యాలయ సర్వసాక్షీ ఘనలిం, గాకార మన్నాథ లో । కారాధ్యా సకలేష్ట దాయక త్వదీ, యానుగ్రహప్రాప్తినిం । డారన్నాకుఁ బతివ్రతాత్వ మెదను, న్నశ్లేనిన స్గావుమీ॥ ౧౭౧ ॥ (వ) దేవా నావిన్నపం బవధరింపుము జ్ఞానపూర్ణుఁడు సిక్కంబుగ నీభక్తుండవ్యే నేని సీస గ్రామమందుఁ బరిణయంబు తటి నున్న శంభురూపశమీవృక్షంబు లని మెడు సాక్షులు గ్రచ్చఱ నిచ్చోటికిఁ జనుదెంతురు గాక యెల్లెడల వరదుండ వైన స్వామీ నాకీమెడం బ్రత్యక్షంబు గమ్ము తత్సాక్షిత్రయంబు రాని నాఁడు కాయంబుం బాయుదు నని యాపతివ్రత ప్రార్థించుడు శంకరుం డాయమ నానయును మ్మలమ్ము నెఱింగి తనకు జ్ఞానసంబధునికి భేదంబు లేమియు నతని వలనం దత్పరిణయంబు సేఁతయుం గారణంబుగా నక్కన్నియకుం బ్రత్యక్షం బయ్యె॥ (సీ) సిద్ధరూపముతోడ, శివుఁడు స్వయంభూతలింగము వెలువడి, యంగ నఁ గృప । నీక్షించి యభయంబు, నిచ్చి వ ట్ట్సంభవిభాసితంబగుమం

ట, పంఘుఁ జొచ్చి । సాక్షిత్రయంబును , స్మరియించి యాత్మీయ
లింగైశదిశయందు , లీల మెయిని । వానినిజూపె నా, వామకు న
ప్పుడు నీసపురము నుండి, చేరవచ్చి॥ (గీ) నట్టిసాక్షులఁ గనుఁగొని,
యామెతోడి । వారు శివుఁ గొల్వవచ్చిన,వారునెల్ల । జనులు విస్మ
యపడి శంభు,సదయహృదయు । నాపతివ్రత నగ్గించి, రగ్గలముగ॥
౧౭౨ ॥ (క) కట్టడిని బెద్దదాని । నెట్టన ధిక్కరణమునకు, నెల
వానరిచిర । పుట్టునఁ బతియును జ్ఞాతులుఁ జుట్టలు నున్నట్టి వా
రుఁ, జులకన్ వలుచుచుఁగ॥ ౧౭౩ ॥ (క) అదృతిం బ్రజఁ గనుచు
శమీ । పాదపమున్మాలమున నున్న, పన్నగమును శే । పాదులు వ
డిఁ బఱతెంచె న । మాద్యమున సుందరేశు,వానతివలనన్॥ ౧౭౪॥
(శా) ఆవైశ్యాంగన సుందరేశ్వరకృపా, పాంగంబుచే మించి యి।
ష్టావాప్తిం గని కీర్తిసంపదల తా , వైకాంతిఁ బెంపొంది యా ।
త్మావాసంబున సౌఖ్య మందె శివభ, క్తాగ్రేయుఁడౌ భర్తతో । భూ
విఖ్యాతగుణప్రరోహములచేఁ, బొల్పొందు సత్పుత్రులతోన్॥ ౧౭౫ ॥
(గీ) జ్ఞానపూర్ణు కృపను , సాధ్వియై వెలసెడు । నాద్వితీయభా
ర్య, యంతమందు । భర్తతోడ నభవ , పదమందె నవ్వది । నా
లుగవ యుమేశ, లీల యిదియు॥ ౧౭౬ ॥ (శా) దీనిం గూరిమితో
డ విన్నతఁ డఘు , స్థేయత్వముం గూల్చి యి । చ్ఛో సిష్టార్థము
లెల్లఁ గాంచి కడు నా , త్యుక్యంబు మీఱంగఁ ద । న్మీనాక్షీపతి భ
క్తిసుస్థిరత రా, జింపం గజన్మావళీ । హీనుండై తుదఁ బొందునిశ్చ
లముగా , నీశానసాయుజ్యముల్॥ ౧౭౭ (వ) అని యిట్లు కుంభ
సంభవుండు వసిష్ఠాదిమునీశ్వరులకుం జెప్పిన యట్లు కైలాసాద్రి నెల
కొన్న శివతీర్థతీరమందు సూతుండు శతానందాదిసంయమీంద్రుల
కెఱింగించి మఱియు నిట్లనియె నమ్మెయి హాలాస్యనాథుని చతుష్షష్టి

లీలల ననుక్రమంబుగ నాకర్ణించి ముక్తిమంటపమందు వసిష్ఠాదు లానంద భరితాత్ములు జీవన్ముక్తులునై యగస్త్యునిం గురుంగాదలంచి భార్యాన్వితు నతని గంధపుష్పాదుల నర్చించుచుఁ గుంభసంభవుండు ననుగ్రహించి వారలను మఱియు నన్యశ్రోతలం గృపాదృష్టిం గాంచి యాశీర్వదించి యభీష్టంబు లొసంగి హాలాస్యనిలయుని సమస్తజగదాధారుని లింగమూర్తిధరుని సోమసుందరుని నిజనిశ్చలచిత్తంబున భావించి తన్మయుండై శివానందం బనుభవించి కొంతవడికి బహిర్ముఖుం డగుడు వసిష్ఠాదు లతనిం గాంచి స్వామీ మూకు గురుండవు నీవ గాశీమహాక్షేత్రమందు మాకుం జిత్తశుద్ధి గలుగుటం జేసి జీవన్ముక్తిపురీశ్వరకథామృతంబుం గ్రోలించితి వేమును సంతుష్టుల మైతిమి తోడ్తోఁ దత్పురిం జూడ వేఁడుచున్నారము కరుణించి దానిం జూడవేయని ప్రార్థించి నంత సంతసంబున మెచ్చుకొని కుంభసంభవుండపర దివసంబున మేల్కాంచి కాల్యకరణీయంబులు మణికర్ణికయందుని ర్వర్తించి విశ్వనాథుం బ్రణమిల్లి విశాలాక్షికిఁ ఢుండి వినాయకునికి దండపాణికి నెఱంగి పురం బెల్లం గాంచి ప్రదక్షిణంబు సేసి శిష్యులను సకలమునీంద్రులను బతివ్రతారత్నంబగు లోపాముద్రం గూడికొని తపోవిమానంబు నారోహించి హాలాస్యంబుగుఱిచిన వ్యోమమార్గంబున వెల్వడి రెః॥ (క) స్వతపఃకల్పితముల నా । తతరుచిరవిమానములను, దారె క్కిదివిఁ । ద్రుతగతివసిష్ఠముఖమును । లతని నను సరించి రప్పు, డాత్మ నలరుచుఁ॥ ౧౭౮ ॥ (చ) కలశభవుం డనేకముని, కాంతులతో నుడువార యుక్తుఁడై । వెలఁగెడు పూర్ణచంద్రముని, వీఁక వెలింగెను దద్విమానముఁ । సలలితవాలఖిల్యగణ, సంయుతభానునభోగయాన మ । న్తలఁపును జేయుచుండె శివ, తత్పరమానసులార యత్తఱిఁ ॥ ౧౭౯ (సీ) ఫలితపుణ్య, పాదప

ములను, గంగాప్రభృతుల వాపి, కలను మఱియు । శివసమధిష్ఠిత, శ్రీ
శైలముఖమహీధరముల సాలగో, పురవితతుల । రాజిల్లు శివుని క్షే,
త్రములఁ గాంచ్యాదులఁ బెక్కులఁ గనుఁగొని, ప్రీతితోడ । వానిమా
హాత్మ్యంబుఁ వారికిఁ దెలుపుచుఁ జనిచని యాకుంభ, సంభవుండు ॥
(గీ) చక్రవాళగిరికి, సమమైన హాలాస్య । సాల మవుడు గాంచి, స
త్వరముగ । మునులతో విమాన, మును డిగ్గి దానికి । శివు విమా
నమునకుఁ, జే మొగిడ్చి॥ ౧౮౦ ॥ (గీ) అట్లు మధురఁ జేరి, యఖిలా
ర్థములనిచ్చు । వేగవతిని మునిఁగి, విమలభక్తి । దర్పణంబు సేసెఁ,
దగను దేవాద్యుల । కంత వార లంద, ఱట్టె కదలి॥ ౧౮౧ ॥ (మ)
మఱియు శ్రీమదుత్తరహాలాస్యలింగంబును సేవించి సప్తసాగరతీర్థ
మందును శివతీర్థమందును స్నాతులై తర్పణం బొనర్చి శివతీర్థమ్ము
నకు సప్తదిక్కులయందుఁ దీర్థంబుల స్వస్వనామయుతంబుగ నిర్మిం
చి ప్రదక్షిణనమస్కారంబులు సేసి దేవాదుల సంతర్పించి బ్రాహ్మణు
ల దానాదుల నలరించి పిదప హేమపద్మాకరంబున కరిగి సమంత్రం
బుగ మజ్జనం బాడి యఖిలాంగంబుల భస్మత్రిపుండ్రంబులును మూర్ధం
బునఁ గంధరంబునఁ బాహువుల రుద్రాక్షమాలికలం దాల్చియు సిద్ధి
వినాయకాదుల కోలింగేలు మోడిచియు మీనాక్షీదేవిని దర్శించి నిశ్చ
లభక్తియు నణిమాద్యష్టైశ్వర్యంబులు నాయంబవలనం బడసియును నా
వలన సుందరేశాలయంబును వలగొనియు వృషభాగ్రమందుఁ బ్రణమి
ల్లియు ద్వారపాలకాదులకుం జేమోడ్చియు సోమసుందరలింగంబుం
గాంచి భక్తిపరవశులై మునిపుంగవులు సాష్టాంగప్రణామంబు లాచ
రించియు వినుతించియు షోడశోపచారంబుల నర్చించి పూజాసమా
ప్తి నొనర్చి సర్వతీర్థాశ్రయంబున హాలాస్యలింగంబుం గాంచి ప్రణ
వసహితపంచాక్షరిని హరశబ్దపూర్వకంబుగాఁ బఠించుచు ధ్యానించు

చుండి రమ్యోడ॥ (క) ఆమూనుబు పూజాదుల । కామోదకుమిగు
లఁ జెం డి, యక్షగతుం డై । శ్రీ మించె శంకరుండు సు । ధామయు
లింగమున నుండి, తత్సమయమునన్॥ ౧౮౨ ॥ (సీ) సూర్యకోటిప్ర
కా, శుఁడు వరదాభయాంకములఁబరశువు మృ, గమును గల్గు । హ
స్తాబ్జముల నొప్పు నంగంబు గల వాఁడు సచ్చిత్సుఖాత్ముండు, శంక
రుండు । మీనాక్షితోఁ గూడి, తా నెద్దు పైనెక్కి దర్శన మిచ్చి
యూ, తపసులకును । వరదుండ నైతి మీ, వాంఛలు దెలుపుఁడు
నావుడు వార లా, నందబాష్ప॥ (గీ) పూరితాత్ము లౌచుఁ, బొగఁ
డఁ బొగడ్తకు । సంతసిల్లి శివుఁడు, సదయమతిని । భుక్తి యిచట
మీకు, ముక్తియిచ్చటఁ గల్గు । నెల్లరకు హితంబు, నేఁదెలిపెద ॥
౧౮౩ ॥ (మ) వసుధ న్భాసిలు శంభుదేశముల జీ,వన్ముక్తి నామ
త్పురం । బసమం బర్థసమన్వితాహ్వయము ప్ర, ఖ్యాతం బిహం బం
దె తా । పసశార్దూలములార భోగమును గై, వల్యంబుఁ బ్రాపిం
పఁ గో । రు సదాత్మ ల్వసియింతు రందఱును నా,రూఢంబుగా ని
ష్పరిన్॥ ౧౮౪ ॥ (గీ) జంగమస్థావరంబులు, సకలపాప । కర్మ
కారులు హాలాస్య,కమునఁ జేరి । కలుషములఁ బాసి మనుచు ని,క్క
ముగ నందు । ముక్తి గనియెద రోముని, ముఖ్యులార॥ ౧౮౫ ॥ (సీ)
కాశ్యాదులందును, గాయాంతమున ముక్తి పొరయు జీవన్ముక్తి, పుర
మునందుఁ । గల వారు బ్రతికియుఁ, గాంతురు మీరలు నట్టు లిత్త
తిముక్తి, నందినారు । మత్తుల్యుఁడె యగస్త్య, మానితత్పత్ని మద్వ
నితాసమానయూ, వా రిరువుర । దయకుఁ బాత్రుండగు, ధన్యుండు
సంసారదుఃఖంబు లెల్లను, దొలఁచి వెలయు॥ (గీ) సకలశాస్త్ర
ములం దను, ష్ఠానమందు । నిపుణుఁడగు కుంభసంభవు, నెనరువడ
సి । యతని సర్వజ్ఞత మయిఁ గృ,తార్థు లగుదు । రెల్ల మానవు

లోత్పాప, సేంద్రులార॥ ౧౮౬ ॥ (వ) అని॥ (శా) ఈరీతి న్నగు
ణామయ్యుండు శఫరా , క్షీశుండు నాక్రుచ్చియుం । పారం గుం
భజుఁ గేల నంటు చమల , స్వాలితా మదీయాంఘ్రిసే । వార క్తింగ
డు మిన్న వీవగుదు వీ, వాదంయనుశ్రేణిలో । నారూఢాఖిలవాంఛి
తార్థములకై, హాలాస్యమం దుండుమా॥ ౧౮౭ ॥ (వ) మఱియు
నాదిక్షేత్రంబును మత్స్యరూపంబును బరమశక్తిమయంబును నృత్తభూ
తలంబగు నిందుఁవసించి భుక్తిముక్తులం బడయుదురని యుగ్గడించి
సుందరేశుండు స్వాయంభువలింగమ్మం దంతర్హితుండయ్యె నంతనా
జడదారు లంధ్యోల్లుం దద్దర్శనంబునం బరమామోదంబు నొంది శివప్రీ
తికరకర్మంబులందు లింగప్రతిష్ఠయె ముఖ్యం బని మున్ను శంకరుం
డానతిచ్చిన వచనంబు మదిం దలపోసిన వారై యందుఁ గుంభసంభ
వుండు సుందరేశ్వరు నైరృతిదిశయందు నొండు లింగంబు స్థాపించియ
ర్చించె నమ్మెయి వసిష్ఠాద్యష్ట సహస్రమునీశ్వరులు నిజనామంబుల
లింగంబులు ప్రతిష్ఠించి నిరంతరం బర్చించిరి తల్లింగంబులవలనఁ గదం
బకాననం బానందకాననంబు భాతి వెలుంగుచుండె॥ (ఉత్సాహ)సం
తతంబు సుందరేశు, శ్శఫరనేత్రఁ గొల్చి తా । రంతమందు ముక్తినం
ది, రామునీశు లెల్లరుఁ । సంతసంబుతోడ ముక్త , సంగులాతప
స్సర । స్వంతు లీశుఁ గొల్చుచున్న,వార లందు నేఁటికిన్॥౧౮౮॥
(వ) అని యిట్లు సూతుండు శంభు భక్తప్రముఖతాపసులతో వచిం
చి మెండియు నిట్లను నోమునీశ్వరులారా మీరును హాలాస్యమునకు నా
తోఁ జని ధన్యులరు గండు బ్రహ్మాండాంతర్గతంబులైన తీర్థంబుల
లో హేమపద్మాకరంబును శివక్షేత్రంబులలో హాలాస్యంబును లింగ
ములలో సోమసుందరంబును మహత్తరంబులం దొకండొకండ సర్వపా
పంబులం బాపం గల దింక మూడిటం జెప్ప నేల యది గావున నిజ

హితంబు వేఁడు వాఁడు వానిం దద్దయు నాకర్ణించు నది యీచేసిన ప్రశ్నంబున కుత్తరంబు మదుక్తం బయ్యె నిదియునుం గాక యిద్దినఫలంబు ఘటసంభవుండు వచియించె నెట్లట్ల వక్కాణింతు వినుండు ॥ (సీ) హాలాస్యమహిమంబు, నాలించు వారును బఠియించు వారును, భక్తి దినముఁ । బుస్తకంబును శివ, భూసురులను మున్నుపూజించు నది దానఁ, బొలియు నఘము । సుందరేశుఁడు నిజ, సుందరితో మెచ్చి నిహమందు భోగము, లెల్లఁగాంచి । శతవత్సరంబులు, సౌఖ్యముగా వారుజీవించి తుదముక్తి, నొందఁ గలరు॥ (గీ) సుందరేశుని మాహాత్మ్య, మెఱుఁదు విందు । రందు భవుఁ డుంచుఁ గానఁ, బుష్పాదికములఁ । దోరణాదులఁ గై సేసి, తొలఁగలించు । నెడను వినునది భక్తిమై, నెల్ల జనులు॥ ౧౮౯ ॥ (మత్తకోకిల) దేవళంబున నొక్కతేప న,దీతటంబున రెండు శు। ద్ధావనీస్థలి మూడు సన్మఠ,మందు నాలుగు మాఱు లేక । సావధానముగాఁగ నియ్యది, యాలకించు నతండు కా।మ్యావళిం గని ముక్తి నందు య, థార్థ మీ నుడిన మ్మఁడీ ॥ ౧౯౦ ॥ (వ) ఏతద్ధాలాస్యమాహాత్మ్యంబు వినుచు వానినీశానుఁగా భావించి గంధపుష్పాదుల నర్చించి యారబ్ధదినం బాదిగా సమాప్తదినంబు దనుక నొక్కద్విజునితోడ నేని యతనికి నిష్టమృష్టాన్నంబు భుజియింపం బెట్టి నిత్యం బొక్కింత నియమంబు మెయి నాకర్ణించు నది పఠియించువాఁడును వినువాఁడుం దోడ్తో నపవర్గంబు గాంతురు నరపాలుం డయ్యె నేని సుందరేశ్వరమహాన్నృత్తముం దలంచి యాపాఠకునకు దులాపురుషదానం బొసంగు నది ధనికుండు ధనధాన్యాదివస్తువులను భూహిరణ్యపట్టవస్త్రాదులను సువర్ణభూషణంబులను దద్గురునికి యథాశక్తిగ సుందరేశార్పణం బని యొసంగునది॥ (క) ఇక్కథఁ జెప్పెడు విబుధుని । వాక్కున సరితోడ నీప, వ

సపతిసటనంబక్కజముగాఁగఁ జేసెడి। నిక్కారణమునను వాని, నెల్లయిం
పఁ జనుఁగ॥౧౯౧॥ (వ) ఇట్లీకార్యంబు తుదముట్టినయంత జన్నికట్టులకు
వేవుర కొండెనూటయెనమండ్రకొండెసుందరేశ్వరు నుద్దేశించి శ్రావ
కుండు కుడువం బెట్టునది వేయింటనేని నూట యెనిమిదింటనేని య
ఱువది నాలిగింటనేని యెనిమిదింటనేని నామంబుల బాడబుల నర్చిం
చునది యట్లగాని నన్నసంఖ్యాకవత్సరంబులు శివలోకమందు వసించు
వాఁడుమఱియు॥ (ఉ) వక్తయు శ్రావకుండు విను, వాఁడును బూ
జకుఁడు న్మనంబులో। భక్తి వహించి యుంట మెప్పు, భగవత్కృ
పారసపాత్రులై పురి। త్యక్తవిపత్తులై పుడమి, యందు సుఖంబు
లఁ బొందుచుం దుద। ముక్తిని గాంచు వారల య, మోఘతపో
న్వితులార రూఢిగన్॥ ౧౯౨ ॥ (సీ) వ్యాఖ్యానపీఠిపై, నభినవవత్సో
మంబు వఱిచి హాలాస్యేశ, వైభవంబు। గల పుస్తకము నుంచి,
గంధపుష్పాదుల నర్చించి ఫలపర, మాన్నముఖప। దార్థంబుల
ను భక్తి, నర్పించి సాంబుని సుందరేశుని డెంద, మందు దలఁచి।
కర్పూరచూర్ణసం, కలితతాంబూలము దగ నివేదించి ప్ర, దక్షి
ణంబు॥ (గీ) సేసి యెఱఁగి పొగడి, చెప్పెడు గురుముఖ। కమలమందు
నీక్ష, ణములు నిల్పి। వినఁగ వలయు నిట్లు, వినువాని వీనుల। హ
రుఁడు నృత్య మాడు, నార్యతోడ॥ ౧౯౩ ॥ (క) ఈసమయంబున
విఘ్నము। సేసిన యామానవుండు, క్షితిఁ గలిగిన యా ॥ దోస
ముల కెల్లఁ బాపలమై సత్యంబుగను నిరయ, మందును వేగన్॥౧౯౪॥
(వ) ఇట్లుసుందరేశ్వరమహిమశ్రవణంబునకుఁ బ్రేరకుండునను మోదకుం
డును ముక్తిభాక్కు లయ్యెదరు మఱియుగురునినున్నతాసనస్థుం జేసిశ్రో
తయల్ప పీఠంబునం గూర్చుండి నిత్యంబుం దప్పక యాకర్ణించునది ॥
(క) ధాత్రిం బ్రబఁగిన సకల। క్షేత్రంబుల మహిమ వినిక్కి, బెందిన ఫల

సీ॥ క్షేత్రమహాత్మ్యము వినుటకు। సూత్రపడంగూడదు భూమి, సురవ
రులారా॥ ౧౯౫ ॥ (క) ఏకాధ్యాయము వినినం। జేకుఱు హయమే
ధఫలము, చెప్పఁగ నిందుకు। శ్లోకం బొకండు కూరిమి। నాకర్ణిం
చుటను సోమ,యాగఫల మగుకు॥ ౧౯౬ ॥ (క) హాలాస్యేశ్వరు మ
హిమం। బాలించెడు వార లెవ్వి, యర్థించినఁ దా। నోలి న్మీ
నాక్షీపతి। వాలాయము దీర్చువారి, వాంఛల నెల్లన్॥ ౧౯౭ ॥ (గీ)
ధరణిఁ గల తీర్థములఁ జేయు, దానములను। బొడను ఫలముఁ
బడయునొక్క, విడుత దీని। విన్న సూత్రన మతియును, విడుచుఁ
బెద్ద। తెవులు వైరుల కసజయం, బవు నిజమ్ముగ॥ ౧౯౮ ॥ (క)
వేయును మేల యాతేఁ। దే యేకోర్కెను గోరు, నీశుని కృపమై।
నాయైకోర్కెనం జెడుఁ। బాయక హాలాస్యమహిమ, భక్తిని వినినన్॥ ౧౯౮
(సీ) హాలాస్యవిభుని మా, హాత్మ్యపుస్తకము జేలాదికములఁ గ్రై, చేసి
పిదప। శివునిఁ దలంచుచు, శిబిక నెక్కించి యూరేగించి వాద్యము, లెల్ల
మ్రోఁగ। నాలయంబున జేర్చి, యాతని వలనను దీవనలను బొంది,
తిరమగు మది। సొంతముగా దీని, నాలకించిన శ్రోత హాలాస్యవిభు
ని సమర్చనవలనఁ॥ (గీ) బడయు ఫలమందు సని కుంభ, భవ్యుఁడు నొ
డివెఁ। గాన వినుసట్టి మీకును, మీననేత్ర। యెడను శ్రీసుందరే
శుని, యెడను భక్తి। నిశ్చలంబుగ నెప్పుడు, నిలుచుఁ గాత॥
౧౯౯ ॥ (ఉత్సాహ) ఎల్ల యెడ్ల జయము శుభము, నెసఁగుఁ
గాక మీకురం। జిల్ల దుర్ఘటంబులైన, సిద్ధులెల్లఁ జేకుఱుం। బెల్లుగాను స
గుణములను, బెంపుఁ జెంది పుడమిలో। నెల్లవారు శుభముఁ
డసి, యెపుడు సుందరమిలెకు॥ ౨౦౦ (వ) అని యిట్లు పౌరాణి
కశిరోమణియగు సూతుండు॥ (శా) కైలాసాద్రిని శంభుభక్తముఖు
లక్, తన్మదేవులంగూర్చి తా। హాలాస్యంబు మహాత్మ్యము న్నొ

డిని ము, క్తాఘాళులం జేసి శ్రీ। ద్ధాళు ర్వారలు సేయు సత్క్రియలం
బి, తన్యాంతుఁ డమ్యోం జగ। త్పాలా భక్తజనానుకూల నను
రా, రాధాకృష్ణ రక్షింపుమా॥ ౨౦౧ ॥ (స్రగ్విణి) శ్రీఘనో నాయ
కా, శిష్టసంరక్షకా। భూమతేజోనిధీ, పుణ్యవారావధీ। కామి
తార్థప్రదా, కరింజరంగత్పదా। పామరాగోచరా, భవ్యదేవేశ్వ
రా॥ ౨౦౨ ॥ (క) నృగశాపమోక్షకారణ। నగధారణనిపుణ నా
గ, నాథశయానా। నిగమాంతగమ్యమానా। విగతావిద్యాప్రసంగ,
విమలశుభాంగా॥ ౨౦౩ ॥ (మాలిని) అమరపురవిభేది, హవ్యకవ్యా
సుమోదీ। శమితసుజనతాపా, సచ్చిదానందరూపా। సమరభ
యదకార్యా, సర్వలోకైకధుర్యా। సమధికగుణరాశీ, సత్వని
త్యప్రకాశీ॥ ౨౦౪ ॥

(గద్యము)

ఇదిశ్రీరాధాకృష్ణకృపాకటాక్ష ప్రాప్తకవితాప్రమేయశ్రీ రాజగోపాలకృష్ణయాచేంద్ర మహారాజాజ్ఞావిధేయ తిరుమలసెట్టిసుబ్బన్నదాసపౌత్రైరావాదన్నదాసపుత్ర సుగుణావాస జగన్నాథదాస ప్రణీతంబైన శ్రీహాలాస్యమాహాత్మ్యంబను మహాప్రబంధంబునందు జ్ఞానపూర్ణాఖ్యాండు కుబ్జపాండ్యుని జ్వరంబు సమయించుటయు మంత్రపత్రంబు జలాగ్నులం బడ వైచి వానికి సేగి లేమిం జూపి క్షపణులనోటువఱిచి వారిని గొఱ్ఱ వేయించుటయు సీసపురి నున్న శంభులింగశమీవృక్షంబులను గూపంబును సాక్ష్యంబు పొంతె మధురాపురికి రావించుటయుఁ గుంభసంభవుండు వసిష్ఠాదిమునీంద్రులతో హాలాస్యక్షేత్రంబు దర్శించుటయు సుందరేశ్వ

రుండు సాక్షాత్కరించి వారికిభుక్తిము
క్తులం బడుకుటయు నేతత్ప్రతనా
దుల నుగ్గడించుటయు న
ను వృత్తాంతంబులు గల
యష్టమాశ్వాసము

(*) సర్వంబును సంపూర్ణము. (*)

(సీ) ప్రతీలంబునఁ, జేరొందు వేంకటగిరిపురీశ్వరుఁడును,
గీర్తిధనుఁడు । శ్రీలసద్వెలుగోటి, శ్రీరాజగోపాల
కృష్ణయాచేంద్రధరా,మీశ్వరునకు । నాజ్ఞావిధేయుఁడై,
యలరెడు తిరుమలసెట్టి జగన్నాథు, చేతనాంధ్రి ।
హాలాస్యమాహాత్మ్య, మనిపిలువంబడు నీప్రబంధము
రచి, యింపఁబడుచు॥ ... ... *

(ఆ,వె) ద్రుహిణగగనసిద్ధి, తుహినాంశువులఁ బొల్చు।శాలివాహ
నాఖ్య, శకము నందు। సర్వజిదభిధాన,సంవత్సరాషాఢ।
మాసపూర్ణిమను స, మాప్తమయ్యె *

శ్రీకృష్ణార్పణమస్తు.